GREATER HYDERABAD
సాక్షి 24|7
హైదరాబాద్
శనివారం 19-8-2017

# తస్మాత్ జాగ్రత్త

## టీనేజ్ కుర్రాళ్లకు ఆర్టీఏ హెచ్చరిక



- రోడ్డు భద్రతపై ప్రత్యేక పాఠాలు
- తల్లిదండ్రులకు హెచ్చరిక లేఖలు
- వాహనాలు నడిపే వారికి మొదట కౌన్సిలింగ్
- వెహికల్స్ జప్తు.. భారీ జరిమానాలు సైతం

అతివేగం..సర్కస్ ఫీట్లు..బైకు రేసింగ్‌లు టీనేజ్ కుర్రకారును ఉర్రూతలూగిస్తున్నాయి. ప్రాణాలు తీస్తున్నాయి. స్కూల్..కాలేజ్ స్థాయిలోనే టీనేజర్లు విచ్చలవిడిగా బైకులు, కార్లు నడుపుతూ వారి ప్రాణాలమీదికి తెచ్చుకోవడమే కాకుండా..ఇతరుల ప్రాణాలు తీస్తున్నారు. ఈనేపథ్యంలో టీనేజ్ రైడర్స్‌పై ఆర్టీఏ ప్రత్యేక దృష్టి సారించింది. రోడ్డు భద్రతపై వారికి ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తోంది. నగరంలోని దాదాపు ఐదు వేల స్కూళ్లు, కళాశాలలను లక్ష్యంగా చేసుకుని ఈ అంశంపై ప్రచారం చేపట్టింది. మొదట పిల్లలకు కౌన్సిలింగ్ ఇవ్వడం.. తల్లిదండ్రులకు హెచ్చరిక లేఖలు పంపడం చేస్తారు. అయినా తీరు మారకుంటే సదరు టీనేజర్ వాహనాన్ని జప్తు చేసి భారీ జరిమానా విధిస్తారు.

– సాక్షి, సిటీబ్యూరో

- వివరాలు 6లో▸



## ఫ్యాషన్ Guy

ఫిలింనగర్‌లో సినీ నటుడు ఆది పినిశెట్టి సందడి చేశాడు. టోనీ అండ్ గై 'స్టైల్ సెలూన్'ను ప్రారంభించాడు. మోడల్స్‌తో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చాడు.

- సెంటర్‌స్ప్రెడ్‌లో..

## సెంచరీ దొంగ

100 చోరీలకు పాల్పడిన నిందితుడి అరెస్ట్

6 లో▸



## లేడీస్ స్పెషల్

Helpline 181

మహిళలు, విద్యార్థినులకో మంచి వార్త. గృహ హింసకు లోనైనా..పనిచేసే చోట లైంగిక వేధింపులు ఉన్నా...భర్త, అత్తామామల నుంచి వరకట్నం ఇబ్బందులు ఎదురైనా.. కళాశాలల్లో ఈవ్‌టీజింగ్‌కు గురవుతున్నా వెంటనే 181 నెంబర్‌కు కాల్ చేయండి. ఇది మహిళల కోసమే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక 'లేడీస్ హెల్ప్‌లైన్ నెంబర్'. వారంలో ఏడు రోజుల పాటు నిరంతరం అందుబాటులో ఉండే ఈ నెంబర్‌కు కాల్ చేస్తే సమస్యకు పరిష్కారం చూపటంతో పాటు అవసరమైతే నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పిస్తారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఉదయం ఈ సౌకర్యాన్ని ప్రారంభిస్తారు.

- వివరాలు 6లో▸

# అనుక్షణం నిఘా

- గణేష్ మండపాలకు జియోట్యాగింగ్
- ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు పర్యవేక్షణ
- ఊరేగింపు మార్గాల్లో సీసీ కెమెరాలు
- కమిషనర్ మహేందర్‌రెడ్డి



**సాక్షి, సిటీబ్యూరో:** నగర పోలీసు విభాగానికి అత్యంత కీలక ఘట్టంగా పరిగణించే గణేష్ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు నిర్వహించనున్నట్లు నగర కొత్వాల్ ఎం.మహేందర్‌రెడ్డి శుక్రవారం వెల్లడించారు. మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు సాకేంతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నామని చెప్పారు. గతేడాది మాదిరే ఒకే రోజులో నిమజ్జనం పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. ఈసారి ప్రతి మండపానికి పోలీసు విభాగం ప్రత్యేక క్యూఆర్ కోడ్ కేటాయిస్తోంది. దీని సాయంతో అన్ని మండపాలను జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయంగా ముందుకెళ్తున్నామన్నారు. జియో ట్యాగింగ్ చేసిన మండపాలను పోలీస్ అధికారిక యాప్ 'హైదరాబాద్ కాప్' ద్వారా గస్తీ సిబ్బంది ట్యాబ్స్, మొబైల్స్‌కు లింకు చేస్తున్నారు. దీంతో మండపం ఏర్పాటు నుంచి నిమజ్జనం జరిగే వరకు ఆ మండపాన్ని ఏఏ పోలీసులు సందర్శించారు? ఏ సమయంలో వచ్చారు? నిర్వాహకులు ఎవరు ఉన్నారు? అనేవి గుర్తించడం సాధ్యమవుతుందని, ఫలితంగా గస్తీపై ఉన్నతాధికారుల నిఘా ఉంటుందని మహేందర్‌రెడ్డి చెప్పారు. నగరంలోని అన్ని ఊరేగింపు మార్గాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన విగ్రహాన్ని తీసుకువస్తున్న వాహనంపై నిమజ్జనం రోజు ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందన్నారు. అది ఎక్కడ ఉంది? అక్కడి పరిస్థితులు ఏంటి? అనేవి తెలుసుకోవడంతో ఎక్కడా ఆలస్యం, ఆటంకాలు లేకుండా నిమజ్జనం పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతుల్ని ఎవరూ నమ్మవద్దని కోరిన కమిషనర్.. ఇతరులను ఇబ్బందులకు గురిచేసే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బందోబస్తు, భద్రతా ఏర్పాట్ల కోసం గతేడాది 20 వేల మంది సిబ్బందిని వినియోగించగా, ఈసారి ఆ సంఖ్య 24వేలని తెలిపారు. నగర పోలీసులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే సిబ్బంది, ఆర్ఏఎఫ్, సీఆర్పీఎఫ్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలను వినియోగిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు గణేష్ ఉత్సవాలకు సంబంధించి కేంద్రం నుంచి ఎలాంటి హెచ్చరికలు అందలేదని కొత్వాల్ పేర్కొన్నారు. ప్రజలు, పోలీసులు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఆహ్లాదకర వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని కమిషనర్ మహేందర్‌రెడ్డి ఆకాంక్షించారు.

## హిందూధర్మ పరిరక్షణకు పాటుపడాలి



మాట్లాడుతున్న సురేంద్రకుమార్ జైన్

**కాచిగూడ:** మహోన్నతమైన హిందూధర్మ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని వీహెచ్‌పీ అంతర్జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేంద్రకుమార్ జైన్ పిలుపునిచ్చారు. భజరంగ్‌దళ్ జాతీయ పదాధికారుల సమావేశంలో పాల్గొనేందుకు సిటీకి వచ్చిన ఆయన భజరంగ్‌దళ్ అఖిల భారతీయ సంయోజక్ మనోజ్‌శర్మతో కలిసి శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. హిందూ ఆలయాల్లో కొందరు అన్యమత ప్రచారానికి పాల్పడుతున్నారని, దీనిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

**నేడు సమావేశం...**

భజరంగ్‌దళ్ జాతీయ పదాధికారుల సమావేశాలు ఈనెల 19న కాచిగూడలోని ఘన్‌శ్యామ్ మందిర్‌లో ప్రారంభమవుతాయని వీహెచ్‌పీ ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, భజరంగ్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు భానుప్రకాష్, ఉపాధ్యక్షులు సుభాష్‌చందర్ తెలిపారు. మతమార్పిడి, జిహాద్, చైనా దురాక్రమణ, చైనా వస్తువుల బహిష్కరణ, ముస్లిం రిజర్వేషన్లు అంశాలపై చర్చిస్తామన్నారు. 20న సాయంత్రం 4 గంటలకు కాచిగూడలోని మ్యాడం అంజయ్యహాల్‌లో భజరంగ్‌దళ్ శక్తి సమ్మేళనం జరుగుతుందన్నారు. వీహెచ్‌పీ అంతర్జాతీయ అధ్యక్షులు రాఘవరెడ్డి, కార్యాధ్యక్షులు డాక్టర్ ప్రవీణ్ తొగాడియా హాజరవుతారన్నారు. భజరంగ్‌దళ్ ఆలిండియా ఉపాధ్యక్షులు సోహన్ సోలంకి, సౌత్ ఇండియా అధ్యక్షులు సూర్యనారాయణ, హైదరాబాద్ ప్రచార ప్రముఖ్ అనిల్ పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
మంత్రి జోగు రామన్న



మాట్లాడుతన్న మంత్రి జోగు రామన్న

**సాక్షి, సిటీబ్యూరో:** బీసీల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని బీసీ, అటవీ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. కుమ్మర సామాజిక వర్గం వ్యక్తికి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌ను సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు బీసీల అభివృద్ధిని విస్మరించాయని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తోందన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు కృషి చేస్తోందన్నారు. కుమ్మరులకు అధునాతన పరికరాలు అందజేసేందుకు త్వరలోనే గుజరాత్ టూర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కుమ్మరి ఫెడరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న లోన్లను వెంటనే ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కుమ్మరులను బీసీ–ఎ కేటగిరీలో కలిపే విషయమై వివరాలు సేకరించాలని బీసీ కమిషన్‌ను కోరామన్నారు. తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామ దేవతలకు ధూపదీప నైవేద్యం అందించే కుమ్మరులకు రూ.2వేలు, కుమ్మరులకు 3 ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. కుమ్మరుల అభివృద్ధికి అన్ని విధాల సహాయం చేస్తామన్నారు. హైదరాబాద్‌లో కుమ్మరి విద్యార్థుల కోసం హాస్టల్ కట్టించాలని కుల సంఘాల నేతలు మంత్రికి విన్నవించారు. ఈ సమావేశానికి 31 జిల్లాల నుంచి కుమ్మరులు తరలి వచ్చారు. బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, తెలంగాణ కుమ్మర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నడికుడి జయంతిరావు, మొగిలి వీరన్న, కోశాధికారి కొత్తపల్లి రాజమల్లయ్య, బీసీ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం




మాట్లాడుతున్న ఎంపీ మల్లారెడ్డి



తయారు చేసిన మట్టి గణపతులతో విద్యార్థులు

**కంటోన్మెంట్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని ఎంపీ మాల్లారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ జాతీయ హరితదళం (టీఎన్‌జీసీ) ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని సీఎంఆర్ స్కూల్‌లో మట్టి గణపతుల తయారీపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం మట్టి గణపతులను పూజించాలని సూచిస్తోందన్నారు. వీటి తయారీని ఓ ఉద్యమంగా చేపడుతోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో గణపతి ప్రతిమలు తయారు చేయించి, బహుమతులు అందజేశారు. టీఎన్‌జీసీ ప్రాజెక్టు ఆఫీసర్ టి.రాధిక పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పూలు, కాయలు, ఆకులు, చెట్టు బెరడుతో తయారు చేసిన సహజ రంగులను విద్యార్థులకు చూపించి, వాటి తయారీ విధానాన్ని తెలిపారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఈఓ బాలు నాయక్, ఎన్‌జీసీ కో–ఆర్డినేటర్ జి.ప్రభాకర్, స్కూల్ ప్రిన్సిపల్ నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు కృషి

**సుందరయ్య విజ్ఞానకేంద్రం:** బలహీన వర్గాలకు హక్కులుండాలని భావించిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని శాసనమండలి చైర్మన్ కె.స్వామిగౌడ్ కొనియాడారు. తెలంగాణ గౌడ సంఘం హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని కల్లు కంపౌండ్‌లో శుక్రవారం పాపన్న జయంతిని నిర్వహించి, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ... ట్యాంక్‌బండ్, గొల్కొండ కోటలో పాపన్నగౌడ్ విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. పాపన్నగౌడ్ స్ఫూర్తిగా బహుజనులు రాజ్యాధికారం దిశగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పాపన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్, తెలంగాణ గౌడ సంఘం హైదరాబాద్ అధ్యక్షులు గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్, సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న స్వామిగౌడ్, లక్ష్మణ్, నర్సయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్

## ఫ్యూయల్ సెల్ హైబ్రిడ్ టెక్నాలజీపై సదస్సు



**ఖైరతాబాద్:** ఫ్యూయల్ సెల్ హైబ్రిడ్ వెహికల్ టెక్నాలజీపై రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సు శుక్రవారం ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన టీఎస్ ఆర్టీసీ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ.. యువతరం సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలపై దృష్టిసారించాలన్నారు. ప్రతి ఏటా రూ.వేల కోట్లల్లో డిజీల్ వృథా అవుతోందన్నారు. హైడ్రోజన్ తయారు చేయడంతో పాటు స్టోరేజీ వనరులు సిద్ధం చేసుకోవాలన్నారు. ఐఈఐ కార్యదర్శి రామేశ్వర్‌రావు, ప్రొఫెసర్ వెంకట సుబ్బయ్య, స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎయిర్‌టెల్ హైదరాబాద్ మారథాన్ ఎక్స్‌పో, స్పోర్ట్స్ ఎక్స్‌పోను యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వీసీ ప్రొఫెసర్ అప్పారావు పొదిలి మాదాపూర్‌లోని హైటెక్స్‌లో శుక్రవారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఎక్స్‌పోలో స్పోర్ట్స్, ఫిట్‌నెస్ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు చెప్పారు. – మాదాపూర్



బాహుబలి–2 సినిమాలోని 'దండాలయ్యా....' పాట స్ఫూర్తితో రూపొందించిన 'రైతే బాహుబలి' దృశ్య గీతం జాతీయ స్థాయిలో ప్రశంసలందుకుంది. రైతు జీవన శైలిని వర్ణిస్తూ తీసిన ఈ దృశ్య గీతాన్ని తిలకించిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చిత్ర దర్శకుడు డాక్టర్ పీసీ ఆదిత్య, నిర్మాత రావుల మోహన్‌రెడ్డి, సినిమాటోగ్రాఫర్ ఎం.అరవింద్‌రెడ్డిలను అభినందించారు. శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఈ బృందానికి కేజీవ్రాల్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఆదిత్య మాట్లాడుతూ.. కేజ్రీవాల్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కేజ్రీవాల్ సూచన మేరకు ఈ దృశ్య గీతాన్ని హిందీలోనూ అనువదించి భారతీయ రైతుకు అంకితమిస్తామన్నారు. – సనత్‌నగర్



# శ్రావణ శోభ

యాప్రాల్/ కుత్బుల్లాపూర్: నగరంలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. సైనిక్‌పురి శంకరమఠంలో శారదాంబ అమ్మవారిని గాజులతో అలంకరించి, విశేష పూజలు నిర్వహించారు. శనిత్రయోదశిని పురస్కరించుకొని నేడు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాధికారి పండరీనాథ్ తెలిపారు. ఆది, సోమవారాల్లో హోమాలు నిర్వహిస్తామన్నారు. అదే విధంగా కుత్బుల్లాపూర్ పరిధిలోని గాజులరామారం చిత్తారమ్మదేవి ఆలయంలో లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్ పాల్గొన్నారు.

**1,11,116 పసుపుకొమ్ములతో పూజ..**

నాగోలు: కొత్తపేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గడ్డి అన్నారం ఆర్యవైశ్య సంఘం, మహిళా విభాగం, యువజన విభాగం ఆధ్వర్యంలో వాసవీమాతకు సామూహిక కుంకుమార్చన, 1,11,116 పసుపుకొమ్ములతో పూజ 1,116 రకాల మిఠాయిలతో ప్రసాద నివేదన నిర్వహించారు. దీనికి వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు లభించింది. సంఘం అధ్యక్షులు మంచుకొండ సురేందర్‌గుప్తకు రికార్డు పత్రాన్ని అందజేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.


గాజుల అలంకరణలో శారదాంబ


చిత్తారమ్మ అమ్మవారికి లక్ష పుష్పార్చన


వండర్ బుక్ ఆఫ్ రికార్డు అందజేస్తున్న ప్రతినిధులు

# అటవీశాఖ కొలువులకు వయోపరిమితి పెంచాలి

సాక్షి, సిటీబ్యూరో: అటవీశాఖలో ఖాళీగా ఉన్న పలు పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వయోపరిమితి నిబంధన నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు రాష్ట్రాల్లో అటవీ శాఖలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్,సెక్షన్ ఆఫీసర్స్ పోస్టులకు జనరల్ కేటగిరీకి గరిష్ట వయోపరిమితి నిబంధన 40 ఏళ్లుగా ఉంది. కానీ తాజాగా టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో రేంజ్ ఆఫీసర్లకు కేవలం 28 ఏళ్లు, సెక్షన్ ఆఫీసర్లకు 31 ఏళ్ల నిబంధన విధించడంతో తాము అవకాశం కోల్పోతున్నామని వేలాదిమంది నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ఉదాహరణకు ఫారెస్ట్ రేంజ్ అధికారుల పోస్టులకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో 42 ఏళ్లు, ఉత్తరప్రదేశ్‌లో 40 ఏళ్లు, మహారాష్ట్ర, అస్సాంలలో 38 ఏళ్ల వయోపరిమితి నిబంధన ఉందని నిరుద్యోగులు పేర్కొంటున్నారు. ఇక సెక్షన్ అధికారి పోస్టుల భర్తీలోనూ వయోపరిమితి, ఇంజినీరింగ్ విద్యార్హతల నిబంధనలపై నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్–2 కేటగిరీ కిందకు వచ్చే సచివాలయ అసిస్టెంట్ సెక్షన్ పోస్టులకు వయోపరిమితి 44 ఏళ్ల వరకు సడలింపు ఉండగా, ఫారెస్ట్ సెక్షన్ అధికారి పోస్టులకు కేవలం 31 ఏళ్ల నిబంధన విధించడంతో పాటు సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు మాత్రమే అర్హులనడం దారుణమంటున్నారు. ఆర్ట్స్, సైన్స్, కామర్స్, మేనేజ్‌మెంట్, ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర డిగ్రీలు పూర్తి చేసిన వారికీ అవకాశం కల్పించాలని, వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# మత్తు మహమ్మారిపై అవగాహన అవసరం

అకున్ సబర్వాల్

సాక్షి, సిటీబ్యూరో: డ్రగ్స్ అంశానికి సంబంధించి విద్యార్థుల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరముందని, ఇది ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యతని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ అన్నారు. హైదరాబాద్ సహోదయ స్కూల్స్ కాంప్లెక్స్ (హెచ్‌ఎస్‌ఎస్‌సీ) ఆధ్వర్యంలో బేగంపేట్‌లోని మ్యారీగోల్డ్ హోటల్‌లో శుక్రవారం జరిగిన 'వన్ (ఓఎన్‌ఈ)' సదస్సులో భాగంగా 'సబ్‌స్టాన్స్ అబ్యూజ్–కాజెస్, కన్సర్న్స్, కరెక్షన్స్' అనే అంశంపై ప్యానెల్ డిస్కషన్ జరిగింది. ఈ చర్చలో అకున్ సబర్వాల్ పాల్గొని మాట్లాడారు. మత్తు మహమ్మారిపై ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం కంటే విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ముఖ్యమన్నారు. ప్రముఖ నటుడు శశికపూర్ కుమార్తె, ప్రముఖ థియేటర్ ఆర్టిస్ట్ సంజనా కపూర్ ఈ సదస్సుకు ప్రత్యేకంగా హాజరై క్రియేటివిటీ ఎడ్యుకేషన్ అంశంపై ప్రసంగించారు. సదస్సుకు నగరానికి చెందిన దాదాపు 150 స్కూళ్లకు చెందిన ప్రిన్సిపాల్స్ హాజరయ్యారు.

# బయో, మెడికల్ టెక్నాలజీ హబ్‌గా నగరాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యం

ఉప్పల్: బయో, మెడికల్ టెక్నాలజీలకు ముఖ్య కేంద్రంగా నగరాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా సర్కార్ కృషి చేస్తోందని తెలంగాణ ప్రభుత్వ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంట్ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఉప్పల్‌లోని సీసీఎంబీ రెండో విభాగం ఆధ్వర్యంలో అటల్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ రాకేష్ మిశ్రా, కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ఎం రావులతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. జన్యుకణ సంబంధిత పరిశ్రమలు నెలకొల్పేందుకు ఇది చక్కని వేదికన్నారు. నూతన పరిశోధనలకు ఈ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.250 కోట్లు కేటాయించిందని, మొదటి విడతగా రూ.50 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటుకు వేలాదిగా దరఖాస్తులు వచ్చినప్పటికీ, ఈ అవకాశం సీసీఎంబీకి దక్కడం అభినందనీయమన్నారు. నగరంలో లైఫ్ సైన్స్, బయో టెక్నాలజీల ప్రాధాన్యత చాలా ఉందన్నారు. స్టార్టప్‌లను ప్రోత్సహించాలని సూచించారు. లైఫ్ సైన్స్ అగ్రిమెంట్ మెఘాలన్ బయో సైన్సెస్, లైక్అవే ల్యాబ్ బయో త్రీడీ ప్రింటింగ్, బయో టెక్నాలజీ ప్రొఫెషనల్ సర్వీసెస్ కంపెనీలతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎంబీ మాజీ డైరెక్టర్ మోహన్‌రావు, పరిశ్రమల యజమానులు ప్రదీప్ మిట్టల్, అజిత్ రగ్నేకర్, జి.ఆనంద్, శక్తి నాగప్పన్, కృష్ణ ఎల్ల తదితరులు పాల్గొన్నారు.



అటల్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న జయేష్‌రంజన్

# ముగిసిన తెలంగాణ హజ్ యాత్ర

సాక్షి సిటీబ్యూరో: తెలంగాణ నుంచి 3,634 మంది హజ్‌యాత్రకు వెళ్లినట్లు రాష్ట్ర ప్రత్యేకాధికారి ఎస్ఏ షుకూర్ తెలిపారు. రాష్ట్రం నుంచి హజ్‌కు వెళ్తున్న చివరి బ్యాచ్ బస్‌ను ఆయన శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా షుకూర్ మాట్లాడుతూ.. దీంతో తెలంగాణ హజ్‌యాత్ర ముగిసిందన్నారు. చివరి బ్యాచ్‌లో 16 మంది కర్ణాటక వాసులు ఉన్నారన్నారు. ఈనెల 19 నుంచి ఆంధ్ర హజ్‌యాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఆంధ్ర యాత్రికుల ప్రయాణం 19–21 వరకు ఉంటుందన్నారు. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర హజ్ యాత్రికులు హజ్ హౌస్‌కు చేరుకున్నారని, అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.




'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో

# అడ్వాన్స్ బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ

- ఈనెల 23 నుంచి సెప్టెంబర్ 15 వరకు శిక్షణ
- నేటి నుంచి 22 వరకు రిజిస్ట్రేషన్లు

సాక్షి మైత్రి మహిళ

సాక్షి, సిటీబ్యూరో: 'సాక్షి' మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో అడ్వాన్స్ బ్యూటీషియన్ కోర్సులో మహిళలకు శిక్షణనివ్వనుంది. ఈనెల 23 నుంచి సెప్టెంబర్ 15 వరకు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిక్షణ ఉంటుంది. త్రెడ్డింగ్, వ్యాక్సింగ్, బాడీ బ్లీచింగ్, అడ్వాన్స్ మెనీక్యూర్, అడ్వాన్స్ పెడిక్యూర్, ఆల్‌టైప్స్ ఆఫ్ ఫేస్‌ప్యాక్, ఆల్ టైప్స్ ఆఫ్ ఫేషియల్, హెయిర్ స్పా, హెయిర్‌కట్ అండ్ హెయిర్ స్టైల్ (వీటిలో ఐదు చొప్పున ఉంటాయి), హెన్నా అండ్ డై అప్లికేషన్, మేకప్స్(వీటిలో మూడు విభాగాలు), పింపుల్ ట్రీట్‌మెంట్, యాక్నే ట్రీట్‌మెంట్, హెయిర్ కర్లింగ్ అండ్ హెయిర్ స్ట్రైటెనింగ్, గన్‌షాట్, శారీ డ్రేపింగ్, గాల్వానిక్, అల్ట్రాసోనిక్, బాడీ మసాజ్, డార్క్ సర్కిల్స్ ట్రీట్‌మెంట్ (కళ్లకింద వచ్చే చారలు)పై శిక్షణనిస్తారు. ఈనెల 19 నుంచి 22 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బంజారాహిల్స్ రోడ్ నంబర్.1లోని 'సాక్షి' ప్రధాన కార్యాలయంలో రూ.3,500 ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవచ్చు. శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేస్తారు.

**వివరాలకు 95055 55020 నంబర్‌లో సంప్రదించగలరు**

# మౌలిక ఔషధాలపై పరిశోధనలు జరగాలి



సదస్సులో డాక్టర్ రావు

మాదాపూర్: మౌలిక ఔషధాలపై మరెన్నో పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని ఇండియన్ ఫార్మాసూటికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రావు వడ్లమూడి అభిప్రాయపడ్డారు. భారత్‌లో ఫార్మసీ రంగం అభివృద్ధి చెందుతోందన్నారు. ఎస్ఈఆర్‌బీ (సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డు), డీఎస్‌టీ సంయుక్తాధ్వర్యంలో మాదాపూర్‌లోని శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో రెండు రోజులు నిర్వహించనున్న జాతీయ సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించారు. 'మౌలిక ఔషధాలలో నానో టెక్నాలజీ పాత్ర, క్వాలిటీ, డిజైన్' అంశాలపై మాట్లాడారు. సురభి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి వాణిదేవి, డైరెక్టర్ అజితా శేఖర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.భగవాన్‌రాజు, ఔషధ రంగ నిపుణులు పాల్గొన్నారు.




## VEHICLE FOR SALE

■Mahindra 25 seater Good Running School Bus for sale 2005 Model at Kukatpally. KPHB. cont:- 9848127888. [H-616922]




## COACHING CENTER

■Shakuntala IIT - NEET Academy, Best Coaching for VIII - X, Inter, EMCET, Mains, Advance & NEET Long Term Opp: AXIS Bank Kukatpally. 9949962923, 8309355837. [H-693775]

## SPOKEN ENGLISH

■English Fluency Trining & Job Interview Training 100% Assurance @ Vega's. Ph: 9248481331. Just 2900/- only. Dilsukhnagar & Nallakunta. [H-691022]




■Festival season offer: Advertise your product/ service On 32sft digital screen 900 times P.M .Pay 1 month &we will give you another month free For direct customers only (t& c apply ).ph : 040-27120669/ 40124813. [H-693678]

## COMPUTERS




## FOR SALE

■శ్రీ ఎలక్ట్రానిక్స్ LED, TV's, Laptops, Smart Phones, AC, Brand New అమ్మబడును, కొనబడును. ఫోన్: 9581957182. [H-691363]

■మయూర్ ఎలక్ట్రానిక్స్. LED, LCD, TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph: 9618879342, 8297979123. [H-691301]

■ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవైనా అమ్మబడును/ కొనబడును. వివరాలకై సంప్రదించండి: 9985014638. [H-691359]

■శ్రీ శక్తి గణపతి ఎలక్ట్రానిక్స్ LED T.V.లు మొబైల్ ఫోన్లు, A/C, ఫ్రిజ్‌లు, I ఫోన్లు, బ్రాండ్ న్యూ కొనబడును. సంప్ర: 7207607746. [HA-366]

## ASTROLOGY

■బాబా బషీర్ ఖాన్ వ్యాపారంలో నష్టం, ప్రేమ, వివాహం, విద్య, విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ॥ సమస్యలకై వెంటనే సంప్ర: 9989689194. [H-693188]

■బాబా జుబేర్‌ఖాన్ బెంగాళీ మీ ఏ విధమైన సమస్యలకైనా వెంటనే పరిష్కారం. వ్యాపారం, ప్రేమ వివాహం, విడాకులు, సంతానం, విదేశీయానం, విద్య, సినీ రంగం, ప్రేమలో మోసం మొ॥ సంప్ర: బాబుఖాన్ ఎస్టేట్, బషీర్‌బాగ్. 9951910135. [H-693187]

■బ్రహ్మనాడి 8,700 సంవత్సరాలు నాటి యోగుల భాష ఆధారంగా మీ బ్రొటనవేలు చూసి పరిష్కారాలు చెప్పబడును. ఆవుతు సోమశేఖర రెడ్డి, బసంత్ నగర్, కాచిగూడ 'X' రోడ్ ఫోన్: 9848372482 [HA-48324]

## BEAUTY CARE

■Karunya ayurveda providing Kerala Traditional body (massage) therapy. Expert therapist silent atmosphere M/F staff ready to service. 9985515295 [H-693668]

## BUSINESS SERVICE



## BUSINESS OFFER

■బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693234]

■బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టులో ఉన్నా మీ బంగారన్ని విడిపించి అధికధరకు కొనబడును సంప్రదించండి. DSNR: 9550075465 [H-691407]

■ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ RJ ఎం॥ పై। 95818 55164. [R-127]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595428]

■బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టులో ఉన్నా మీ బంగారన్ని విడిపించి అధికధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్: 8501962695 [H-691062]

■బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-693233]

■బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 8106775655 [H-693925]

■బ్యాంకులు, ప్రైవేట్ సంస్థలు నుండి తాకట్టు పెట్టిన మీ బంగారన్ని మాడబ్బుతో విడిపించి మర్కెట్ ధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్: 9133104681 [H-691063]

■మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ తయారు చేస్తూ రోజుకి అధిక ఆదాయం పొందండి. మీరు తయారు చేసిన క్యాండిల్స్ మేమే తీసుకుంటాము. శిక్షణ ఫీజు : 500/-. 8179977186 [H-693344]

■Wel-Tech Ceiling Hanger/ Shoe Rack, fit to roof - dry wet clothes, 9849859477 www.rkindustriesweltech.com, Wanted Dealers/ Distributors. [HA-1984]

■Investment Opportunity in Digital Health Care and Media with Very Good ROI. Contact Serious Investors only. Ph: 9032064466. [H-693565]

## CHITS & DEPOSITS

■కపిల్ చిట్స్‌లో 1 నుండి 50 లక్షల వరకు న్యూ చిట్స్ కలవు మరియు పెండింగ్ చిట్స్ ఇప్పించబడును. సంప్ర॥ ఉపెందర్ రెడ్డి. ఫోన్: 9705713305 [H-693398]

■Esar Chitfunds 100% Commitment Short Term 1,2,3 Lakhs Vacant Chits in 5 Lak, Wanted Agents. Ph: 9542229555, 8247855431. [HA-5829]

## INSURANCE

■1 కోటి రూ.లు మెచ్యూరిటీ తీసుకోవడం లేదా 65,000/- ప్రతి నెల వడ్డీ & 1 కోటి రూ.1 లైఫ్ లాంగ్ ఇన్సూరెన్స కొరకు ప్రతి నెల 4,500/- LIC పెన్షన్ ప్లానింగ్ పాలసీకి కట్టాలి & మనీ బ్యాక్ పాలసీలు కలవు. సాప్రమాట్: 9246351657. [HA-16424]

## HEALTH CARE



■హోమియోపతి-పక్షవాతానికి మంచి పరిష్కారం. మీరు చాలా సంవత్సరాలుగా పక్షవాతానికి మందులు వాడుతున్నా మీ సమస్యకి పరిష్కారం దక్కలేదా! మీ సమస్యకి పరిష్కారం Shine Homeo Cure మా జర్మనీ మందులతో మీ సమస్యకు పూర్తి పరిష్కారం దక్కుతుంది. ఫోన్: 9121005727/9121006727 [HA-16007]

■Medi Help. 24 Hrs. Nursing Care Available at your Door Step to Take Care of Old People, Stroke, Coma patient Who are in Hyderabad, Vizag:- Plz. Cont: 9392733337, 9440899615. [H-595737]

## AYURVEDIC

■ఖమర్ ఆయుర్వేద ఆసుపత్రి నాడి పరీక్ష ద్వారా చికత్స. డయాలసిస్, కిడ్నీలు మార్పిడి చేయవలసిన పనిలేదు. అన్ని రకాల క్యాన్సర్లు, ఎయిడ్స్, గుండె, లివర్, నరాలు, చర్మ వ్యాదులు, స్పైనల్ కార్డ్, మెదడు జబ్బులు (మూర్ఛ, మెంటల్). పక్షవాతముతో సహా సమస్త వాతములకు, సంతానము కలుగుటకు, T.B, గ్యాస్ట్రిక్, అల్సర్, B.P, థైరాయిడ్, షుగర్, ఎత్తు పెరుగుటకు, బరువు తగ్గలకు మా మందులతో చికిత్స చేయబడును. మలక్‌పేట్. ఫోన్: 7097155501. [H-693147]

## HOME NEEDS



## PEST CONTROL

■OM KSR Pest Control చెదలు ప్లైఉడ్/ డోర్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10సం॥ గ్యా॥ లిజర్డ్, బొద్దింకలు, కిచెన్, స్ప్రే జెల్ Rs. 499/-.ఫోన్:9550446581, 9666566081. [H-691061]

■వినయ్ పెస్ట్‌కంట్రోల్ (2003 స్థాపనం) బోద్దింకల నివారణ 1 సం॥ గ్యారంటీతో 350/-, చెదల నివారణకు 5సం॥ల గ్యారంటీ 2BHK 1500/-, 3 BHK 2000/-, AMC కలదు. హోటల్స్, మాల్స్, ఫాం హౌసెస్. సంప్ర: 9248011114. [H-595543]

■హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి వాసన లేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చదలు, బొద్దింకలు నివారించే సంస్థ 5 సం॥ గ్యారంటీ. ఫోన్: 9059989604, 7981533849. [HA-499]

■Mana Pest Control చెదలు/ ప్లైవుడ్ డోర్స్/ కబోర్డ్స్/ ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట/ లిజర్డ్స్/ బొద్దింకలు/ కిచెన్ స్ప్రేజెల్ నివారణకు. రూ.499/-. ఫోన్: 9100349467, 8790696435. [HA-7861]

## PERSONAL CARE



## CHANGE OF NAME

■I, D.RAMACHANDRA REDDY S/o. LAKSHMA REDDY R/o. H.No.2-4-16, Macha Bollaram, Sec'bad-10, Changed my name as D.RAMCHANDRA REDDY. [HA-19187]

■I, KALLEM ADITHI R/o. H.No.1-57/87/C, Sriram Nagar Colony, Block C, Kondapur, Hyderabad. Changed my name to KALLEM ADITHI REDDY. [HA-9989]

■I, VEENA RANJISH R/o. Nandanam, Plot No.112, Rd.No. 4, D.L.R.L. Colony, Meerpet, Hyderabad- 500097. Changed my name to VEENA SUSHAMA. [HA-9990]

## OLD AGE HOME

■ఆదరణ కేర్ సెంటర్ మా యొక్క హోమ్ నందు వృద్ధులకు మంచాన పడ్డవారికి 24గం॥ నర్సులు, అటెండర్స్‌తో సర్వీస్ చేయబడును & అటెండర్స్‌ని మీ ఇంటి వద్దకు పంపబడును. మల్కాజ్‌గిరి:9347210490. [H-607866]

■మదర్ & ఫాదర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్. మా హోం నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, కోమాలో ఉన్నవారికి, అంతిమ స్థితిలో ఉన్న వారికి మంచి వాతావరణంలో రుచికరమైన భోజనం, 24గం॥ డా॥,నర్సింగ్, ఆయా, ఫిజియోథెరపి సేవలు అందించబడును. బెడ్ పేషెంట్స్‌కు ప్రత్యేక శ్రద్ధ. సరూర్‌నగర్. 9248580427, 9676335813. [HA-1134]




■ డైరెక్ట్ తెలుగు మాట్లాడే కాల్‌సెంటర్‌లకై M/F స్టాఫ్. Q:10th-P.G., జీ:10-18,000/- Exp. ఉప్పల్, KPHB, అ॥పేట్, సి॥బాద్, MP, ECIL, DSNR.:9525792337, 9912522479. [H-691405]

■ డ్రైవర్స్ జాబ్స్! ఇంటి కార్లు & ఓలా, ఊబర్‌లో నడపడానికి బ్యాడ్జి నెంబర్ కలిగి మొబైల్‌లో మెసేజ్ చదవ కలిగిన కారు డ్రైవర్స్ 100 మంది కావలెను. జీ॥ 12-15 వేలు. 9666999326 [H-691357]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. 9603525008, 8801828921. [H-691406]

■ తెలుగు టెలీకాలర్స్ స్పాట్ జాయినింగ్ జీ: 19,000/- Exp/ Fresh కలెక్షన్ ఎగ్జి॥, రిసెప్షనిస్ట్, డెటాఎంట్రీ, M/F స్టాఫ్ కా॥. P/F టైం, Q:10th-PG, All Areas. 9100369963, 9100349964. [H-691404]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 450-900. P/F టైం రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 7997777254, 9666847563. [H-693973]

■ రాఘవ ఆటో ఫైనాన్స్‌లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ వెహికల్ సీజర్స్ రికవరీ ఎగ్జిక్యూటివ్స్, Exp 0-2 కావలెను. నాంపల్లి. 7680880500, 9100204445. [H-691452]

■ సెక్యూరిటీ గార్డ్స్, ASO లు కావలెను. ఏరియాలు చందానగర్, బాలానగర్, గండి మైసమ్మ, దిల్‌సుఖ్‌నగర్, జీడిమెట్ల, మియాపూర్, 12గం॥ డ్యూటీ Qly: SSC పైనా, జీ: 9-11000. ఫోన్: 9885657755, 9885267755. [H-691554]

■ సెక్యూరిటీ గార్డ్స్, సె॥సూపర్ వైజర్స్, హౌస్‌కీపింగ్, హెల్పర్స్, లేడీ గార్డ్స్ కావలెను. ఉప్పల్, హబ్సిగూడ, నాచారం, L.B.నగర్, బోడుప్పల్ ఏరియాలలో కావలెను. జోస్‌ఫిన్ సెక్యూరిటీ సర్వీసెస్. 7032210459. [H-693429]

■ డైరెక్ట్‌జాబ్. 5స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. డైలీ & వీక్లీ పేమెంట్స్ 9 గం॥ 300. 18 గం॥ 600+ ఫుడ్+రూమ్. కన్సల్టెన్సీ కాదు. Age: 18-30. Ph: 9618698546. [H-693235]

■ ఇంట్లో ఉండి వంటపని, పిల్లలను చూసుకొనుటకు లేడీస్, పేషెంట్ కేర్‌కై (M/F) & కుక్స్ (M) కావలెను. జీ: 9000/- - 20,000/- + బోనస్. ఫుడ్ రూం ఫ్రీ. 9030517771, 8185890206. [H-691311]

■100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. MNC కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 9K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-691019]

■ అర్జెంటుగా MNC Teleshopping కం॥లకు (200) మంది, టె॥కాలర్స్, డే ఎంట్రి, రి॥ నిష్ట్, కలెక్షన్, డెలివరీ M/F, Q: 10-డిగ్రీ, జీ॥ 10K-16K+పెట్రోల్ Twin city అన్ని ఏరియాలకు. 9989423723/ 42035518 [H-693864]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సాలరీ & ఇన్సెంటీవ్స్ (LIC ఏజెంట్స్, రిటైర్డ్) పార్ట్ టైం, ఫుల్ టైం. ఫోన్: 9000250099. [HA-9429]

■ డి.టి.పి., పేజ్ మేకర్‌లో నైపుణ్యత, టైపింగ్‌లో అనుభవం కలిగి ఉన్నవారు, రామాంతపూర్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్, నాగోల్, అంబర్‌పేట్ పరిసర ప్రాంతాలలోని వారికి అవకాశం కలదు. ఆసక్తి కలిగి ఉన్నవారు ఈ క్రింది మొబైల్ నంబరుకు సంప్రదించగలరు. మరియు మార్కెటింగ్ అనుభవం గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్: 8978544333. [H-693868]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464. [H-693232]

■ ప్రముఖ బ్యాంక్ DSA ఏజెన్సీలకై M/F స్టాఫ్ KPHB, ఉప్పల్, DSNR, ECIL, అ॥పేట్, సి॥ బాద్, హై॥సిటీ, బ॥హిల్స్, Q:10th-PG, జీ: 18,000/-. Exp. P/F టైం. 9000985573, 7893738342. [H-693225]

■ అమీర్‌పేటలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M) Bike తప్పనిసరి లేడీ టెలికాలర్స్ (తెలుగు) మంచి జీతం + ఇన్సెంటివ్స్. స్పాట్ జాయినింగ్. సంప్ర॥ 8801920403, 8374332220. [H-693488]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/-, ఫుల్ టైం: 550/- డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-691064]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. 5 & 3 స్టార్ హోటల్స్, సినిమా షూటింగ్స, ఫంక్షన్స్‌కు క్యాటరింగ్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. డైలీ 300-600, జీ: 15000/- రూం+ వసతి+ భోజనం ఫ్రీ. 9391154732. [H-693926]

■మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్‌లో గల Swamij Fasshions నందు Marketingగా పని చేయుటకు 16 మంది యువకులు కా॥ జీతం: 7000 + 3000 +Insetives Bike must అ:10th-డిగ్రీ. Ph: 86398 44648 [G-597344]

## WANTED

■ ECIL దగ్గరలోగల రాంపల్లి మరియు నాగారంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥లు నెలకు జీతం: 9600/– ఫ్రీ రూం కలదు. Q: SSC పాస్/ ఫెయిల్ ఎత్తు: 5'6" వయస్సు: 22–40 సం॥లోపు. సం|ప్ర॥ 8555914161, 9866612244 [H-691309]

■ యూసఫ్‌గూడలో గల జెడ్ జమ్ హెల్త్‌కేర్ సెంటర్‌లో పనిచేయుటకు 10th ఆపైన 20సం॥ – 35సం॥ లోపుగల స్త్రీలు కావలెను. పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత సం|ప్ర: 9700084363, 040–40155482 [H-693676]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ఉద్యోగం చేయుటకు ఏదైనా మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన M.M లు, G.M. లు, A.G.M. లు కా॥ ఫిక్స్‌డ్ సాలరీ. 15 వేలు+ఇన్సెంటివ్స్ (నో టార్గెట్) Age: 20-30 సం॥ Qly: 10th, ఇంటర్, డిగ్రీ. 7893393129 [H-693828]

■ 5 & 3 స్టార్ హోటల్స్, ఫిలిం షూటింగ్ ఫంక్షన్స్, క్లబ్స్‌లో క్యాటరింగ్ బాయ్స్, డైలీ పే॥ 300–600 & కం॥ లో హెల్పర్స్, హౌస్‌కీపింగ్, టె॥కా॥. జీ: 6– 15,000/–. రూం+ భోజనం ఫ్రీ. 9515158066, 9603149512. [H-693400]

■ అర్జంటుగా ప్రముఖ లిమిటెడ్ కం॥లకై డెలివరీ(బైకర్స్), కా॥సెం॥, HR, Admin, Acnts, కం॥ ఆపరేటర్. D/N. కా॥. Q: 10th-PG, B.Tech, MBA. జీ:Up to 20K. Ph:9666458157 [H-693869]

■ స్పాట్ జాయినింగ్ All Pvt బ్యాంక్ ఏజెన్సీలలో 400 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. జీతం: 19,000/–, Q: 10 to PG. అన్ని ఏరియాలకు. Ph: 9010129425, 8897051375. [H-693924]

■ అద్భుత వ్యాపారం/ఉద్యోగం పెట్టుబడి లేకుండా పని చేయండి. జాయినింగ్, సెమినార్ & ట్రైనింగ్ ఫ్రీ ప్రతివారం మంచి ఆదాయం జంట నగరాల్లో ఏరియాల వారిగా అభ్యర్థులు కా॥ స్త్రీలకు ప్రాధాన్యత. ఫోన్: 9505822565, 7396741203 [H-693399]

■ అర్జెంటుగా ప్రముఖ బ్యాంక్ ఏజెన్సీలకై M/F స్టాఫ్ కావలెను. జీతం: 10 to 20 K. Q:10th-P.G. All ఏరియాస్, F/P టైం. ఫోన్: 9866515853, 9515675540. [HA-040]

■ ప్రముఖ బ్యాంక్ (DSA) MNC కం॥లలో జాబ్స్ 10th (Inter) B.Com/ M.Com/ B.Sc/ M.Sc, B.Tech, ITI, Diploma, All Jobs అన్ని ఏరియాలకు Fre/ Exp. జీ: 16 వేలు పైన. ఫోన్: 8019211916, 9676880208. [HA-358]

■ కూకట్‌పల్లి, నిజాంపేట, చందానగర్ ఏరియాలోని ప్రముఖ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం కలిగిన హౌస్ కిపింగ్ ఆయాలు కావలెను. ఫోన్: 9666111048 [HA-48195]

■ హైదరాబాద్‌లో ప్రముఖ అడ్వటైజింగ్ ఏజెన్సీలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 30సం॥లోపు వారు కావలెను. జీతం:10,000 + TA + DA సం|ప్ర॥ 94914 75577, 94914 84466. [P-2584]

■ ఊర్విజ ఎలక్ట్రానిక్స్‌లో ఎల్. ఇడి.ఎల్.సిడి ఇన్సలేషన్ టి.వి, వాషింగ్ మెషీన్, ఫ్రిజ్ టెక్నిషియన్లు కావలెను. బైక్ తప్పనిసరి. ఫోన్: 9492588553, 9700315457 [H-693774]

■ ఇంట్లో పనులు చేయుటకు వంటచేయుటకు కారు నడుపుటకు Home Maids, Cooks, Drivers ను పంపగలము మా ఏజెన్సీ ద్వారా పనిచేయుటకు Drivers, Cooks, Home Maids కావలెను. ఫోన్: 9573001542. [H-693820]

■ ప్రముఖ కంపెనీ కూకట్‌పల్లి నందు పనిచేయుటకు టెలికాలర్స్ Females కావలెను. జీతము+ ఇన్సెంటివ్స్. Contact: 9533186962. [HA-962]

■ కన్సల్టెన్సీ కాదు. 30 సం॥ నుండి 40 సం॥ల లోపు వయస్సు గల స్త్రీ, పురుషులు క్లీనింగ్, మాల్స్, సూపర్ మార్కెట్‌కై ఆకర్షణీయమైన జీతం. వసతి+భోజనం. సం|ప్ర: 8008836559 [H-693527]

■ చదువున్నా/ లేకున్నా ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ చూపించబడును. నర్సింగ్ కేర్, పేషెంట్‌కేర్ కొరకు స్త్రీ/పు॥ కావలెను. జీ: 8000–16వేల వరకు. ఉచిత వ॥! భో॥. ఫోన్: 9010137634, 9966310431. [HA-7049]

■ ప్రముఖ బ్యాంక్ DSA లో పనిచేయుటకు M/F టెలీకాలర్స్ అర్జెంట్‌గా కావలెను. Qly: ఇంటర్ – డిగ్రీ, జీతం + ఇన్సెంటివ్స్, Opp: మోర్ సూపర్ మార్కెట్, చిక్కడపల్లి, RTC 'X' రోడ్. 8143900997, 8978184097. [H-691066]

■ తుర్క యంజాల్‌లోని ప్రముఖ స్టీల్ ట్రేడర్స్‌లో పనిచేయడానికి అనుభవంగల 4 వీలర్ ఆటో డ్రైవర్స్ కావలెను. లైసెన్స్+ బ్యాడ్జి నెం. ఉన్నవారు సం|ప్ర: 9949133229, 9542321400. [H-691555]

■ ప్రముఖ మ్యారేజ్ బ్యూరోలో పనిచేయుటకు వివాహిత లేడీ టెలీకాలర్స్ కావలెను. Q:10th to డిగ్రీ. రామంతాపూర్ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్: 9581566072. [HA-16440]

■ డిజైనర్ బొటిక్‌లో పనిచేయడానికి టైలర్స్ (M/F) మరియు ఫాల్ పికో చేసే వర్కర్స్ కావలెను. ఏరియా– సుచిత్ర సం|ప్ర: 9666883979. [H-691014]

■ హైదరాబాద్ స్మైల్స్ డెంటల్ హాస్పిటల్‌లో BDS, MDS, హోమియో డాక్టర్స్, రిసెప్షనిస్ట్, అకౌంటెంట్స్, సూ॥వైజర్స్, ఆఫీస్ బాయ్స్, డ్రైవర్స్ కా॥. మంచి జీతం. 9515690697, 9059790134. [H-693482]

■ టాటాఎస్ నడుపుటకు బ్యాడ్జ్ నంబర్ గల డ్రైవర్లు కావలెను. ఫోన్: 9652348520 [H-693427]

■ సోమాజిగూడాలోని మినరల్ వాటర్ షాప్ నందు 3 వీలర్ (ఆటో) నడుపుటకు డ్రైవర్ కావలెను. జీ: 8000, రోజు బత్తా రూ. 50/–. 9949794482, 9246364482. [H-693673]

■ RTC HIRE బస్సు నడుపుటకు హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లు కావలెను. BHEL, RC పురం, చందానగర్, మియాపూర్ వారికి ప్రాధాన్యత. జీతం: 15 రోజులకి, 13 వేలు. ఫోన్: 7330941424, 7995436479. [H-693830]

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ నిజాంపేట్, ఏరియాలో కావలెను. చదువు SSC, జీతం: 11,000/–. ఫోన్: 69996992, 7675980623, 7675980619. [HA-6101]

■ బ్లడ్ బ్యాంక్ లో పనిచేయుటకు టెక్నీషియన్స్ & స్టాఫ్ నర్స్ (FRESHERS) కావలెను. ఆసక్తిగల వారు త్వరగా సంప్రదించండి (11Am To 4Pm) Ph: 9885858587/ 8019287170 [H-691021]

■ ఆన్‌లైన్ కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన ల్యాప్‌టాప్ ఉన్న లేడి ఎంప్లాయిస్ కావలెను. సం|ప్ర: 9985888870/7013102626 [H-691023]

■ అర్జెంటుగా రిసెప్షనిస్ట్ (F) జీతం 8K-15K & ఆఫీస్ బాయ్స్ కావలెను. Ad Solutions Ltd., Begumpet, Hyd. Ph: 8885255955/ 40021698 [HA-48331]

■ Urg. Req. Assistant Relationship Managers for MNC Comp. 6 Posts, Qly: Degree & Above, Earn Min: 25K pm, Age: 25-35 yrs. Ph: 9515593383, Interview: 14,15,16,17,18 [H-693825]

■ Urgently Wanted S.T.P Operators, Welders, Helpers, Drivers & Industrial Electricians Q: 10th- Inter. Ph: 7995054998/ 4988, 7995054991, 23800162. [H-693672]

■ Wanted Workers @JUICE Counter for Reputed IT Companys 5 working Days in a week @ Hi-Tech City & Gachibowli. Ph: 8790606524. [HA-904]

■ Urgently Require M/F Marketing & Girls for Telecalling Fixed Salary+ Incentives. Contact: 9396744400, 7989028506. [HA-514]

■ Wanted Free Lancers for DTCP Approval Plots Sale Near Pharma City, Srisailam Highway. Contact: 9396210007/9391154111 [H-693414]

■ Wanted Experience Female Accountant and Collection Boy, Good Salary, Authorised Premium Collection Point, Moosapet. Ph: 9246585109 [H-693343]

■ Sales Girl Req Reach N Buy in Malkajgiri - 9390666662. [HA-2702]

■ Wanted Two Marketing Executives, one Female Nurse, one Female SWEEPER:-walkin:- SINDHOORI SURGICALS, GOKUL TOWERS, OPP. NIMS, Panjagutta, HYD:- 9000221180 [H-595743]

■ Britania Agencys Req. Salesman, Drivers & Helpers Qly: 10th+ Good Salary+ incentives Two Wheeler must @ Balkampet Petrol Bunk. 9849053538, 8142618373. [H-693492]

■ Wanted Delivery Boys Required Bike Driving Licence and Android Mobile Salary 13,000/-. Contact: 8886699706. [HA-6419]

■ Swiggy is Hiring Part/ Full Time Delivery Executives in Hyd. Earn upto 20K PM, DL/ Bike/ RC/ PAN Card/ ID Proof Documents. Required. Walk-in Mon-Sat 10 AM to 6PM. Ph: 040-30911265. [HA-7276]

■ Required Asst. Director for Mahila Trust, Age: 30-40 Yrs. Q: MA (M.Phil Prefered) Total Posts: 5 with Good Salary Secunderabad. Ph:7799216557. [H-607870]

■ Urgent Req. A/C Technicians, Electricians, Carpenters, BMS Operators for MNC Company Nr. Hitech City. 9652778723, 9000568118. [H-691152]

## FACULTY TEACHERS

■ Wanted Hindi, Eng,Science, Maths, Social for I to V Class & Maths, P.Sci, Social for V to X nadergul & Kongara. 8790190846, 8790190802 [H-693776]

### గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# నిమజ్జనానికి ఆర్టీఏ ఏర్పాట్లు



సమావేశంలో మాట్లాడుతున్న రవాణా కమిషనర్

**సాక్షి, సిటీబ్యూరో:** గణేశ్ నిమజ్జన ఉత్సవాలకు అవసరమైన వాహనాలను అందజేసేందుకు ఆర్టీఏ సన్నాహాలు చేపట్టింది. వచ్చే నెల 5న నిమజ్జనం సందర్భంగా విగ్రహాలను తరలించేందుకు అవసరమైన వాహనాలను అందజేయనున్నట్లు హైదరాబాద్ సంయుక్త రవాణా కమిషనర్ పాండురంగ్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వాహనాల డిమాండ్‌పైన సమీక్ష నిర్వహించారు. రంగారెడ్డి ఉప రవాణా కమిషనర్ ప్రవీణ్‌రావు, మేడ్చల్ జిల్లా రవాణా అధికారి డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్‌లోని 10 కార్యాలయాలకు చెందిన ప్రాంతీయ రవాణా అధికారులు, వికారాబాద్, యాదాద్రి, మహబూబ్‌నగర్, సిద్దిపేట్ జిల్లాలకు చెందిన రవాణా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి డిమాండ్‌కు అనుగుణంగా వాహనాలను సమకూర్చనున్నట్లు జేటీసీ తెలిపారు. ఈ సారి హైదరాబాద్ నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి కూడా వాహనాలను సమకూర్చేందుకు ఆర్టీఏ చర్యలు చేపట్టింది. సుమారు 5 వేల వాహనాలను సమకూర్చేందుకు ఆర్టీఏ అధికారులు ఇప్పటి నుంచే కార్యాచరణకు దిగారు.

**10 కేంద్రాల్లో అప్పగింత** : మండప నిర్వాహకులు నగరంలోని 10 కేంద్రాల నుంచి వాహనాలను తీసుకెళ్లవచ్చు. ఈ పది చోట్ల మోటారు వాహన తనిఖీ అధికారులు ఇంచార్జిలుగా వ్యవహరిస్తారు. నెక్లెస్‌రోడ్డు, మలక్‌పేట్, కర్మన్‌ఘాట్, మన్నెగూడ, జూపార్క్, టోలీచౌకి, గచ్చిబౌలి, నాగోల్, తిరుమలగిరి, మేడ్చెల్‌లలో వాహనాలను అప్పగిస్తారు.

## వివాహ వేడుకలో సీఎం దంపతులు



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ యాదమ్మల కుమారుడు సూర్యకిరణ్ వివాహం సంజనతో శుక్రవారం నాగోలులోని శుభం కన్వెన్షన్‌లో జరిగింది. వివాహ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు కుటుంబ సమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వాదించారు.

\- నాగోలు

# ఛత్తీస్‌గఢ్‌లో పోలీసు రాజ్యం

**సాక్షి, హైదరాబాద్:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులను అణచివేసే పేరుతో సైనిక పాలనను అమలు చేస్తున్నారని పౌరహక్కుల సంఘం ఆరోపించింది. సీఎల్‌సీ సిటీ సెక్రటరీ ఎం.రాజు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఛత్తీస్‌గఢ్‌లో అమలు జరుగుతోన్న అప్రకటిత సైనిక పాలనను వివరించారు. ఛత్తీస్‌గఢ్‌లో నిత్యకృత్యంగా మారిన అత్యాచారాలు, అరాచకాలను వెలుగులోనికి తెచ్చేందుకు ఈనెల 11,12,13 తేదీల్లో దంతెవాడ నుండి సుక్మాదగ్గరలోని బుర్కాపాల్ వెళుతున్న ఏడు రాష్ట్రాలకు చెందిన జాతీయ హక్కుల నేతలను అక్రమంగా అదుపులోనికి తీసుకొని ఆరు గంటల పాటు కట్టడి చేయడం అక్కడ అమలువుతోన్న అప్రజాస్వామిక చర్యలకు అద్దం పడుతోందని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్ ఆరోపించారు. పోలీసుల, పారామిలిటరీ దళాల అరాచకాలు అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయనడానికి గత నెల31న రాఖీపండుగ నెపంతో బాలికల హాస్టల్ లోనికి చొరబడి సీఆర్‌పిఎఫ్ బలగాలు పదిపన్నెండేళ్ళ చిన్నారుల దేహాలను తడిమి చూసి పైశాచికానందాన్ని అనుభవించిన దారుణం ప్రత్యక్ష సాక్ష్యంగా ఉందని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు అన్నారు. అక్కడికి వెళ్ళిన 18 మంది జాతీయ హక్కుల సంఘాల బృందాన్ని సుక్మాలో అక్రమంగా అదుపులోనికి తీసుకోడాన్ని సంఘం ఉపాధ్యక్షుడు రఘునాథ్ తీవ్రంగా ఖండించారు. బస్తర్‌లోని పాల్నార్ గురుకుల బాలికల పాఠశాలలోనికి రాఖీ కట్టేనెపంతో వచ్చి బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన సీఆర్‌పీఎఫ్ జవాన్లపై పోస్కో, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కింద కేసునమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు అడ్వకేట్ పురుషోత్తం, కుమారస్వామి తదితరులు ఈ సందర్భంగా మాట్లాడారు.

## కాలేజీలకు అదనపు బస్సులు

**సాక్షి, సిటీబ్యూరో:** నగర శివార్లలోని విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థుల రద్దీకి అనుగుణంగా బస్సుల ట్రిప్పులు పెంచేందుకు గ్రేటర్ ఆర్టీసీ చర్యలు చేపట్టింది. శివారు విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకొని ఈ నెల 21 నుంచి 22 బస్సులను అదనంగా నడపనున్నట్లు ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తమ్ తెలిపారు. విద్యాసంస్థలు, ప్రయాణికులు, విద్యార్థుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు ఆర్టీసీ నగర శివార్లలో సర్వే నిర్వహించింది. ఉదయం 7.30 నుంచి 9.30 వరకు, సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు రద్దీని పరిశీలించింది. మేడ్చల్, మొయినాబాద్, చేవెళ్ల,ఎల్‌బీనగర్, హయత్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, సాగర్‌రింగ్‌రోడ్డు, ఈసీఐఎల్, కీసర, బాచుపల్లి, మియాపూర్, ఉప్పల్, ఘట్కేసర్,ఇబ్రహీంపట్నం మార్గాల్లో 22 బస్సులను అదనంగా ఏర్పాటు చేయనున్నారు. సికింద్రాబాద్–దుండిగల్, సికింద్రాబాద్–ఘట్కేసర్, ఈసీఐఎల్–కీసర,ఈసీఐఎల్–ఘట్కేసర్,మెహదీపట్నం క్రాస్‌రోడ్స్–చేవెళ్ల, ఉప్పల్–ఇబ్రహీంపట్నం, కొత్తగూడెం–సికింద్రాబాద్, కోఠీ విమెన్స్ కాలేజ్–కొత్తగూడెం, సికింద్రాబాద్–కీసర,మియాపూర్ క్రాస్‌రోడ్స్–గండి మైసమ్మ,మెహదీపట్నం–శంకర్‌పల్లి,దేశ్‌ముఖి–కోఠీ విమెన్స్ కాలేజ్ రూట్‌లలో బస్సులను నడుపుతారు.

## చైనా వస్తువులను బహిష్కరించండి

**సుల్తాన్‌బజార్:** దేశ ప్రజలు చైనా వస్తువుల వాడకాన్ని బహిష్కరించి దేశ ఆర్థిక వ్యవస్థ, రక్షణరంగ వ్యవస్థను బలోపేతానికి సహకరించాలని స్వదేశీ జాగరణ్ మంచ్ పిలుపునిచ్చింది. శుక్రవారం హైదర్‌గూడ ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచ్ జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి కశ్మిరిలాల్, రాష్ట్ర కన్వీనర్ శ్రీనాథ్‌లు మాట్లాడారు. భారత్‌మార్కెట్‌ను ముంచెత్తుతున్న చైనా ఉత్పత్తులను బహిష్కరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అనంతరం ప్రచార పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి



సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హోం మంత్రి నాయిని తదితరులు

ముషీరాబాద్: రాంనగర్ చౌరస్తాలో శనివారం జమీస్తాన్‌పూర్ గౌడ సంఘం అధ్యక్షులు ప్రకాశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి టి.జయహరిగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్య సామంతులకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. అనంతరం హోం మంత్రితోపాటు ముషీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్, రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌గౌడ్‌లు పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మహేష్, బాలరాజ్, జంగయ్య, శంకరయ్య, విష్ణు, టీఆర్ఎస్ నాయకులు రేషం మల్లేష్, రోషం బాలు, సిరిగిరి శ్యాం, నేత శ్రీనివాస్, ముదిగొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

# లేడీస్ స్పెషల్.. 181

- రౌండ్ ది క్లాక్ అందుబాటులో
- సమస్యల పరిష్కారంతోపాటు కౌన్సిలింగ్
- నోడల్ ఏజెన్సీగా హైదరాబాద్
- నేడు ప్రారంభించనున్న మంత్రి

సాక్షి, సిటీబ్యూరో: ఇక మహిళలపై దాడులు, వరకట్న, లైంగిక వేధింపులకు అడ్డుకట్ట పడనుంది. నగరంలో మహిళలు, విద్యార్థినులకు ఎదురయ్యే అన్నిరకాల సమస్యలు స్వీకరించి.. పరిష్కారం చూపే 'మహిళా హెల్ప్‌లైన్' అందుబాటులోకి రానుంది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ హెల్ప్‌లైన్‌ను శనివారం ఉదయం 10 గంటలకు సచివాలయంలోని డి బ్లాక్‌లో ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించనున్నారు. మహిళలకు సంబంధించిన ఎలాంటి ఫిర్యాదులైన ల్యాండ్‌లైన్ లేదా మొబైల్ ఫోన్ నుంచి 181 నంబర్‌కు కాల్ చేసి చెప్పొచ్చు.

ఇప్పటికే హెల్ప్‌లైన్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్న జీవీకే-ఈఎంఆర్ఐ సాంకేతిక సహాయంతో ఈ మహిళా హెల్ప్‌లైన్‌ను నిర్వహించనున్నారు. ఇందుకోసం కొంపల్లిలోని జీవీకేలోనే కార్యాలయం ఏర్పాటుచేశారు. హైదరాబాద్ జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖనే ఈ హెల్ప్‌లైన్‌కు నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది.

### హెల్ప్‌లైన్ పనితీరు ఇలా..

- మహిళా హెల్ప్‌లైన్ వారానికి ఏడు రోజులు, రౌండ్ ది క్లాక్‌గా పనిచేస్తుంది.
- మహిళల సమస్యలు పరిష్కరించడంతో పాటు రహస్య కౌన్సిలింగ్ కూడా ఇస్తారు.
- హెల్ప్‌లైన్‌కు కాల్ చేసే సమస్యలను సమయ పరిమితి లేకుండా విని రికార్డు చేసుకుంటారు.
- పబ్లిక్ స్థలాల్లో లైంగిక వేధింపులపై పోలీసులు, షీ టీమ్స్‌తో అనుసంధానం చేస్తారు.
- పనిచేసే స్థలాల్లో లైంగిక హింస నివారణ కోసం జిల్లా స్థాయిలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ, స్థానిక ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేశారు.
- డిప్రెషన్, ఆత్మహత్య చేసుకునే స్వభావం గల మహిళలకు సైకాలజిస్ట్‌లు, సైక్రియాట్రిస్ట్‌ల చేత కౌన్సిలింగ్.
- అవసరాన్ని బట్టి మహిళలకు చట్టపరమైన కౌన్సిలింగ్ ఇప్పిస్తారు.
- వన్ స్టాప్ సెంటర్లు, సఖీ సెంటర్లు, పోలీసులు, ఆసుపత్రులు, అంబులెన్స్ సేవల ద్వారా సమస్యల పరిష్కారం.
- వసతి కోరుకునే మహిళలకు షార్ట్ స్టేహోమ్స్, స్వాధార్ హోమ్స్‌కు అనుసంధానం చేస్తారు.
- ఫిర్యాదులను గోప్యంగా ఉంచడంతోపాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి తక్షణ చర్యలు తీసుకుంటారు.
- అనుకోని సంఘటనలు జరిగితే మహిళలకు అత్యవసర విడిది ఏర్పాటు చేస్తారు.

**ఎలాంటి ఫిర్యాదులంటే..**

గృహ హింస, భర్తతో వైవాహిక సమస్య, అత్తమామలతో విభేదాలు, అధిక కట్నం కోసం హింస, ఎన్ఆర్ఐ వివాహ బాధితులు, తల్లిదండ్రులు, భర్త, అత్తమామలతో హింస, బెదిరింపులు, ఆస్తి తగాదాలు, పనిచేసే సంస్థ, పబ్లిక్ స్థలాలు, కాలేజీలలో లైంగిక వేధింపులు, హింసకు గురయ్యే మహిళలతోపాటు, కుటుంబ సభ్యుల నుంచి నిర్లక్ష్యానికి గురయ్యే పెద్ద వయసు మహిళలు కూడా ఈ హెల్ప్‌లైన్‌కు కాల్‌చేసి సమాచారం అందించవచ్చు.

# తస్మాత్ జాగ్రత్త!

సాక్షి, సిటీబ్యూరో: అది సైనిక్‌పురిలోని ఓ కార్పొరేట్ స్కూల్. ఉదయం 8 గంటల సమయం. ఖరీదైన బైక్‌లు. గంటకు వంద కిలోమీటర్లకు పైగా పరుగులు తీసే స్పోర్ట్స్ బైక్‌లపై సుమారు 200 మంది విద్యార్థులు స్కూల్‌కు వచ్చారు. వాళ్లంతా 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 18 ఏళ్లలోపు పిల్లలే. ఆ పిల్లలు అలా వాహనాలు నడపడం పట్ల స్కూల్ యాజమాన్యం కానీ, టీచర్లు కానీ అభ్యంతరం చెప్పలేదు. ఇక తల్లిదండ్రులే స్వయంగా వారికి ఖరీదైన బైక్‌లు కానుకలుగా ఇచ్చారు. కానీ ఆ రోజు ఉదయమే అక్కడికి చేరుకొన్న ఆర్టీఏ అధికారులు పిల్లలను అడ్డుకున్నారు. వాహనాలను స్వాధీనం చేసుకున్నంత పనిచేశారు. ఆ పిల్లలతో పాటు మొత్తంస్కూల్ విద్యార్థులందరినీ ఒక్కచోటుకు చేర్చి రోడ్డు భద్రతపై పాఠాలు చెప్పారు. టీనేజ్ డ్రైవింగ్ ఎంత ప్రమాదకరమో వివరించారు. మోటారు వాహన నిబంధనల ప్రకారం టీనేజ్‌లో వాహనాలు నడపడం నేరమని హెచ్చరించారు. అంతేకాదు... బైక్‌లపై వచ్చిన 200 మంది విద్యార్థుల తల్లిదండ్రులందరికీ ఘాటుగా లేఖలు రాశారు. మరోసారి పట్టుబడితే వాహనాలు జప్తు చేసుకోనున్నట్లు హెచ్చరించారు. భారీగా జరిమానాలు విధించనున్నట్లు చెప్పారు. మేడ్చల్ జిల్లా రవాణా అధికారి డాక్టర్ పుప్పాల శ్రీనివాస్ నేతృత్వంలో చేపట్టిన వినూత్న ప్రచార కార్యక్రమం ఇది. ఆ ఒక్క స్కూల్ మాత్రమే కాదు. గ్రేటర్ హైదరాబాద్‌లోని వందలాది స్కూళ్లను లక్ష్యంగా చేసుకొని ఆర్టీఏ ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పిల్లలకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు తల్లిదండ్రులకు లేఖలు రాసి అప్రమత్తం చేస్తున్నారు.

### రహదారి భద్రతకు సవాల్....

రెప్పపాటులో దూసుకుపోతారు. రోడ్డెక్కితే చాలు క్షణాల్లో మాయం. అర్ధరాత్రి బైక్‌రైసింగ్‌లు. గంటకు నూటాయాభై కిలోమీటర్ల స్పీడ్. ఎక్కడ అదుపు తప్పి పడిపోతారో తెలియదు. ఏ క్షణంలో నిండుజీవితం రోడ్డు పాలవుతుందో తెలియదు. రేపటి భవితవ్యం ఏ రహదారిపై రక్తమోడుతుందోననే భయం. ఇదీ టీనేజ్ కుర్రాళ్ల డ్రైవింగ్‌పై సమాజంలో నెలకొన్న ఆందోళన. తెల్లారితే స్కూళ్లలో, కాలేజీల్లో ఉత్తమ విద్యార్థులుగా ఫోజులిచ్చే టీనేజ్ కుర్రాళ్లు రోడ్డెక్కితే చాలు బైక్‌లపై పరుగులు పెట్టిస్తారు. నగరంలో రోడ్డు భద్రతకు సవాల్ విసురుతారు. పోలీసులు, రవాణాశాఖ వంటి ప్రభుత్వ విభాగాలు అనేక చర్యలు చేపట్టినప్పటికీ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం నష్టపోతున్నది టీనేజ్ కుర్రాళ్లే కావడం గమనార్హం. గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నవాళ్లు, గాయాలపాలవుతున్న వాళ్లు మూడొంతులు వారేనని తేల్చింది రవాణాశాఖ. ఈ నేపథ్యంలో వాహనాలు నడిపే టీనేజ్ కుర్రాళ్లకు కౌన్సిలింగ్ నిర్వహించి, పిల్లలకు వాహనాలను అప్పగించకుండా తల్లిదండ్రులను చైతన్యపరిచే ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నగర శివార్లలోని సుమారు 5 వేల స్కూళ్లు, కళాశాలలను లక్ష్యంగా చేసుకొని ఈ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. సుమారు 15 లక్షల మంది విద్యార్థులు నగరంలోని విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తుండగా వారిలో కనీసం 5 లక్షల మంది టీనేజ్ కుర్రాళ్లు ఉన్నట్లు అంచనా. ఈ టీనేజ్ పిల్లలకు, వారి కుటుంబాలకు తమ రహదారి భద్రతా సందేశాన్ని తెలియజేసేవిధంగా ఆర్టీఏ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది.

### తల్లిదండ్రులూ... జాగ్రత్త

'డ్రైవింగ్‌లో పిల్లలకు పెద్దగా అనుభవం ఉండదు. ఎలాంటి శిక్షణ కూడా తీసుకొని ఉండరు. పైగా అపరిపక్వమైన వ్యక్తిత్వం. ఎలాంటి విచక్షణ ఉండదు. వేగంగా దూసుకుపోవడమే వారి లక్ష్యంగా ఉంటుంది. కొంతమంది పిల్లలు మద్యం సేవించి మరీ వాహనాలు నడుపుతున్నారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్నారు. హెల్మెట్ కూడా ధరించడం లేదు. అసలు 19 ఏళ్లలోపు పిల్లలు వాహనాలు నడపడమే నేరమైతే చాలా మంది ఈ నేరానికి పాల్పడటంతో పాటు మరిన్ని నేరాలు చేస్తున్నారు. ఇలాంటి పిల్లలను అదుపు చేయడం తల్లిదండ్రులుగా మీ బాధ్యత. మీ పిల్లలకు వాహనాలు అప్పగించవద్దు. నగరంలో జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువ శాతం టీనేజ్ కుర్రాళ్లే నష్టపోతున్నారు. వారిలో మీ పిల్లలు ఉండకుండా జాగ్రత్తలు పాటించండి. 1988 మోటారు వాహన చట్టం ప్రకారం టీనేజ్ డ్రైవింగ్ నేరం. వాహనాలు నడుపుతూ పట్టుబడితే మొదటిసారి హెచ్చరిస్తాం. రెండవసారి వాహనాలను జప్తు చేసుకొని కేసులు నమోదు చేస్తాం. చట్టప్రకారం 3 నెలల జైలు శిక్ష కూడా పడవచ్చు. భారీ ఎత్తున జరిమానా విధించే అవకాశం ఉంది. మీ పిల్లలే కాదు. మీ పిల్లలకు వాహనాలు అప్పగించడం ద్వారా మీరు కూడా మోటారు వాహన చట్టాలను ఉల్లంఘిస్తున్నామనే విషయాన్ని గుర్తుంచుకోండి...' అని హెచ్చరిస్తూ ఆర్టీఏ ఈ లేఖాస్త్రాలను సంధించింది. ఇలా అందజేసిన లేఖల జిరాక్స్ ప్రతులపైన తల్లిదండ్రుల సంతకాలను నమోదు చేయిస్తున్నారు.

### ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలి

రహదారి భద్రత అందరి బాధ్యత. తల్లిదండ్రులు, స్కూళ్లు, కాలేజీలు, సమాజం, ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలి. బాధ్యతలను పంచుకోవాలి. రేపటి తరానికి ప్రతినిధులైన మన పిల్లలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకుందాం. పిల్లలకు ఖరీదైన వాహనాలను కొనివ్వడం ప్రతిష్టగా భావించకండి. పిల్లలను కంటికి రెప్పలా కాపాడండి అంటే వారిపైన ఓ కన్నేసి ఉంచడమే. వాహనాలు నడపకుండా నిఘా పెట్టడమే.

– డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, రవాణా అధికారి, మేడ్చల్

# సెంచరీ దొంగ



మహ్మద్ ఇబ్రహీం, అతని అనుచరుడి అరెస్టు చూపుతున్న ఎస్ఆర్‌నగర్ పోలీసులు

అమీర్‌పేట:
పేరు: మహ్మద్ ఇబ్రహీం(55)
వృత్తి: చోరీలు..
ప్రత్యేకత: 100 దొంగతనాలు పూర్తి...
నగరంలోని టాప్ 10 దొంగల్లో ఒకడు...

ముప్పై ఏళ్లుగా చోరీలకు పాల్పడుతున్న ఘరానా దొంగ ఇబ్రహీంను ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోనే 60 దొంగతనాలు చేసిన ఇతను నగరంలో టాప్ దొంగల్లో 10వ స్థానంలో నిలిచాడు. తాజాగా ఎస్ఆర్‌నగర్‌లో నాలుగు దొంగతనాలు చేసి తప్పించుకు తిరుగుతుండగా..నిందితుడితో పాటు అనుచరుడిని క్రైం పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్లు సతీష్, వహీదుద్దీన్‌లు నిందితుల వివరాలను వెల్లడించారు. ఎల్లారెడ్డిగూడకు చెందిన మహ్మద్ ఇబ్రహీం సిద్ధిఖ్ అలియాస్ కమల్ తివారి అలియాస్ రమేష్ 1987 నుండి ఇళ్లలో దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. అప్పటి నుండి తల్లిదండ్రులను కూడా వదిలిపెట్టి మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో ఉంటూ... నగరానికి వచ్చి తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంచుకుని దొంగతనాలు చేస్తున్నాడు. దొంగిలించిన బంగారు ఆభరణాలను అక్కడి షాపుల్లో విక్రయిస్తూ వస్తున్నాడు. గతంలో పదిమార్లు జైలుకు వెళ్లి వచ్చిన ఇబ్రహీం 2015లో రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఓ దొంగతనం కేసులో జైలుకు వెళ్లి.. 2016 ఏప్రిల్ మాసంలో తిరిగి బయటకు వచ్చాడు. కర్నాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన మహమూద్ అనే వ్యక్తితో కలిసి ఎప్పటిలాగే దొంగతనాలు చేస్తున్నాడు. ఇటీవల ఎస్ఆర్‌నగర్ స్టేషన్ పరిధిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో దొంగతనం చేసి సీసీ కెమెరాకు చిక్కాడు. సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా కళ్యాణ్‌నగర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇబ్రహీంతో పాటు షేక్ మహమూద్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం నిందితుల వద్ద నుంచి 6 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. రిమాండ్ అనంతరం తిరిగి కస్టడీలోకి తీసుకుని బీదర్‌లో దాచిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కాగా నిందితులపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో రెండు అరెస్టు వారెంట్లు ఉన్నాయని పోలీసులు వివరించారు.

## సమాజ శ్రేయస్సును కోరే సంస్థలకు ప్రోత్సాహం

అమీర్‌పేట: సమాజ శ్రేయస్సును కోరుకునే సంస్థలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని స్వామి వివేకానంద కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు సమాజాభివృద్ధికి తమవంతు కృషి చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కంటివైద్య శిబిరం నిర్వహించి...అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కేవీ రమణాచారి మాట్లాడుతూ సంస్థ నేతృత్వంలో మురికివాడల్లో, ప్రభుత్వ స్కూళ్లలో ఉచిత వైద్యసేవలు అందించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్ ప్రధాన కార్యదర్శి కాశీనాథ్ లక్కశెట్టి, టిబిఎస్‌పి డైరెక్టర్ డాక్టర్ సురవరం సులోచన, అమీర్‌పేట కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, టీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, లలితాగోపీలాల్ చౌహాన్, గుడిగె శ్రీనివాస్ యాదవ్, కూతురు నర్సింహ, రాజికొర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి మేడ్చల్
హైదరాబాద్
శనివారం । ఆగస్టు । 19 । 2017



## న్యూస్ బాక్స్

### మీసేవా కేంద్రం సీజ్

ఘట్‌కేసర్: పోచారంలోని మీ సేవాకేంద్రాన్ని రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ఏప్రిల్ నెలలో పోచారంలోని మీసేవా కేంద్రం నుంచి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చారని ఫిర్యాదు రావడంతో రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి నివేదికను ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు మీసేవా కేంద్రాన్ని సీజ్ చేశారు. యాజమాని మహమ్మద్ అనిపాషాపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

### వైభవంగా స్వామివారి కల్యాణోత్సవం

కీసర: శ్రావణమాస ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కీసరగుట్ట స్వామివారి కల్యాణోత్సవాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఉదయం దేవాలయంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం అనంతరం క్షీరాభిషేకం చేశారు. అదేవిధంగా ఆలయంలో సత్యనారాయణ వ్రతాన్ని కూడా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ పూజలో ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్, ఈఓ సంధ్యారాణి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

మేడ్చల్: జిల్లాలో ఉత్తమ అధికారిగా ఎంపికైన మేడ్చల్ తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డిని పట్టణ టీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహరెడ్డి, శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

### పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించాలి



పూడూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

మేడ్చల్‌రూరల్: మండలంలోని పూడూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవంతి, గ్రామ కార్యదర్శి మంగతాయారు, వార్డు సభ్యులు వెంకటేశ్, ప్రధానోపాధ్యాయుడు చిదంబరం, ఏఎన్ఎం, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

**సాక్షి మీ సేవలో...**

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206;

# నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలు తప్పవు

**సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఎంవీ రెడ్డి**

కీసర: మండల పరిషత్ కార్యలయంలో ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలెక్టర్ ఎంవీ రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో హరితహారం క్రింద 40 వేల మొక్కలను తప్పకుండా నాటి వాటిని సంరక్షించాలన్నారు. నిర్లక్ష్యం చేసిన సర్పంచ్‌లకు, కార్యదర్శులకు సోకాజ్ నోటీసులు, చెక్ పవర్ రద్దు, అవసరమైతే మరింత కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ క్రింద హరితహారం పథకానికి వచ్చే నిధులకు సంబంధించి గ్రామ స్థాయిలో పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా స్థాయి అధికారులకు సూచించారు. హరితహారంలో ముందంజలో ఉన్న నాగారం గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి, గ్రామకార్యదర్శి వెంకటరెడ్డిలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. గ్రామాల వారిగా 7 కమిటీలు తయ్యారు చేసిన నివేదికలను ఆన్‌లైన్‌లో పెట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు ఆదాయాన్ని పెంచుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆదాయాలను పెంచుకునే విధంగా ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన జి.ఓలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న డీపీఓ సురేష్‌మోహన్, ఈఓపీఆర్‌డీలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక గ్రామాల్లో వైకుంఠధామం, స్మృతివనాలను అభివృద్ధి చేయాలని సర్పంచ్‌లకు, అధికారులకు సూచించారు. స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా ఇంటింటికి మరుగుదొడ్డిని నిర్మించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సమావేశంలో డీపీఓ సురేష్‌మోహన్, జిల్లా అధికారులు కౌశిల్యా, ఉపేందర్‌రెడ్డి, ఉషారాణి, జెడ్పీటీసీ రమాదేవి, ఎంపీపీ సుజాత, వైస్‌ఎంపీపీ స్వప్న, ఎంపీడీఓ వినయ్‌కుమార్, తహసీల్దార్ వెంకట ఉపేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి

## ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటాలి



పూల మొక్కలను దుకాణదారులకు అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీనారాయణ



ఘణాపూర్‌లో నిర్వహించిన హరితహారంలో సర్పంచ్ చిలుగూరి పావని

ఘట్‌కేసర్: మండలంలోని అన్నోజిగూడలో శుక్రవారం హరితహారంలో భాగంగా దుకాణాల యాజమానులకు పూల మొక్కలు పోచారం సర్పంచ్ లక్ష్మీనారాయణ అందజేశారు. అదేవిధంగా ఘణాపూర్ గ్రామంలోని ఎన్‌టీపీసీ కంపెనీ వద్ద సర్పంచ్ చిలుగూరి పావనీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బిక్కూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధన అభివృద్ధి వనరులపై సదస్సు

మేడ్చల్‌రూరల్: మండలంలోని మైసమ్మగూడ పరిధిలోని మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం పరిశోధన పద్ధతి, పరిశోధన అభివృద్ధి వనరులు అంశంపై సదస్సు నిర్వహించారు. డీఆర్‌డీఓ అడ్వైజర్, ఏఐసీటీఈ ప్రొఫెసర్ రాధాకృష్ణ సదస్సులో పాల్గొని పరిశోధన పద్ధతులు, అభివృద్ధి వనరుల గురించి కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జాన్‌పాల్, ఎంఆర్ఐఈటీ ప్రిన్సిపల్ బాలచంద్రుడు, డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న డీఆర్‌డీఓ అడ్వైజర్, ఏఐసీటీఈ ప్రొఫెసర్ రాధాకృష్ణ

## గొర్రె పిల్లలను పరిశీలించిన అధికారులు

మేడ్చల్: గొల్లకురుమలకు ప్రభుత్వం అందజేసిన గొర్రెల పిల్లలను రాష్ట్ర మేక, గొర్రెల ఫెడరేషన్ ఎండీ లక్ష్మారెడ్డి శుక్రవారం గౌడవెల్లిలో పరిశీలించారు. గొర్రెల పెంపకం వివరాలను మండల పశువైద్యాధికారి విశాల్‌ను అడిగి తెలుసుకున్నారు.



గౌడవెల్లిలో గొర్రెలను పరిశీలిస్తున్న లక్ష్మారెడ్డి

మేడ్చల్‌రూరల్: గొర్రెల పంపిణీ పథకంలో లబ్ధిపొందిన గొల్ల కురుమలు గొర్రెల మేతకు సంబంధించిన 80కిలోల విత్తనాలను శుక్రవారం డబీల్‌పూర్ గ్రామంలోని యాదవ సంఘం రైతుల చెరువు కట్టపై గ్రామ బీడు పోలాల్లో చల్లారు.

## ప్రజలే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారు



సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కార్యకర్తలు

కీసర: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లిమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాంపల్లి గ్రామంలో బీజేపీ రాష్ట్ర యువ మోర్చా స్టడీ సర్కిల్ సభ్యుడు శ్యామ్ శర్మ అధ్యక్షతన శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 17ను విమోచన దినం అధికారికంగా జరుపకుండా తెలంగాణ ప్రజల త్యాగాలని అవమానిస్తోందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యకర్తలు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాస్, రాజిరెడ్డి, వెంకటేష్, ప్రితమ్, యువ మోర్చా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిఖా..దగా.!

- అరబ్బు షేక్‌లకు యువతుల తనఖా
- దళారులదే పాపం... ఖాజీలదీ సగ భాగం
- బాధితుల్లో పాతబస్తీ యువతులే అధికం
- ప్రభుత్వ నిర్లక్ష్యానికి తోడు పోలీసుల వైఫల్యం

సాక్షి, సిటీబ్యూరో: పేదరికం పాతబస్తీ యువతుల పాలిట శాపంగా మారుతోంది. తెలిసీ తెలియని వయసులో తల్లిదండ్రుల మాటలకు తలొగ్గి, బంధువుల ఉచ్చులో పడి అరబ్బు షేక్‌లకు ఎరగామారుతున్నారు. కొన్ని సందర్భాల్లో పేదరికం కారణంగా అమ్ముడుపోతున్నారు. నిత్య దారిద్ర్యం నుంచి తమ బిడ్డలకు విముక్తి లభిస్తుందనే ఉద్దేశంతో మనసు చంపుకుని తల్లిదండ్రుల ఇందుకు సిద్ధపడుతున్నా వారి ఆశలు కొన్నాళ్లకే అడియాసలవుతున్నాయి. గురువారం వెలుగులోకి వచ్చిన 'పుత్తడి బొమ్మ' ఉదంతం తీవ్ర కలకలం సృష్టించింది. కొన్నాళ్ల క్రితం పాతబస్తీకి చెందిన పేద ముస్లిం మహిళలు ఇద్దరిని అక్రమంగా అరబ్ దేశానికి తరలిస్తున్న ఒమన్ దేశస్తుడు అల్‌ఖురేషి అల్ సలీంతో పాటు అతనికి సహకరించిన సురియాబేగంను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టుకున్నారు. ఖాజాపురా, కిషన్‌బాగ్ ప్రాంతాలకు చెందిన ఫర్జానా బేగం, జరీనాబేగం, లకు విముక్తి కల్పించారు. రాజధానిలో ఈ తరహా ఉదంతాలు కొత్తేం కాదు. భవానీనగర్‌కు చెందిన సమీనా బేగం, నజియా బేగం, హాఫిజ్‌బాబానగర్‌కు చెందిన రషీదా బాను, జహనుమకు చెందిన ఫాతిమా బేగం, తాజాగా ఈ వరుసలో 'పుత్తడి బొమ్మ' కూడా చేరింది.

## దళారులదే కీలకపాత్ర...

'పుత్తడిబొమ్మ' విషయంలో ఆమె మేనత్తే విలన్. పేదరికంలో ఉన్న అమాయక యువతులకు అరబ్బు షేకులతో నిఖా పక్కా చేయడంలో దళారులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. షేకులు ఇచ్చే డబ్బుకు కక్కుర్తిపడే వీరు గుట్టుచప్పుడు కాకుండా తమ ఇళ్లల్లో పెళ్లిళ్లు జరిపిస్తూ పోలీసుల కంటపడకుండా జాగ్రత్తపడుతున్నారు. ఈ తతంగంలో ఖాజీలదీ సగభాగం ఉంటోంది. మరికొన్ని సందర్భాల్లో దళారుల సహకారంతో యువతులను గుర్తిస్తున్న షేకులు, ఉద్యోగాల ఎరవేసి వారి పేరుతో నకిలీ ధ్రువీకరణపత్రాలు సృష్టించి అరబ్బు దేశాలకు తరలిస్తున్నారు. అక్కడకు వెళ్లిన తరవాత వారు నరకం చూస్తున్నారు. కొన్నాళ్ల క్రితం శంషాబాద్‌లో పట్టుబడిన యువతుల విషయంలోనూ ఇదే జరిగింది. పేదరికంతో బాధపడుతున్న వీరికి ఉపాధి చూపిస్తానని మొఘల్‌పురకు చెందిన సురయాబేగం మధ్యవర్తిగా వ్యవహరించింది. ఇందుకు గాను రూ. 40 వేలు తీసుకుంది. ఫర్జానాకు ఒమన్‌లో ఉంటున్న అల్ జహేద్ అలీతో, జరీనాకు తమీజ్ తౌవుకుల్లాతో ముంబైలో వివాహం జరిగినట్లు తప్పుడు పత్రాలు సృష్టించారు. వీటి ఆధారంగా సౌదీకి తరలించేందుకు ప్రయత్నించి పట్టుబడ్డారు. ఇలా చిక్కుతున్న వారు చాలా తక్కువనే చెప్పాలి. వ్యవస్థల కళ్లుగప్పి విదేశాలకు 'అక్రమ రవాణా' అవుతున్న మైనర్లు, యువతులు ఎక్కువ సంఖ్యలోనే ఉంటున్నారని తెలుస్తోంది.

## అప్పట్లో ఓకే...

80వ దశకం నుంచి అరబ్బు షేకులతో నగర బాలికల వివాహాలు జరుగుతున్నాయి. అప్పట్లో ఇవి నిజాయితీతో కూడి ఉండేవి. 1990 తరవాత ఈ తీరు పూర్తిగా మారిపోయింది. కాంట్రాక్టు, తాత్కాలిక పెళ్లిళ్లు, బోగస్ పెళ్లిళ్ల ద్వారా మహిళలు, బాలికల అక్రమ రవాణా తెరపైకి వచ్చింది. ఈ వ్యాపారం ఉపందుకుంటున్న తరుణంలో 13 ఏళ్ల బాలిక అమీనాను ఓ వృద్ధ అరబ్బు షేకు పెళ్లి చేసుకుని తీసుకువెళుతుండగా ఎయిర్‌హోస్టెస్ గుర్తించడంతో విషయం రట్టుకావడం, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అమీనా ఉదంతం నేపథ్యంలో పోలీసులు కొన్ని చర్యలు తీసుకోవడంతో ఈ తరహా నిఖా దగాలు కొంత వరకు తగ్గుముఖం పట్టాయి. అయితే సరైన చట్టాలు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం, ఉన్న వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో పోలీసుల వైఫల్యం కారణంగా మళ్లీ ఊపందుకుంటున్నాయి.



## అప్రమత్తతే రక్ష

- ఇతర దేశస్తులతో పెళ్లిళ్లు జరిపించే సమయంలో ఖాజీలు, ఉద్యోగాల పేరుతో ఎరవేస్తున్నప్పుడు దళారులదే పూర్తి బాధ్యత కాకుండా తల్లిదండ్రులు స్థానిక పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా చేస్తే కనీసం అవతలి వ్యక్తి పూర్వాపరాలు కొంత వరకైనా బయటపడే అవకాశం ఉంది.
- అరబ్బులతో పెళ్లిళ్లు జరిపించే ముందు ఖాజీలు తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి అనుమతి తీసుకోవాలనే నిబంధన అనివార్యం.
- ఖాజీలు తప్పనిసరిగా వయస్సు ధ్రువీకరణపత్రాలను పరిశీలించాలి
- అమ్మాయిల అంగీకారానికీ తగిన ప్రాధాన్యం ఇవ్వాలి.
- యువతులు, బాలికలను ఇతర దేశాలకు పంపడానికి తయారు చేసిన పత్రాలను తల్లిదండ్రులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. అవసరమైతే న్యాయపరమైన సలహాలు తీసుకోవాలి.
- ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి వివాహం జరిగినట్లు, భర్త దగ్గరకు వెళ్తున్నట్లు పత్రాలు సృష్టిస్తే అనుమానించాల్సిందే.

## మా సోదరిని రక్షించండి

### అరబ్బు షేక్ బారినుంచి కాపాడాలని పోలీసులకు ఫిర్యాదు

బహదూర్‌పురా: అరబ్ షేక్ చెర నుంచి తనను రక్షించాలంటూ ఓ మహిళ తన కుటుంబ సభ్యులను కోరడంతో వారు బహదూర్‌పురా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రవికుమార్ కథనం మేరకు.. కిషన్‌బాగ్ ప్రాంతానికి చెందిన ఉమేరా బేగం (28), రేష్మా బేగం అక్కా, చెల్లెళ్లు. రెండు నెలల క్రితం ఉమేరా బేగం బండ్లగూడకు చెందిన బ్రోకర్ సయ్యద్ సయూద్ సహకారంతో సౌదీ వెళ్లింది. చిన్న కుటుంబమే అంటూ మాయమాటలు చెప్పిన ఏజెంట్ సయ్యద్ ఆమెను సౌదీకి పంపించాడు. అయితే అక్కడ యజమానులు విశ్రాంతి ఇవ్వకుండా పని చేయించుకుంటున్నారని, శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నారని, వారి బారి నుంచి కాపాడాలని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసింది. దీంతో ఆమె సోదరి రేష్మా బేగం బహదూర్‌పురా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జైళ్ల శాఖ ఇన్‌చార్జి డీఐజీగా సైదయ్య

చంచల్‌గూడ: తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ ఇన్‌చార్జి డీఐజీగా బచ్చు సైదయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. డీఐజీగా ఉన్న ఆకుల నరసింహ ఇటీవల ఐజీగా పదోన్నతి పొందటంతో ఆ స్థానానికి ఖాళీ ఏర్పడింది. దీంతో జైళ్ల శాఖ డీజీ వినయ్‌కుమార్‌సింగ్ చంచల్‌గూడ పురుషుల జైలు సూపరింటెండెంట్‌గా ఉన్న బచ్చు సైదయ్యను ఇన్‌చార్జి డీఐజీగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.



బచ్చు సైదయ్య

## హత్య కేసులో నిందితునికి జీవితఖైదు

### రూ.5వేల జరిమానా

రంగారెడ్డి జిల్లా కోర్టులు: ఓ వ్యక్తిని హత్య చేసిన నిందితుడికి జీవితఖైదుతో పాటు రూ.5000 జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా 4వ అదనపు డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జీ శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాల ప్రకారం నాచారం మల్లాపూర్‌కు చెందిన కృష్ణ, భాగ్యశ్రీ దంపతులు. గత కొంత కాలంగా భాగ్యశ్రీ రాజశేఖర్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న ఆమె భర్త కృష్ణ పంచాయితీ చేసినా ఆమె వైఖరిలో మార్పు రాలేదు. ఈ నేపథ్యంలో భాగ్యశ్రీ తన భర్త అడ్డుతొలగించుకునేందుకుగాను రాజశేఖర్‌తో కలిసి అతని హత్యకు పథకం వేసింది. 2015జూన్‌లో కృష్ణ గాజుల షాపులో ఉండగా రాజశేఖర్ అతడిపై కత్తితో దాడి చేసి హత్య చేశాడు. కృష్ణ సోదరుడు బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం శుక్రవారం పై విధంగా తీర్పు ఇచ్చింది.

## అనుమానం.. పెనుభూతం

### భర్త చేతిలో భార్య దారుణ హత్య



రాజేశ్వరి (ఫైల్)



నిందితుడు రాజు

బంజారాహిల్స్: భార్యపై అనుమానంతో ఓ వ్యక్తి ఆమెను హత్య చేసిన సంఘటన శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నా యి. విశాఖపట్నం, నక్కపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వరి(28), రాజు దంపతులు బతుకుదెరువు నిమిత్తం రెండు నెలల క్రితం నగరానికి వలసవచ్చి ఆరోగ్యనగర్‌లో ఉంటున్నారు. రాజేశ్వరి జూబ్లీహిల్స్ రోడ్ నెం. 36లోని 360 డిగ్రీస్ జిమ్‌లో హౌస్‌కీపింగ్ పని చేసేది. రాజు ఆవారాగా తిరిగేవాడు. వీరికి ఆకాష్(10), మహి(8) ఇద్దరు పిల్లలున్నారు. భార్యపై అనుమానం పెంచుకున్న రాజు తరచూ ఆమెతో గొడవపడేవాడు. ఇదే విషయమై శుక్రవారం కూడా గొడవ జరిగింది. మాటామాటా పెరగడంతో ఆమెను బెల్టుతో మెడకు చుట్టి బాత్ రూమ్‌లోకి లాక్కెళ్లి టవల్‌తో ఉరి బిగించి హత్య చేశాడు. అక్కడి నుంచి నేరుగా తనపిల్లలు చదువుతున్న నాట్కో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి వారిని తీసుకుని పరారయ్యాడు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

## గల్ఫ్‌లో ఉద్యోగాల పేరుతో మోసం

శ్రీనగర్‌కాలనీ: గల్ఫ్‌లో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన ఘటన శుక్రవారం పంజగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎఫ్.ఎం.గౌరి అనే వ్యక్తి సోమాజిగూడలో గల్ఫ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థను నిర్వహిస్తున్నాడు. నిరుద్యోగులకు గల్ఫ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి పాస్‌పోర్ట్‌తో పాటు రూ.30వేలు చొప్పున వసూలు చేశాడు. రోజులు గడుస్తున్నా వీసాలు రాకపోగా పాస్‌పోర్టులు తిరిగి వచ్చేయడంతో తాము మోసపోయామని గుర్తించిన బాధితులు పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కేటరింగ్ యూనిట్‌లపై ద.మ.రైల్వే స్పెషల్ డ్రైవ్

సాక్షి, సిటీబ్యూరో: రైళ్లు, రైల్వేస్టేషన్‌లలో ఆహారపదార్థాల నాణ్యత, అనధికార విక్రయాలపై దక్షిణమధ్య రైల్వే కొరడా ఝుళిపించింది. గత నెల 26 నుంచి ఈ నెల 16వ తేదీ వరకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 397 కేంద్రాలు, 119 ప్యాంట్రీ కార్లలో తనిఖీలు నిర్వహించినట్లు సీపీఆర్వో ఉమాశంకర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి రూ.16.5 లక్షల మేర జరిమానా విధించారు.

## వీడు మారడంతే..!

- కొకైన్ అమ్ముతూ మళ్లీ చిక్కిన గాడ్‌పవర్
- 20 గ్రాముల మాదకద్రవ్యం స్వాధీనం
- గత మార్చిలో ఓసారి అరెస్టు





సాక్షి, సిటీబ్యూరో: అతని పేరు యుగోచ్‌కువ్ గాడ్‌పవర్... నైజీరియాకు చెందిన ఇతను బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడు... సిటీలో మకాం వేసిన గాడ్‌పవర్ మాదకద్రవ్యాల దందా ప్రారంభించాడు... గత ఏడాది గోల్కొండ పోలీసులకు, ఈ ఏడాది మార్చిలో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లొచ్చాడు... అయినా తన వైఖరి మార్చుకోకుండా మళ్లీ 'విక్రయాలు' మొదలెట్టాడు. ఈ ఘరానా డ్రగ్ పెడ్లర్‌ను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నట్లు డీసీపీ లింబారెడ్డి తెలిపారు. నైజీరియాలోని ఐఎంఒ రాష్ట్రానికి చెందిన గాడ్‌పవర్ బిజినెస్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. అక్కడ కొన్ని రోజులు ఉన్న తర్వాత తన దేశానికే చెందిన కొందరు పరిచయస్తుల ద్వారా హైదరాబాద్‌కు వచ్చి బండ్లగూడలో నివసిస్తున్నాడు. తేలిగ్గా డబ్బు సంపాదించేందుకుగాను డ్రగ్ పెడ్లర్‌గా మారాడు. గోవా, ముంబై నుంచి మాదకద్రవ్యాలను గ్రాము రూ.2500 ఖరీదు చేసుకువచ్చి సిటీలోని వినియోగదారులకు గ్రాము రూ.6 వేల చొప్పున విక్రయించేవాడు. ఈ ఆరోపణలపై గత ఏడాది గోల్కొండ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. బెయిల్‌పై వచ్చిన గాడ్‌పవర్ కెన్యాకు చెందిన బెర్నార్డ్, డేవిస్ చార్లెస్ రిచర్డ్‌లతో కలిసి మళ్లీ 'వ్యాపారం' మొదలెట్టాడు. దీనిపై సమాచారం అందుకున్న వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మార్చి 23న బంజారాహిల్స్‌లోని ఓ హోటల్ వద్ద అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులోనూ బెయిల్ పొంది జైలు నుంచి వచ్చిన గాడ్‌పవర్ తన పంథా మార్చుకోకుండా కొనసాగిస్తున్నాడు. తమ వ్యవహారాలు వెలుగులోకి రాకుండా వినియోగదారులు, సరఫరాదారుల మధ్య ఓ చైన్ సిస్టమ్ ఏర్పాటు చేశాడు. గోవా, ముంబై నుంచి కొకైన్ తీసుకువచ్చి అమ్ముతున్నాడు. దీనిపై సమాచారం అందడంతో నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం సెవెన్ టూంబ్స్ ప్రాంతంలో వలపన్ని గాడ్‌పవర్‌ను పట్టుకున్నారు. ఇతడి నుంచి 20 గ్రాముల కొకైన్, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసును గోల్కొండ పోలీసులకు అప్పగించారు.

## పార్సిల్.. పరేషాన్

- మత్తుపదార్థాల పార్సిల్‌గా అనుమానం..
- విప్పి చూస్తే పెన్‌డ్రైవ్



పార్శిల్‌ను పరిశీలిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

కుత్బుల్లాపూర్: మత్తు పదార్థాల పార్శిల్ వచ్చిందన్న సమాచారం అందడంతో ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం పోస్టాఫీస్‌లో హడావుడి చేశారు.. తీరా పార్శిల్ విప్పి చూడగా పెన్‌డ్రైవ్ ఉండడంతో అవాక్కయ్యారు.. వివరాల్లోకి వెళితే.. జశ్వంత్ అనే వ్యక్తికి షాపూర్‌నగర్ పోస్టాఫీస్ ద్వారా నెదర్లాండ్స్ నుంచి ఇంటర్నేషనల్ పార్శిల్ వచ్చింది. దీనిపై సమాచారం అందడంతో మత్తు పదార్థాల పార్శిల్‌గా భావించిన కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సీఐ వెంకటేశం, ఎస్సై సంజీవరెడ్డి శుక్రవారం సిబ్బందితో పోస్టాఫీస్‌కు వెళ్లి పార్శిల్‌ను తెరిపించారు. అందులో 2 టీబీ పెన్ డ్రైవ్ ఉండడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

## వరుణ్ మోటార్స్ మేనేజర్‌పై చర్య తీసుకోవాలి

**బహదూర్‌పురా:** దొంగ వాహనాలను విక్రయిస్తున్న వనస్థలిపురంలోని వరుణ్ మోటర్స్ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని జమాతుల్ ఖురేషి ప్రతినిధి మహ్మద్ ఫరీద్ అన్నారు. సాలార్‌జంగ్ మ్యూజియంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... వనస్థలిపురం వరుణ్ మోటార్స్ నుంచి మారుతి అల్టో కారును రూ.2.80 లక్షలకు కొనుగోలు చేశానన్నారు. కొన్ని నెలలకే అది చోరీ వాహనమని మలక్‌పేట్ పోలీసులు తనపై కేసు నమోదు చేశారన్నారు. దీనిపై వరుణ్ మోటార్స్ నిర్వాహకులను నిలదీయగా డబ్బులు ఇస్తామంటూ మభ్యపెట్టారని ఆరోపించారు. మరో రూ. 2 లక్షలు చెల్లించి అక్కడే మరో వాహనాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను రెండు రోజుల్లో ఇస్తామన్న మేనేజర్లు అశోక్, శ్రీధర్‌లు ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఇటీవల ప్రమాదానికి గురైన వాహనానికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకునేందుకు వారు సహకరించడం లేదన్నారు. దొంగ వాహనాలను విక్రయిస్తూ వాహనాల పత్రాలను అందజేయకుండా వేధిస్తున్న వరుణ్ మోటర్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## గంజాయి విక్రయిస్తున్న మహిళ అరెస్టు



**బాలానగర్:** గంజాయి విక్రయిస్తున్న ఓ మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బాలానగర్ ఎక్సైజ్ సీఐ జీవన్‌కిరణ్ తెలిపారు. ఫతేనగర్ డివిజన్‌కు లాల్‌బహదూర్ శాస్త్రి నగర్‌కు చెందిన షేక్ జతిన్‌బీ (57) తన ఇంటి వద్ద గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం రావటంతో దాడులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా 1.1కేజి గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితురాలిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## కొడుకు జబ్బు పడ్డాడని.. ఆటోడ్రైవర్ ఆత్మహత్య

**హయత్‌నగర్:** తన కుమారుడు అనారోగ్యంతో బాధపడుతుండటంతో మనస్థాపం చెందిన ఓ ఆటో డ్రైవర్ నిప్పంటించుకు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం రాత్రి హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. చౌటుప్పల్‌కు చెందిన వలమదాస్ సత్తయ్య(47)నగరంలో ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా అతని చిన్న కుమారుడు అనారోగ్యంతో బాధపడుతుండటంతో, అతని ఆసుపత్రి ఖర్చుల కోసం సత్తయ్య అప్పుల పాలయ్యాడు. గత కొద్ది రోజులుగా మనస్థాపంతో బాధపడుతున్న అతను గురువారం రాత్రి స్థానిక వర్ద్ ఆండ్ డీడ్ సమీపంలోని బస్టాండ్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సమష్టిగా విజయవంతం చేద్దాం




**బహదూర్‌పురా:** గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి అన్నారు. సాలార్‌జంగ్ మ్యూజియంలో శుక్రవారం గణేష్ ఉత్సవ సమితి, మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా కులమతాలకతీతంగా అన్ని పండుగలను పాత బస్తీ ప్రజలు శాంతియుతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ ఏడాది కూడా గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం శాంతియుతంగా జరిగేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. ఉత్సవాల కోసం 25 వేల మంది పోలీసులను బందోబస్తుకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఉత్సవాల నిర్వహణకు జీహెచ్ఎంసీ రూ.3 కోట్లు మంజూరు చేసిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి అభివృద్ధి పనులను చేపడుతామన్నారు. రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. గణేష్ మండపాల వద్ద ప్రత్యేకంగా మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ప్రమోద్ కుమార్, గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు నర్సింహా కురియ, పాత బస్తీ ఇన్‌చార్జి మహేందర్, తెలంగాణ విద్యుత్ శాఖ చీఫ్ మేనేజర్ విద్యాసాగర్, జలమండలి డైరెక్టర్ కృష్ణ, దక్షిణ మండలం డీసీపీ సత్యనారాయణ, అదనపు డీసీపీ బాబురావు, ఆర్డీఓ చంద్రకళ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### బక్రీద్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని నగర పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహ్మద్ సలీం అన్నారు. బక్రీద్ సందర్భంగా సాలార్‌జంగ్ మ్యూజియంలో జమాతుల్ ఖురేషితో పాటు సున్నీ ముస్లింలతో సమావేశం నిర్వహించారు. వ్యర్థాలను సూచించిన, కేటాయించిన ప్రాంతాల్లోనే వేయాలన్నారు. వివిధ విభాగాల అధికారులతో కో–ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. గణేష్, బక్రీద్ పండుగలు ఒకేసారి వస్తుండటంతో పరస్పరం సహకరించుకుంటూ పండుగలను ఘనంగా నిర్వహించుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ మహ్మద్ సలీం మాట్లాడుతూ... రాష్ట్రంలో హైదరాబాద్ పోలీసులు అత్యున్నత సేవలు అందిస్తున్నారన్నారు.

## 'సమన్వయం'తో వినాయక చవితి ఉత్సవాలు

**సాక్షి, సిటీబ్యూరో:** వినాయక చవితి ఉత్సవాలను సమన్వయంతో సజావుగా నిర్వహించాలని సైబరాబాద్, రాచకొండ పోలీసులు అన్ని ప్రభుత్వ విభాగ అధికారులను కోరారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్, అల్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ...సైబరాబాద్‌లో 2,500 మంది పోలీసులను బందోబస్తుకు నియమించామన్నారు. దాదాపు ఏడు వేల వరకు విగ్రహాలు ప్రతిష్టించే అవకాశముందన్నారు. ఉత్సవాల సమయంలో ఎవరైనా పోలీసులు దురుసుగా వ్యవహరిస్తే తనకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి నిమజ్జన ప్రాంతం వద్ద ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేయాలని రాచకొండ సీపీ మహేష్ భగవత్ అన్నారు.

నిమజ్జన స్థలంలో వాచ్ టవర్ నిర్మిస్తామని, 24 గంటల పాటు పోలీసు నిఘా ఉంటుందన్నారు. రాచకొండలో పరిధిలో 3,000 మంది పోలీసులు భద్రత విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల వద్ద క్రేన్‌లను ఏర్పాటుచేయాలని జీహెచ్ఎంసీ ఈస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ గంగాధర్ రెడ్డిని కోరారు. గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఉత్సవ కమిటీ సభ్యుడు బద్దం బాల్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో రాచకొండ జాయింట్ కమిషనర్ తరుణ్ జోషి, మాదాపూర్ డీసీపీ విశ్వప్రసాద్, సైబరాబాద్, రాచకొండ ట్రాఫిక్ డీసీపీలు ఏఆర్ శ్రీనివాస్, రమేశ్ నాయుడు, అన్ని జోన్ల డీసీపీలు, ఏసీపీలు, భువనగిరి జాయింట్ కలెక్టర్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగల అరెస్టు

4.5 తులాల బంగారం స్వాధీనం


శంకర్‌సింగ్, శ్రీనివాస్

**సికింద్రాబాద్:** రైలు ప్రయాణికుల నుంచి బంగారు ఆభరణాలు చోరీ చేస్తున్న ఇద్దరు దొంగలను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. జీఆర్‌పీ ఎస్ఐ ప్రమోద్‌కుమార్ కథనం ప్రకారం...ఈనెల 3న మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లో నగరానికి వస్తున్న విజయవాడకు చెందిన ప్రసాద్ అనే వ్యక్తికి చెందిన విలువైన వస్తువులు చోరీకి గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జీఆర్‌పీ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ పుటేజీల ఆధారంగా మిర్యాలగూడకు చెందిన శంకర్‌సింగ్,, వరంగల్ జిల్లా బచ్చన్నపేట్‌కు చెందిన శ్రీనివాస్‌ను నిందితులుగా గుర్తించారు. శనివారం వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి 4.5 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## బాలిక కిడ్నాప్..లైంగికదాడి

- ట్యూషన్ టీచర్ నిర్వాకం
- నిందితుడి అరెస్టు

**అమీర్‌పేట:** ఇంటర్మీడియేట్ విద్యార్థినిని ఓ ట్యూషన్ మాస్టర్ కిడ్నాప్ చేసి బలవంతంగా పెళ్లి చేసుకున్న సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ వహీదుద్దీన్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బీకేగూడకు చెందిన బాలిక ఎస్ఆర్‌నగర్ నారాయణ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. ఆమె గత కొన్నేళ్లుగా ఎస్ఆర్‌నగర్‌లో ఉంటున్న భవాని శంకర్ అనే వ్యక్తి వద్దకు ట్యూషన్‌కు వెళ్లేది. గురువారం ఉదయం కళాశాల వద్దకు వచ్చిన శంకర్ ఆమెను తీసుకెళ్లి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు సెల్ ఫోన్ టవర్ ఆధారంగా శుక్రవారం నిందితుడి అరెస్టు చేసి బాలికకు విముక్తి కల్పించారు. నిందితుడిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘరానా మోసగాడి అరెస్ట్..

**జవహర్‌నగర్:** నమ్మి ఉద్యోగమిస్తే వారి ఆస్తులకే ఎసరు పెట్టిన ఓ ఘరానా మోసగాడిని జవహర్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ ఉమామహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం..జమిస్తాన్‌పూర్‌కు చెందిన పసుమూర్తి వేణుమాదవ్ కుటుంబం అమెరికాలో ఉంటోంది. వీరి సాఫ్ట్‌వేర్ కంపెనీలో శాంతన్‌కుమార్ పని చేస్తున్నాడు. గత కొన్నేళ్లుగా నమ్మకంగా పనిచేస్తున్న శాంతన్‌కుమార్‌కు కంపెనీతో పాటు యాప్రాల్‌లోని తులసిగార్డెన్‌లో ఉన్న రెండు విల్లాలపై కన్ను పడింది. వేణుమాధవ్‌తో పాటు వారి కుటుంబ సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేసి అక్రమంగా రిజిస్టేషన్ చేసుకున్నాడు. అదే కంపెనీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న మొప్పల్ నాగరాజుకు అమ్మినట్లు నకిలీ ధృవపత్రాలు సృష్టించాడు. ఎల్ఐసీలో హౌసింగ్ లోన్ తీసుకున్నాడు. వేణుమాదవ్ కుమార్తె లలిత 2015లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేపట్టి శాంతన్‌కుమార్ వద్ద ఉన్నవి ఫోర్జరీ డాక్యుమెంట్లుగా ధృవీకరించారు. శుక్రవారం శాంతన్‌కుమార్, నాగరాజు, వినయ్‌కుమార్‌లను శుక్రవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

## గొలుసు చోరీ

**సాక్షి,సిటీబ్యూరో:** ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడి మెడలో గొలుసు చోరీ అయిన సంఘటన గురువారం కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. గచ్చిబౌలిలో ఉండే చెన్ను పెద్దిరాజు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కోఠి నుంచి దిల్‌సుఖ్‌నగర్‌కు ఆర్టీసీ బస్సులో బయలుదేరాడు. ఈ సమయంలో బస్సులో ప్రయాణీకుల రద్దీ అధికంగా ఉండడంతో నిల్చున్నాడు. బస్సు ఉమెన్స్ కాలేజీ నుంచి చాదర్‌ఘాట్ మధ్యకు రాగానే గుర్తుతెలియని వ్యక్తి తన మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసు చోరీ చేశాడని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీని విలువ రూ.70 వేలు ఉంటుందని తెలిపారు.

## 'పేదల క్షేమం కోరేవారు అధికారంలోకి రావాలి'


మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

**సాక్షి, సిటీబ్యూరో:** సమాజం పూర్తిగా అవినీతిమయమైందని, పేదల క్షేమం కోరేవారు అధికారంలోకి రావాలని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీఎస్ఎఫ్ విద్యార్థి మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనాభాలో రెండు, మూడు శాతం ఉన్న కులాల వారు 40 మంది ఎమ్మెల్యేలుగా ఉన్నారన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న కులాల వారు ఎంతమంది ఎమ్మెల్యేలుగా ఉన్నారో విద్యార్థులు, యువకులు గ్రహించాలన్నారు. అధికారంలో ఉన్న అగ్రకులాల వారు విద్యకు బడ్జెట్‌లో తక్కువ కేటాయిస్తున్నారని వాపోయారు. సమాజాన్ని ఉద్ధరించిన వీరబ్రహ్మం లాంటి గొప్పవాళ్లంతా బీసీ వర్గానికి చెందినవారే అన్నారు.తాడూరి శ్రీనివాస్, బీసీఎశ్రీనివాస్ యాదవ్, గిరిబాబు, పి.పుల్లారావు, వి.రమేష్ గౌడ్, రామలింగం, డేగ కుమార్ పాల్గొన్నారు.

## అడ్డాకూలీ దారుణ హత్య


వీరయ్య మృతదేహం

**మారేడుపల్లి :** ఓ అడ్డాకూలీ దారుణ హత్యకు గురైన సంఘటన మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ అప్పలనాయుడు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వీరయ్య (35) అనే వ్యక్తి గణేష్ దేవాలయం పరిసర ప్రాంతాల్లో ఉంటూ రోజువారీ కూలీగా పని చేసేవాడు. శుక్రవారం మధ్యాహ్నం ఆలయం వెనుక అతడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతుడి ఒంటిపై కత్తి గాయాలు ఉండడంతో హత్యకు గురైనట్లుగా భావిస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపీ వైద్య ఆరోగ్య శాఖపై హెచ్చార్సీకి ఫిర్యాదు

**నాంపల్లి:** వైద్యుల నిర్లక్ష్యంగా కారణంగా గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, యానాది కాలనీలో ప్రభుత్వం నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్‌లో వ్యాక్సిన్ వికటించి చెంచులక్ష్మీ అనే బాలిక మృతి చెందిందని, ఇందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల సంఘం గౌరవాధ్యక్షులు అచ్యుతరావు శుక్రవారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన కమిషన్ అక్టోబరు 19లోగా నివేదిక అందజేయాలని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది.

## 'మిస్టర్ ఆసియా'కు సిటీవాసి



సాక్షి, సిటీబ్యూరో: నగరానికి చెందిన బాడీ బిల్డర్ ఎ.కె.రారి 'మిస్టర్ ఏసియా' బాడీబిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని స్టీల్ జిమ్‌లో ఆయన ఆ వివరాలను వెల్లడించారు. ఈనెల 20 నుంచి 25 వరకూ సౌత్ కొరియాలో జరిగే పోటీల్లో భారత్ తరపున తాను ప్రాతినిధ్యం వహిస్తానన్నారు. గతంలో పలు మార్లు మిస్టర్ ఇండియా టైటిల్‌ను గెలుచుకున్న ఆత్మవిశ్వాసంతో ఈ పోటీల్లో కూడా టైటిల్ సాధిస్తాననే నమ్మకం ఉందన్నారు. ట్రైనర్ అయిన తనకు స్టీల్ జిమ్ యజమాని కునాల్ గిర్ సహకారం అందిస్తున్నారన్నారు.



## ఫ్యాషన్ డాల్స్

ఫిలింనగర్‌లో ఏర్పాటు చేసిన టోని అండ్ గై సెలూన్‌ను శుక్రవారం యువ నటుడు ఆది పినిశెట్టి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తనకు చాలా బద్ధకమని, క్యాజువల్ డ్రెస్సింగ్‌కే తప్ప ప్రత్యేకంగా స్టైల్‌ను ఫాలో అవనన్నారు. అయితే షూటింగ్ సమయంలో అవసరానికి అనుగుణంగా డ్రెస్ చేసుకుంటానన్నారు. సౌందర్య పోషణ పట్ల అవగాహన పెంచడానికి టోని అండ్ గై వంటి సెలూన్లు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మోడళ్లు, సెలూన్ నిర్వాహకులు అషిత, సాయినాథ్ పాల్గొన్నారు. – సాక్షి, సిటీబ్యూరో



## హెల్త్ is వెల్త్..



మాదాపూర్: ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు అరగంట సేపు వ్యాయమం చేయాలని సినీ నటుడు అక్కినేని నాగార్జున అన్నారు. మాదాపూర్‌లోని ఫోనిక్స్ గ్రూప్‌తో ఒప్పందం చేసుకున్న కాల్ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం ఆయన సతీమణి అమలతో కలిసి ప్రారంభించారు. నాగార్జున మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏ పనినైనా చేయగలమన్నారు. కాల్ హెల్త్ సీఈవో హరి థలపల్లి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ సేవలను పూర్తి స్థాయిలో ఉద్యోగులకు అందించనుందన్నారు. కార్యక్రమంలో ఫోనిక్స్ గ్రూప్ చైర్మన్ సురేష్, సెజ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సింగర్స్..




సిటీ సంగీత ప్రియులకు నేడు కమ్మని పాటల విందు అందిస్తోంది రేడియో సిటీ. 'సూపర్ సింగర్' సీజన్–9కు నగరవ్యాప్తంగా పోటీలు పెట్టింది. దీనికి వివిధ కాలేజీలు, కంపెనీల నుంచి 25 వేల మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. అయితే ఆరుగురు మాత్రం తమ గొంతు గానంతో అలరించి గ్రాండ్ ఫినాలేకి ఎంపికయ్యారు. వారే శమంత్, రంజిత్, సంజన భరద్వాజ్, లక్ష్మీ గాయత్రి, గౌరీప్రియ, సుమన్. శనివారం వీరు మాదాపూర్ ఇనార్బిట్ మాల్‌లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. కమ్మని గొంతుతో శ్రోతలను అలరించనున్నారు. న్యాయ నిర్ణేతలుగా తాప్సి, ప్రగ్యా జైస్వాల్, సినీ డైరెక్టర్లు బోయపాటి శ్రీను, తేజ,తో పాటు మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్, శక్తి కాంత్ కార్తీక్, రఘు కుంచె.. ఇలా ఎంతో మంది సెలబ్రిటీలు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా గ్రాండ్ ఫినాలే విజేతలు 'సాక్షి'తో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

– సాక్షి, సిటీబ్యూరో

### టాప్ సింగర్.. శమంత్..



నాపేరు శమంత్. బీటెక్ సెకండియర్ చదువుతున్నా. నాకు చిన్నప్పటి నుంచి సినిమా పాటలు పాడడం హాబీ. స్కూల్, కాలేజెస్‌లో జరిగే ప్రోగ్రామ్స్‌లో నేను కచ్చితంగా ఉండేవాడిని. మా తాతగారు కూడా సింగరే. ప్లేబ్యాక్ సింగర్ కావాలన్నది నా లక్ష్యం. మా అన్నయ్య ఈ ఆడిషన్స్ గురించి చెప్పాడు. నాలాంటి వారు ఈ పోటీకి వివిధ కాలేజీల నుంచి 20 వేల మందికి పైగా వచ్చారు. లక్కీగా నేను సెలెక్టయ్యా. ఫైనల్స్‌లో నన్ను నేను ప్రూవ్ చేసుకుంటాననే నమ్మకం ఉంది. డ్యూయెట్, ఫాస్ట్ బీట్, మెలోడీ.. ఇలా డిఫరెంట్ జోనర్స్ ఇస్తున్నారు. అన్నిటినీ ప్రాక్టీస్ చేస్తున్నా. ఫైనల్స్‌లో గెలిస్తే వచ్చే లక్ష ప్రైజ్ మనీతో మా నాన్నకి ఐఫోన్ లేటెస్ట్ వెర్షన్ కొంటా. సినిమాలో పాడాలని ఉంది. అంతేకాదు.. ఆల్బమ్స్ కూడా చేయాలన్నది నా ఆశయం.

### వైల్డ్‌కార్డ్ ఎంట్రీ.. గౌరీప్రియ..



నేను బేగంపేట్ సెయింట్ ఫ్రాన్సిస్‌లో చదువుతున్నా. మేము పద్మారావునగర్‌లో ఉంటాం. నాన్న రైల్వే కాంట్రాక్టర్. అమ్మ హౌస్‌వైఫ్. చిన్నప్పటి నుంచి సింగింగ్ అంటే చాల ఇష్టం. టీవీలో వచ్చే ప్రతి బీట్‌కి తగ్గట్టు పాడేదాన్నట. అందుకని మా అమ్మ నన్ను మ్యూజిక్ క్లాసెస్‌కి పంపించింది. ఎనిమిదేళ్ల వయసు నుంచి సంగీతం నేర్చుకుంటున్నా. ఈ పోటీలకు వైల్డ్‌కార్డ్ ఎంట్రీ ద్వారా ఎంపికయ్యా. ఫైనల్స్ కోసం చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది. విజేతకు సినిమాలో పాడే అవకాశం ఉంటుంది. ఆ ఛాన్స్ నాకు వస్తే నా కల నెరవేరినట్టే.

### సరదాగా వచ్చి.. రంజిత్..



నా పేరు రంజిత్.. పఠాన్‌చెరు నుంచి వచ్చాను. రీసెంట్‌గా బీటెక్ పూర్తి చేశా. మానాన్న ఎల్ఐసీ ఏజెంట్, అమ్మ గృహిణి. చిన్నప్పటి నుంచి సినిమా పాటలు అంటే పిచ్చి. బయట ఈవెంట్స్, వెడ్డింగ్ ఈవెంట్స్‌లో పాడుతూ ఉండేవాడిని. ఎనిమిది నెలలుగా కర్నాటిక్ సంగీతం నేర్చుకుంటున్నా. మా స్నేహితుడొకడు నాకు కాల్ చేసి ఈ కాంపిటీషన్ గురించి చెప్పాడు. సరదాగా పాల్గొన్నా. వేలల్లో నుంచి నేను ఎంపిక కావడం చాలా హ్యాపీగా ఉంది. నన్ను నేను నిరూపించుకునేందుకు ఇదో మంచి అవకాశం. ఇక్కడ అందరం చాలా బాగా ప్రాక్టీస్ చేస్తున్నాం. ఫైనల్స్‌లో చూడాలి గెలుపు ఎవరిని వరిస్తుందో.

### ఫైనల్స్‌పై హోప్స్.. సంజన



నాపేరు సంజన భరద్వాజ్. బీబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నా. సఫిల్‌గూడలో ఉంటాం. చిన్నప్పటి నుంచి మ్యూజిక్ నేర్చుకోవాలని ఉన్నా కుదరలేదు. చదువు పైనే దృష్టిపెట్టాను. ఫేస్‌బుక్, వాట్సప్ గ్రూప్‌లో మెసేజ్ చూసి ఆడిషన్స్‌కి వెళ్లా. నేను అన్ని రకాల పాటలు పాడగలిగే మంచి సింగర్‌గా స్థిరపడాలని ఉంది. అదే నా ఆశయం కూడా. ఫైనల్స్ మీద చాలా హోప్స్ ఉన్నాయి. ఎంతో మంది సెలబ్రిటీలు, సింగర్స్, మ్యూజిక్ డైరెక్టర్స్, వేల మంది ప్రేక్షకుల ఎదురుగా పాడేందుకు రెడీగా ఉన్నా.

### అనుకోకుండా వచ్చా.. సుమన్..



నేను శంషాబాద్ నుంచి వచ్చాను. బీటెక్ తర్డ్ ఇయర్ చదువుతున్నా. మా అమ్మ,నాన్న వ్యవసాయం చేస్తారు. నేను వారి కష్టాన్ని చూస్తూనే పెరిగాను. స్కూల్ ఈవెంట్స్‌లో పాడినప్పుడు అందరూ మెచ్చుకునేవారు. బట్ స్టడీస్ మాత్రమే కంటిన్యూ చేస్తూ అప్పుడప్పుడు పాడుతుండేవాడిని. ఇప్పుడు నాలుగు నెలల నుంచి మ్యూజిక్ నేర్చుకుంటున్నా. ఈ పోటీలకు అనుకోకుండా వచ్చా.. ఫైనల్స్‌కి ఎంపికయ్యా.. ఇంతవరకు నాలో మంచి టాలెంట్ ఉందని నాక్కూడా తెలిదు. ఫైనల్స్‌లో గెలిస్తే ఆ డబ్బును మా అమ్మకి ఇస్తా.



ఫైనల్ కిరీటం ఎవరిదో..

రేడియో సిటీ సూపర్ సింగర్ గ్రాండ్ ఫినాలే విజేతలు గౌరీప్రియ, రంజిత్, శమంత్, సుమన్, సంజన భరద్వాజ్

### సాఫ్ట్‌వేర్ టు సింగర్ లక్ష్మీ గాయత్రి..



మేం కవాడిగూడలో ఉంటూ డెలాయిట్‌లో పనిచేస్తున్నా. క్యాబ్‌లో ఆఫీస్‌కి వెళ్తూ అనుకోకుండా రేడియో సిటీ ఎఫ్ఎమ్ సూపర్ సింగర్ అనౌన్స్‌మెంట్ విన్నా. ఆడిషన్స్‌కి అటెండ్ అయ్యాను. నాలాగా ఎంతో మందిని అక్కడ చూసి కాస్త కంగారు పడ్డా. చివరికి ఇలా ఫైనల్స్ వరకు వచ్చా. మా పేరెంట్స్, ఆఫీస్ ఫ్రెండ్స్ అందరూ ఎంతో సపోర్ట్ ఇస్తున్నారు. ఇప్పుడు ఫైనల్స్ పోటీదారులమంతా ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ నేర్చుకుంటున్నాం. ఇప్పటి వరకు చాలా స్టేజ్‌షోస్ కూడా చేసాను. బట్ సూపర్ సింగర్ చాలా స్పెషల్.

60 ఇయర్స్ ఇండస్ట్రీ

# ఆదర్శ డ్రెస్ ప్యాలెస్



సాక్షి, సిటీబ్యూరో: నాట్యం.. నాటకం వంటి సాంస్కృతిక ప్రదర్శ అద్భుతంగా పండాలంటే సరైన డస్సులు.. మేకప్ సామగ్రి ఉండాల్సిందే. ఇలాంటి సామగ్రి లేనందుకే తనకిష్టమైన నాటకం ఆగిపోయిందని భావించిన ఓ వ్యక్తి ఆహార్యానికి సంబంధించిన షాపునే తెరిచాడు. అదిప్పుడు అంతర్జాతీయ కీర్తిని అందుకుంది. ఆ వ్యక్తి తిరుమల శేషాచార్యులు.. షాపు పేరు 'ఆదర్శ డ్రెస్ ప్యాలెస్'. ఇది కాచిగూడలో ఉన్న ఈ ప్యాలెస్‌కు పెద్ద చరిత్రే ఉంది. 1954లో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం శేషాచార్యుల తనయుడు టి.ఎస్. శ్రీనివాస్ నిర్వహిస్తున్నారు. తండ్రి జ్ఞాపకంగా కొనసాగిస్తున్న ఈ సంస్థ గురించి ఆయన ఎన్నో విషయాలు వెల్లడించారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

లెక్చరర్‌గా పనిచేసే తిరుమల శేషాచార్యులకు నాటకాలంటే ప్రాణం. ఓసారి వికారాబాద్‌లో 'శ్రీకృష్ణ తులాభారం' నాటకం వేస్తున్నారని తెలిసి వెళ్లారు. అయితే భారీ వర్షం వల్ల నాటకానికి అవసరమైన వస్త్రాలు, ఇతర మేకప్ సామగ్రి రాలేదని నాటక ప్రదర్శన నిలిపివేసినట్టు తెలిసింది. దీంతో ఆయన ఈ సమస్యకు పరిష్కారం చూపాలని మద్రాసు వెళ్లి కొన్ని రకాల నాటకాలకు అవసరమయ్యే వస్త్రాలను అలంకరణ సామగ్రిని సిటీకి తీసుకొచ్చారు. కాచిగూడలో అప్పటికే స్థాపించిన ఆదర్శ నాట్య కళాపరిషత్‌కు అనుబంధంగా 1954లో 'ఆదర్శ డ్రెస్ ప్యాలెస్'ను ప్రారంభించారు. అప్పటి నుంచి హైదరాబాద్ సహా తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ నాటకాలు చేసినా వస్త్రాలు మాత్రం ఇక్కడి నుంచే వెళ్లేవి.

### మహాభారతం నుంచి మొదలు..

నిజాం హయాంలో తెలుగు నాటకాలకు ప్రోత్సాహం చాలా తక్కువ. అప్పట్లో ఇక్కడ నాటకాలు వేయాలంటే వస్త్రాల కోసం గుంటూరు కానీ, తమిళనాడు కానీ వెళ్లాల్సి వచ్చేది. నాన్న నాటకాలపై ప్రేమతో దీనిని స్థాపించారు. మొదట్లో మహాభారతానికి సంబంధించిన నాటకాలకు కావలసిన వస్త్రాలు, ఆభరణాలు, మేకప్ కిట్‌లు పెట్టారు. ఆపై దేశంలోని అన్ని శాస్త్రీయ నృత్యాలకు వస్త్ర, అలంకరణ సామగ్రిని అందుబాటులోకి తెచ్చారు. ఆయన 2005లో కన్నుమూసే వరకు నడిపించారు. దుబాయ్‌లో జిల్లెట్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేసే నేను ఇప్పుడు నిర్వహణ బాధ్యతలు తీసుకున్నా.



ఆదర్శ డ్రెస్ ప్యాలెస్ యజమాని శ్రీనివాస్

### ఆన్‌లైన్‌లో ఆర్డర్...

ప్రస్తుతం ఆదర్శ డ్రస్ ప్యాలెస్‌కి వచ్చే ఆర్డర్లలో చాలా వరకు విదేశాల నుంచి పక్కల రాష్ట్రాల నుంచి వస్తున్నాయి. ఈ మధ్య అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, స్వీడన్, న్యూజిలాండ్, క్వీన్స్‌లాండ్ నుంచి విపరీతంగా ఆర్డర్స్ వస్తున్నాయి. మార్కెంటింగ్ నైపుణ్యం లేకుంటే ఎంతటి సంస్థయినా మూతపడాల్సిందే. అందుకే నేను ఆన్‌లైన్‌ని నమ్ముకున్నాను. www.adarshadresspalace.com లో మా ప్యాలెస్ సమాచారం అంతా ఉంటుంది. ఇరవై ఏళ్ల కిందట శేషాచార్యుల హయాంలో ఈ ప్యాలెస్‌కి కాంతారావు, మంజుభార్గవి వంటి స్టార్లు వచ్చి స్వయంగా వస్త్రాలను, మేకప్ సామగ్రిని ఎంపిక చేసుకునేవారు. ఇటీవల గవర్నర్ నరసింహన్ తన మనుమరాళ్ల కోసం ఇక్కడ డ్రెస్ కొన్నారు. భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ, మోహినీయాట్టం, కథక్.. ఏ నాట్య ప్రక్రియకైనా కావాల్సినవి ఇక్కడ ఉంటాయి. కొత్తగా ఏమన్నా అవసరముంటే ఆర్డర్ ఇచ్చిన 24 గంటల్లో తయారు చేసి ఇస్తాం.

### నచ్చిన డ్రెస్‌లు దొరుకుతాయి




నగరంలో నృత్య డ్రెస్‌లు, అభరణాల దుకాణాలు చాలా ఉన్నా.. అక్కడ మాత్రం ప్రత్యేకంగా ఉంటాయి. ఏది కావాలన్నా సిద్ధం చేస్తారు. ఈ సౌకర్యం సిటీలో ఎక్కడా లేదు. అమెరికాలోని చాలా మందిమి ఇదే షాప్‌లో కొనుగోలు చేస్తాం. భరతనాట్యం నృత్య సమగ్రి కోసం వచ్చా. – గోపరాజు భాను, మేరీల్యాండ్, యూఎస్ఏ

### ఏ టూ జెడ్ ఇక్కడే..



నాలుగేళ్ల నుంచి నృత్యం నేర్చుకొంటున్నా. మా గ్రూప్‌కు కావాల్సిన డ్రెస్‌లు కోసం ఇక్కడికి వచ్చా. నృత్యానికి సంబంధించిన డ్రెస్సులు, జ్యూయలరీ అన్నీ ఆదర్శలో దొరుకుతాయి. రేట్లు కూడా సరళతరమే. – రాధ, జర్మన్ టౌన్, అమెరికా

## ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



## నాన్నా చెప్పవా?

### శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

## గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

root
hike
nail
lizard
donkey
crayon
chicken
cracker



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| k | r | l | i | z | a | r | d | z |
| r | n | e | k | c | i | h | c | g |
| e | d | q | a | h | i | z | z | n |
| k | a | x | e | s | z | k | d | o |
| c | x | m | e | c | t | n | o | y |
| a | s | s | k | a | o | a | n | a |
| r | r | u | i | n | o | i | k | r |
| c | e | w | h | w | r | l | e | c |
| k | f | o | r | x | q | u | y | d |

## దారి చూపండి


క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

## అంకెలు కలపండి.. రంగులు వేయండి



## మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా




ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

## కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



# వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

కుత్బుల్లాపూర్: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెంబడి శ్రీనివాసరెడ్డి కొంపల్లిలోని వృద్ధాశ్రమంలో శుక్రవారం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. తెలంగాణాలో పార్టీని బలోపేతం చేస్తామని, త్వరలోనే పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో పర్యటిస్తారని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో దుండిగల్–గండిమైసమ్మ మండల పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డిగారి బాల్‌రెడ్డి, గాజులరామారం డివిజన్ అధ్యక్షుడు వీర్ శెట్టి, ప్రధాన కార్యదర్శి రాజు, కొంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణ, మహేందర్‌రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బల్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బెంబడి శ్రీనివాస్‌రెడ్డి





## ప్రభుత్వ భూములు అమ్మితే పీడీ యాక్ట్: కలెక్టర్

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ భూములను అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి హెచ్చరించారు. జిల్లాలోని ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. రెవెన్యూ. అధికారులను దూషించినా, దాడికి పాల్పడినా కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ అన్నారు. జవహర్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం.423లో కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టగా పోలీసు కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశారన్నారు. జిల్లాలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## గ్రేస్ మార్కులు కలపాలి

తార్నాక: టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్)లో గ్రేస్ మార్కులు కలిపి తెలంగాణ నిరుద్యోగులకు న్యాయం చేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవతారాయ్ డిమాండ్ చేశారు. టెట్ ఐక్య వేదిక అభ్యర్థులతో కలిసి ఆయన శుక్రవారం తార్నాక్‌లో విలేకరులతో మాట్లాడారు. టెట్ పేపరు–1, పేపరు–2లో రెండు ప్రశ్నలు మళ్లీ వచ్చాయన్నారు. ఇలా రెండు ప్రశ్నలకు డబుల్ ఆన్సర్ ఇవ్వ డాన్ని పరిగణనలోకి తీసుకుని రెండు మార్కులు కలపాలని కోరారు.

# సమష్టిగా గ్రామాలకు పూర్వవైభవం

- అభివృద్ధి కార్యక్రమాలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు
- సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఎంవీ రెడ్డి

ఘట్‌కేసర్ టౌన్: ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి హెచ్చరించారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాలకు పూర్వ వైభవం రావాలంటే ప్రజలు, అధికారులతో చర్చించి అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించడానికి శాశ్వత డంపింగ్ యార్డులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో పందులు, ఈగలు, దోమల బాధ తప్పుతుందన్నారు. చెత్త నుంచి ఎరువును తయారు చేసుకుంటే హరితహారంలో మొక్కలకు వినియోగించవచ్చన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి

**వైకుంఠధామం, స్మృతివనాలను అభివృద్ధి చేయండి...**

దాతల సహకారంతో వైకుంఠధామాలు, స్మృతివనాలను అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. వైకుంఠధామం ఆవరణలో ఫ్లాట్‌ఫాంలు, స్నానాల గదులు, బోరు, మోటార్ తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేసి అత్యంత పవిత్రంగా ఉంచుకోవాలన్నారు. దాతల సహకారంతో వైకుంఠధామాన్ని అభివృద్ధి చేసే పంచాయతీలకు ప్రభుత్వం నుంచి రూ. 6 లక్షల నిధులు కేటాయిస్తామన్నారు. మండలంలో మొదట దాతల సహకారంతో వైకుంఠధామాన్ని అభివృద్ధి చేసిన ఏదులాబాద్ సర్పంచ్ బట్టె శంకర్‌ను కలెక్టర్ అభినందించారు. స్మృతివనాల్లో పూర్వీకుల పేరుతో మొక్కలను నాటి పెంచాలన్నారు.

**కాగితాలపైనే అభివృద్ధి కమిటీలు...**

గ్రామ అభివృద్ధి కమిటీల పాత్ర కాగితాలకే పరిమితమౌతున్నాయని కలెక్టర్ అన్నారు. ప్రజలు, ఎంపీటీసీలు, మహిళ సంఘాలు, అధికారులంతా కలిసి చర్చించి గ్రామాల అభివృద్ధికి సమష్టి నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

**హరితహారంలో 3వ స్థానం**

హరితహారం కార్యక్రమంలో మండలం 3వ స్థానంలో నిలిచిందన్నారు. అభివృద్ధి పేరుతో చెట్లను నరికేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతింటోందన్నారు. పెద్ద గ్రామపంచాయతీలు 50, చిన్న పంచాయతీలు 40 వేల మొక్కలు నాటాలన్నారు. స్వచ్ఛ భారత్ పథకం కింద ఇంటింటికీ మరుగుదొడ్డిని నిర్మించుకునేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. వాటిని వినియోగించేలా చూడాలన్నారు.

**అక్రమ కట్టడాలకు అనుమతిస్తే చర్యలు..**

హెచ్ఎండీఏ, పంచాయతీ అనుమతులు లేకుండా ఎటువంటి కట్టడాలకు అనుమతులిచ్చినా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

**గడువు లోపు భగీరథ పనులు..**

మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 31 లోపు భగీరథ పనులను పూర్తి చేయని కాంట్రాక్టర్లను తొలగిస్తామన్నారు. హరితహారం మొక్కల కోసం గుంతల తీసిన కూలీల డబ్బును 14 ఫైనాన్స్ నిధుల నుంచి చెల్లించాలన్నారు. ఓఆర్ఆర్ లోపలి గ్రామాల తాగునీటి కోసం రూ. 625 కోట్లను కేటాయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో డీపీఓ సురేష్‌మోహన్, డీఎఫ్ఓ కృష్ణ, డీఆర్‌డీఓ కౌటిల్య, ఆర్డీఓ హన్మంత్‌రెడ్డి, డీఈఓ ఉషారాణి, ఎంపీడీఓ శోభ, తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ శోభ, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గ్యార లక్ష్మయ్య, జెడ్పీటీసీ సంజీవరెడ్డి, మండల ఏఈ యాదగిరి, మండల విస్తరణ అధికారిని సునంద పాల్గొన్నారు.

# ప్రధాన సమస్యలు చర్చకు వచ్చేనా ..?

- నేడు రంగారెడ్డి, ఉమ్మడి జిల్లా జెడ్పీ సమావేశం
- టీడీ, నీటి బకాయిలు, పంట పరిహారం అందేనా...

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలు శనివారం జరగనున్న రంగారెడ్డి ఉమ్మడి జిల్లా జెడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో చర్చకు రాగలవన్న ఆశాభావాన్ని జిల్లా ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ, మేడ్చల్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు, ఐదుగురు జెడ్పీటీసీ, ఐదుగురు ఎంపీపీ సభ్యులు హాజరు కానున్నారు. కుత్బుల్లాపూర్ మండలం నుంచి జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. మేడ్చల్ కలెక్టర్ ఎంవీరెడ్డితో పాటు 50 శాఖలకు చెందిన జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొంటారు.

**ప్రధాన సమస్యలివే:** జిల్లాలో 77 గ్రామ పంచాయతీలు ఉండగా, 3.50 లక్షల జనాభా ఉంది. ఈ గ్రామాల ప్రజల నుంచి ముక్కు పిండి రూ.91 కోట్లు పన్నుల రూపేణా వసూలు చేశారు.. కేంద్ర ప్రభుత్వం కూడా 14వ ఆర్థిక సంఘం కింద మూడు పర్యాయాలు జిల్లాలోని గ్రామ పంచాయతీలకు దాదాపు రూ.23 కోట్ల నిధులు విడుదల చేసింది. అయినప్పటికీ గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు .దీంతో హైదరాబాద్‌కు కూత వేటు దూరంలో ఉన్న పల్లె ప్రజలు రోడ్డు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు, ఎండకాలం వస్తే మంచినీటి ఎద్దడి తదితర సమస్యలతో తల్లడిల్లుతున్నారు. పల్లెల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బం దులు తప్పటం లేదు. ఘట్‌కేసర్ మండలంలోని మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సి ఉంది. మేడ్చల్,ఘట్‌కేసర్, శామీర్‌పేట మండలాల్లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాల్సి ఉంది. కీసర రామలింగేశ్వరస్వామి ఆలయం ప్రముఖ పుణ్య క్షేత్రంగా, పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలి.కీసర మండలం చీర్యాల, నాగారం, బండ్లగూడ, అహ్మద్‌గూడ, దమ్మాయిగూడెం గ్రామాలకు కాలుష్యం బారి నుంచి రక్షించాల్సి ఉంది.

**టీడీ, నీటి బకాయిలపై:** గతేడాదికి వేసవిలో టాంకర్ల ద్వారా మంచినీటి సరఫరాకు సంబంధించి పాత బకాయిలు రూ.6.99 కోట్లు పెండింగ్‌లోనే ఉండటంతో జిల్లాకు చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీసేందుకు సిద్ధమవుతున్నారు. అదే విధంగా మూడేళ్లుగా స్థానిక సంస్థలకు రావాల్సిన కోట్లాది రూపాయల టీడీ(ట్రాన్స్‌ఫర్ డ్యూటీ) వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**పరిహారం అందేనా..?:** కీసర మండలంలోని కీసర, కీసర దాయర, భోగారం,ఉన్నిగూడెం తదితర గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వడగండ్ల వర్షంతో 150 మంది రైతులకు సంబంధించి 30 హెక్టార్లలో ద్రాక్ష తోట, 100 ఎకరాల్లో మామిడి తోట, 50 హెక్టార్లలో కూరగాయల తోటలు, 10 ఎకరాల్లోని మూడు పాలీ హౌజ్ (బర్‌బరా పూల తోటలు), 100 ఎకరాల్లో వరి పంట దెబ్బతినగా, రూ.4 కోట్లు నష్టం వాటిల్లింది.100 రేకుల ఇళ్లు దెబ్బతినటంతో రూ.10 లక్షల నష్టం జరిగింది. వీరంతా పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా.. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో అతివృష్టి, అనావృష్టి వల్ల జరిగిన వివిధ పంటలు నష్టపోయిన రైతుల్లో కొందరికి ఇంకా నష్ట పరిహారం అందాల్సి ఉంది.

# నత్తనడకన 'గొర్రెల పంపిణీ'

- నెలకు 450 యూనిట్ల చొప్పున పంపిణీకి చర్యలు
- జిల్లా గొర్రెల యూనిట్ల లక్ష్యం 2,945...
- పంపిణీ చేసింది 902 మాత్రమే



సాక్షి,మేడ్చల్ జిల్లా: గొర్రెల కొరతతో గొర్రెల పంపిణీ నెమ్మదిగా సాగుతోంది. జిల్లాలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు యాదాద్రి –భువనగిరి జిల్లా నుంచి గొర్రెలు తెప్పుకునే ఏర్పాటు చేసినప్పటికీ లబ్ధిదారుల సంఖ్యకు అనుగుణంగా గొర్రెలు ఒకే తడవు లభించక పోవటంతో నెలకు 450 యూనిట్ల చొప్పున నవంబర్ వరకు పంపిణీ చేసేందుకు జిల్లా పశుసంవర్ధక శాఖ కసరత్తు చేస్తోంది.

**కుల వృత్తుల అభివృద్ధి కోసం...**

కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చాలన్న సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి న గొల్ల, కుర్మ, యాదవులకు గొర్రెల యూనిట్ల పంపిణీ పథకం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో నెమ్మదించింది. పథకం ప్రారంభమై మూడు నెలలు కావస్తుండగా.. ఇప్పటి వరకు జిల్లాలో 902 యూనిట్ల గొర్రెలు మాత్రమే పంపిణీ చేశారు. జిల్లాలో ఈ ఏడాది 2,945 గొర్రెల యూనిట్లు అంటే...61,845 గొర్రెలను పంపిణీ చేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 902 గొర్రెల యూనిట్లు అంటే... 19,082 గొర్రెలను మాత్రమే పంపిణీ చేశారు.

## లబ్ధిదారుల ఎదురు చూపు..

గొర్రెల యూనిట్ల పంపిణీ పథకానికి అవసరమైన గొర్రెలు మేడ్చల్ జిల్లాకు కేటాయించిన యాదాద్రి –భువనగిరి జిల్లాలో అందుబాటులో లేకపోవటంతో అధికారులు హైరానా పడుతుండగా ...లబ్ధిదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. ప్రారంభంలో ఇతర రాష్ట్రాల నుంచి గొర్రెలను కొనుగోలు చేశారు. అయితే, అక్కడి వ్యాపారులు అధికారులు ఇచ్చే చెక్కులు కాకుండా నగదు కావాలని పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ గొర్రెలు ఖరీదు చేసే పరిస్థితి లేకపోవడంతో .. మిగతా లబ్ధిదారులకు గొర్రెల కొనుగోలుకు పక్కనున్న యాదాద్రి–భువనగిరి జిల్లాను కేటాయించారు. ఇక్కడి అధికారులు యాదాద్రి జిల్లా వ్యాపారులను సంప్రదించగా, ఒకేసారి అన్ని గొర్రెలను పంపిణీ చేయలేమన్నారు. నెలకు 450 గొర్రెల యూనిట్ల చొప్పున పంపిణీ చేసేందుకు అంగీకారం కుదరడంతో ముగ్గురు పశువుల వైద్యులను అధికారులు నియమించారు.

## నలుగురు విద్యార్థులకు ఓవర్సీస్ విద్యానిధి

**కీసరటౌన్:** అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద జిల్లా నుంచి ఎస్సీ కుటుంబాలకు చెందిన నలుల్గురు విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి ఎండీ యూసుఫ్ అలీ తెలిపారు. ఈ పథకం కింద జిల్లా నుంచి ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూకు హాజరైన నలుగురిని ఎంపిక చేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో పార్టీలు విఫలం

**ఘట్‌కేసర్ టౌన్:** అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రాంతీయ, జాతీయ పార్టీలు విఫలమయ్యాయని అభివృద్ధి భారత పార్టీ అధ్యక్షుడు వేముల కృష్ణ అన్నారు. రిజేర్వేషన్లతో గెలిచిన నాయకులు తమ కులాల ప్రజలను మరిచి స్వంత పనలను చేసుకుంటున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వీరికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. సమావేశంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నర్సింగ్‌రావ్, ఘట్‌కేసర్ కార్యదర్శి సీహెచ్ వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

## ఆట స్థలం కేటాయించాలని వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న సర్పంచ్ రవీందర్

**శామీర్‌పేట్:** గ్రామస్తుల అవసరాలకు ఒకేచోట ప్రభుత్వ స్థలం కేటాయించి సమస్యను తీర్చాలని ఉప్పరిపల్లి సర్పంచ్ కట్టెల రవీందర్ శామీర్‌పేట్ రెవెన్యూ అధికారులను కోరారు. శామీర్‌పేట్ మండలం ఉప్పరిపల్లి గ్రామ పరిధిలో పలు సర్వే నంబర్‌లలో స్థలాలు ఉన్నాయని వాటన్నిటికి బదులు ఒకే చోట ప్రభుత్వ స్థలం కేటాయించాలని శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంల గ్రామసర్పంచ్ కట్టెల రవీందర్‌ముదిరాజ్, ఉప సర్పంచ్ పాండు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అభినందనలు



విద్యార్థులతో సర్పంచ్, ఉపాధ్యాయులు

**శామీర్‌పేట్:** శామీర్‌పేట్ మండలంలో ఇటీవల నిర్వహించిన జోనల్ స్థాయి కబడ్డీ ఎంపిక పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన లక్ష్మాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లక్ష్మాపూర్ సర్పంచ్ కటికెల శ్యామల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ జగన్నాథం, ఎంపీటీసీ సక్రిలక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ క్రీడాపోటీల్లో కొల్తూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖోఖోలో తమ సత్తా చాటి 3 ప్రథమ, 3 ద్వితీయ స్థానాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ సిద్ధార్థ్, తిరుమలేశ్, బోజేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



శ్రీనివాస్‌కు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సాయి కుటుంబ సభ్యులకు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే

**ఘట్‌కేసర్/శామీర్‌పేట్:** ఘట్‌కేసర్‌లోని ఘణాపూర్‌కు చెందిన శ్రీనివాస్‌కు చికిత్స నిమిత్తం మంజూరైన రూ.48వేల చెక్‌ను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. అదేవిధంగా శామీర్‌పేట్ మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి అంగడి సాయి(14) వైద్య ఖర్చుల కింద రూ.60వేల చెక్‌ను ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ కటికెల శ్యామల, వెంకటేష్, కృష్ణ, నర్సింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నకు ఘన నివాళి



ఎల్లంపేట్‌లో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు



ఘట్‌కేసర్‌టౌన్‌లో...

**మేడ్చల్‌రూరల్/ఘట్‌కేసర్ టౌన్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. కౌండిన్య యువజన సంఘం, జైగౌడ్ ఉద్యమ సంఘం పలు సంఘాలు ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు.

# కొనుగోలు చేసిన స్థలాలను కాపాడాలని వినతి



కలెక్టర్ కార్యాలయం వద్ద వినతి పత్రంతో బాధితులు

**కీసరటౌన్:** కీసర మండలం కుందనపల్లి గ్రామం, ప్రగతి నగర్ కాలనీ సర్వేనంబర్లు 152/1, 153/ఏ, 153/బీలోని తమ స్థలాలను కాపాడాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. గత 15 ఏళ్ల క్రితమే ఆ సర్వే నంబర్లలో ఇళ్ల స్థలాలను కొనుగోలు చేశామని ఆయనకు తెలియజేశారు. వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కాగితాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ స్థలాలను ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు కేటాయించిందని చెప్పి, కట్టుకున్న మా బేస్‌మెంట్‌లను అధికారులు కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని వారు కలెక్టర్‌ను వేడుకున్నారు. దీనికి స్పందించిన ఆయన విషయాన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# విద్యార్థులుగా మారిన జిల్లా అధికారులు



శిక్షణ తరగతులలో పాల్గొన్న జిల్లా అధికారులు

**కీసరటౌన్:** కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకుని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర సర్కార్ శిక్షణనిస్తోంది. దీంతో జిల్లా అధికారులంతా విద్యార్థులుగా మారిపోయారు. శుక్రవారం కీసరటౌన్‌లోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలల మాడ్యూల్ తయారీపై ఐటీ నిపుణులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్డీ అదనపు డైరెక్టర్ జనరల్ బి.వెంకటేశ్వర్‌రావు, జిల్లా ట్రెనింగ్ కో–ఆర్డినేటర్ రాజేందర్‌రెడ్డి, సీపీఓ సౌమ్యారెడ్డి, జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు. శనివారం కళాశాల ప్రిన్సిపల్స్‌కు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.

## రైతు సహకార సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**శామీర్‌పేట్:** శామీర్‌పేట్ మండలం లక్ష్మాపూర్ గ్రామ రైతు పరస్పర సహకార సంఘం నూతన కమిటీని శుక్రవారం గ్రామంలో రైతులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింగం అంజనేయులు, ప్రధాన కార్యదర్శి సింగం పవన్‌కుమార్, కోశాధికారి ఎల్లగొని చిత్తయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, డైరెక్టర్ బండి జగన్నాథంతో పాటు పలువురిని ఎన్నుకున్నారు.

## నేడు 104 వైద్య సేవలు

**ఘట్‌కేసర్ టౌన్:** ఘట్‌కేసర్ మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, యంనంపేట్ గ్రామాల్లో శనివారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్యాధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

## ఎంబీసీ చైర్మన్‌ను కలిసిన కుమ్మరి సంఘం

**మేడ్చల్:** రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ తాడూరీ శ్రీనివాస్‌ను మండల కుమ్మరి సంఘం నాయకులు శుక్రవారం సన్మానించారు. రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మండల కుమ్మరి సంఘం నాయకులు భారీగా తరలివెళ్లి ఆయన కలిసారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు సత్తయ్య, పెంటయ్య, లింగయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జవహర్‌నగర్:** గుర్తు తెలియని ఓ వ్యక్తి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. జవహర్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కాప్రా ఎల్లారెడ్డిగూడలో ఈనెల 8న గుర్తు తెలియని వ్యక్తి స్పృహ కోల్పోయి పడిపోవడంతో 108లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతున్న అతను శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా హక్కులపై అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న లలిత

**ఘట్‌కేసర్ టౌన్:** పట్టణంలోని గురుకుల్ జూనియర్ కళాశాలలో మహిళ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహలు, మహిళల హక్కులపై శుక్రవారం విద్యార్థులు, తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంస్థ కోఆర్డినేటర్లు సువర్ణ, సుదర్శన్, ఎడ్యుకేషన్ మేనేజర్ ఈశ్వర్, మురళీ పాల్గొన్నారు.

# సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.






## మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
   1) శ్రీనివాస్ కులకర్ణి
   2) సందీప్ చక్రబర్తి
   3) సోమ్‌నాథ్ భరద్వాజ్
   4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
   1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
   3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
   1) అక్షరాస్యత దశాబ్ది
   2) జీవ వైవిధ్య దశాబ్ది
   3) పేదరిక నిర్మూలన దశాబ్ది
   4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
   1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
   3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
   1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
   3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
   1) ఫ్రాన్స్ 2) జర్మనీ
   3) కెనడా 4) జపాన్
16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
   1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
   3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
   1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
   3) అమూల్ థాపర్
   4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
   1) చైనా, జపాన్
   2) మాల్దీవులు, ఫ్రాన్స్
   3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
   1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
   3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
   1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
   3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
   1) సునయన సింగ్ 2) మీరా కుమార్
   3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
   1) రాంశంకర్ కథేరియా
   2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
   4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
   1) ఫ్రాన్స్ 2) ఇటలీ
   3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
   1) కేరళ హైకోర్టు
   2) అలహాబాద్ హైకోర్టు
   3) గుజరాత్ హైకోర్టు
   4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
   1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
   3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
   1) 7.1 2) 7.5
   3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
   1) చైనా 2) అమెరికా
   3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
   1) ఫ్రాన్స్ 2) యూకే
   3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
   1) కెనడా 2) అర్జెంటీనా
   3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
   1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
   3) సెయింట్ పీటర్స్‌బర్గ్
   4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
   1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
   3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
   1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
   3) కావ్య శివశంకర్
   4) మీరా దెధియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
   1) పెంటేల హరికృష్ణ (భారత్)
   2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
   3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
   4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
   1) బెంగళూరు ఎఫ్‌సీ
   2) మోహన్ బాగాన్
   3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
   1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
   3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
   1) విరాట్ కోహ్లీ
   2) రవిచంద్రన్ అశ్విన్
   3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
   1) నేపాల్ 2) భారత్
   3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
   1) సెబాస్టియన్ వెటెల్
   2) కిమీ రైకోనెన్
   3) లూయిస్ హామిల్టన్
   4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
   1) చైనా 2) ఇండోనేసియా
   3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
   1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
   3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 1 | 2) 2 | 3) 3 | 4) 3 | 5) 2 |
| 6) 3 | 7) 1 | 8) 4 | 9) 3 | 10) 1 |
| 11) 3 | 12) 2 | 13) 4 | 14) 4 | 15) 3 |
| 16) 4 | 17) 3 | 18) 4 | 19) 1 | 20) 2 |
| 21) 3 | 22) 1 | 23) 3 | 24) 4 | 25) 3 |
| 26) 1 | 27) 2 | 28) 4 | 29) 4 | 30) 3 |
| 31) 1 | 32) 2 | 33) 4 | 34) 1 | 35) 3 |
| 36) 2 | 37) 2 | 38) 1 | 39) 3 | 40) 1 |


## స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

**జవహర్ లాల్ నెహ్రూ:** ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
**సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్:** ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
**రాజేంద్రప్రసాద్:** ఆహారం, వ్యవసాయ శాఖ
**మౌలానా అబుల్ కలాం ఆజాద్:** విద్యాశాఖ
**జాన్ మతాయ్:** రైల్వే, రవాణా శాఖ
**సర్దార్ బల్దేవ్ సింగ్:** రక్షణ శాఖ
**జగ్జీవన్ రామ్:** కార్మిక శాఖ
**సి.హెచ్. బాబా** – వాణిజ్యం
**రఫి అహ్మద్ కిద్వాయ్:** కమ్యూనికేషన్స్
**రాజ్‌కుమారి అమృత్ కౌర్:** ఆరోగ్యం
**బి.ఆర్. అంబేద్కర్:** న్యాయశాఖ
**ఆర్.కె. షణ్ముఖం చెట్టి:** ఆర్థిక శాఖ
**శ్యామప్రసాద్ ముఖర్జీ:** పరిశ్రమలు
**ఎన్.వి. గాడ్గిల్:** గనులు, ఇంధనం





# The synonym of Evidence is:



**K. Lalitha Bai**

*Subject Expert*

## MODEL QUESTIONS

***Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.***

**1.** The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

**2.** The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

**3.** The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

**4.** The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

**5.** This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

***Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.***

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

**6.** What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

**7.** What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

**8.** What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

**9.** What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

**10.** What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

***Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.***

**11.** The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

**12.** A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

**13.** He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

**14.** The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

**15.** The speaker ____ his presentation by narrating jokes.






1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

***Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.***

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

**16.** The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

**17.** Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

**18.** The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

**19.** The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

**20.** The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

***Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.***

**21.** Devotees of Salman Rushdie's maintained that his writing has all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

**22.** Drinking milk enriched with vitamin D may significantly reduce the risk of rickets and also aid for sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

**23.** Many of these environmentalists proclaim to save nothing less than the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

**24.** Generally, in the fine print of insurance documents lies the clauses that make a fool out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

**25.** The expedition did not enter the Himalayas because it believed that to do it endangers the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

***Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.***

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

**26.** 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

**27.** 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

**28.** 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

**29.** 1) while 2) for 3) as
4) since 5) from

**30.** 1) many 2) most 3) much
4) very 5) all

**29.** 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

**32.** 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

**33.** 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful

**34.** 1) of 2) for 3) with
4) from 5) since

**35.** 1) partner 2) equity
3) associate 4) pair
5) just

**KEY**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 1 | 3) 3 | 4) 2 | 5) 1 |
| 6) 4 | 7) 2 | 8) 4 | 9) 1 | 10) 3 |
| 11) 1 | 12) 5 | 13) 2 | 14) 3 | 15) 1 |
| 16) 3 | 17) 1 | 18) 5 | 19) 1 | 20) 4 |
| 21) 4 | 22) 3 | 23) 4 | 24) 3 | 25) 1 |
| 26) 1 | 27) 2 | 28) 1 | 29) 4 | 30) 2 |
| 31) 3 | 32) 5 | 33) 4 | 34) 4 | 35) 2 |

## బుల్లితెర www.sakshi.com

### SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

### GEMINI

07.00 సకల సిద్ధి
07.30 అనుగ్రహం
08.00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి
08.20 **రాయలసీమ రామన్నచౌదరి (సినిమా)**
12.00 నువ్వు నాకు నచ్చావ్
12.30 చక్రవాకం
13.00 నందిని
13.30 మొగలిరేకులు
14.00 అమ్మ నేను ఓ అమ్మాయి
14.30 **శ్రీ ఆంజనేయం (సినిమా)**
18.00 ప్రతిఘటన
18.30 శ్రీ ఆంజనేయం
19.00 నాతిచరామి
19.30 నాగిని 2
20.00 నువ్వు నాకు నచ్చావ్
20.30 శనీశ్వరుని దివ్యచరిత్ర
21.00 నందిని
21.30 బోల్ బేబీ బోల్ – చిన్నారుల గీతం సంగీతం
22.30 **ఒక్కడు (సినిమా)**

### maa

06.30 సిల్వర్‌స్క్రీన్
07.00 మహాభారతం
08.00 రాశిఫలాలు దినఫలం
08.30 **హ్యాపీ డేస్ (సినిమా)**
11.30 **కెవ్వు కేక (సినిమా)**
14.00 కుంకుమ పువ్వు
14.30 బిగ్ బాస్
16.00 **కంచె (సినిమా)**
17.30 ఒకే జాను
18.00 ఉయ్యాలా జంపాలా
18.30 చిన్నారి పెళ్లికూతురు
19.00 లక్ష్మీ కళ్యాణం
19.30 అష్టా చమ్మా
20.00 కోయిలమ్మ
20.30 కుంకుమ పువ్వు
21.00 బిగ్ బాస్

### జీ తెలుగు

07.30 శ్రీకరం శుభకరం
08.00 నా ఆటోగ్రాఫ్
09.00 ప్రభా'స్' వి–కేర్
09.30 కలర్స్ హెల్త్ కేర్
10.00 **గీతాంజలి (సినిమా)**
12.00 గోల్డ్ రష్
13.00 బతుకు జట్కా బండి
14.00 **సికిందర్ (సినిమా)**
17.00 జయ కృష్ణా ముకుంద మురారి
17.30 కుంకుమ భాగ్య
18.00 పక్కింటి అమ్మాయి
18.30 రామా... సీత....
19.00 అమెరికా అమ్మాయి
19.30 ముద్దమందారం
20.00 దటీజ్ మహాలక్ష్మి
20.30 డ్రామా జూనియర్స్–2
21.30 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్ ఇంటర్నేషనల్ 2017

### భక్తి TV

06.00 శ్రీ విష్ణు సహస్రం
06.30 గోవింద నామాలు
07.00 అర్చన
07.30 ప్రత్యక్ష దర్శనం
08.00 పుణ్యక్షేత్రం
08.30 లక్ష్మీ వైభవం
09.00 సంపూర్ణ రామాయణం
11.00 ధర్మసందేహాలు
16.30 పుణ్యక్షేత్రం
17.00 శ్రీ విష్ణు సహస్రం
17.30 శ్రీ వేంకటేశ్వర స్తోత్రం
18.00 హనుమాన్ చాలీసా
19.00 భక్తి విశేషాలు
19.30 అమృత కలశం
20.00 పరిహారం లైవ్ షో
20.30 రామాయణ తరంగిణి
21.00 లక్ష్మీ కటాక్షం
21.30 లక్ష్మీ వైభవం
22.00 ధర్మసందేహాలు
22.30 భక్తి విశేషాలు

### STAR SPORTS 1


19.30 ట్రై నేషన్ ఫుట్‌బాల్ సిరీస్ 2017: ప్రీ షో లైవ్
19.50 ట్రై నేషన్ ఫుట్‌బాల్ సిరీస్ 2017: ఇండియా వర్సెస్ మారిషస్ లైవ్

### STAR SPORTS 2

19.30 ప్రో కబడ్డీ లీగ్ 2017:ప్రీ షో లైవ్
19.50 ప్రో కబడ్డీ లీగ్ 2017: లైవ్ తెలుగు టైటన్స్ × యు ముంబా
20.50 ప్రో కబడ్డీ లీగ్ 2017: లింక్ షో లైవ్
21.00 ప్రో కబడ్డీ లీగ్ 2017: యు.పి. యోధ × హర్యానా స్టీలర్స్ లైవ్
22.00 ప్రో కబడ్డీ లీగ్ 2017: పోస్ట్ షో లైవ్


### SONY SIX


06.30 కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2017: సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ ప్యాట్రియాట్స్ వర్సెస్ బార్బడోస్ ట్రిడెంట్స్ లైవ్
21.30 కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2017: గయానా అమెజాన్ వారియర్స్ వర్సెస్ ట్రిబాగో నైట్ రైడర్స్ లైవ్



**స్టార్ స్పోర్ట్స్ 2**
రా.07.50: ప్రో కబడ్డీ లీగ్ 2017: తెలుగు టైటన్స్ వర్సెస్ యు ముంబా లైవ్


**స్టార్ స్పోర్ట్స్ 2**
రా.09.00: ప్రో కబడ్డీ లీగ్ 2017: లైవ్ యు.పి. యోధ × హర్యానా స్టీలర్స్

### టీవీలో ఈరోజు సినిమాలు


**జెమిని మూవీస్**
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు


**మూవీస్ నౌ**
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్


**హెచ్‌బీవో**
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్


**స్టార్ మూవీస్**
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్


**మా మూవీస్**
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్


**జీ సినిమా**
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

## వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఆనందో బ్రహ్మ:** అంబ (మెహదీ పట్నం) 11.30, 2.30, 6.30, 9.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.11.00, సా.4.50, రా.7.50; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.50, సా.4.50; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.40, రా.10.40; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.11.00, మ.1.50, రా.7.40; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.15, సా.4.45, రా.10.15; సినీపొలిస్ (కూకట్‌పల్లి) ఉ.11.40, మ.2.15, రా.7.50; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.00, మ.2.20, రా.7.55, 10.45; సినీపొలిస్ (అత్తాపూర్) ఉ.11.10, మ.2.00, రా.7.35; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.50, సా.4.00, రా.7.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.35, మ.2.20, రా.7.35, 10.20; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.50, రా.7.45, 11.00; దేవి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.15, మ.2.30, రా.9.30; గోకుల్ (ఎర్రగడ్డ) 11.30, 2.30, 6.30, 9.30; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.40, మ.2.20, రా.7.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00, సా.4.40, రా.7.20, 10.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.20, సా.5.25, రా.9.50; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.10, మ.1.50, సా.5.00, రా.7.35, 10.50; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.1.00, 3.30, రా.8.15, 10.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.15, రా.7.40; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) ఉ.11.00, మ.2.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.15, రా.9.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.30; స్వప్న (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.00; శివపార్వతి (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) ఉ.11.15, మ.2.15, రా.9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.1.50, సా.4.30, రా.7.10; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.30, సా.6.30, రా.9.30;



**ఫిదా:** ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.45, రా.7.45; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) రా.7.39; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) రా.7.39; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.2.00, రా.7.30; సినీపొలిస్ (అత్తాపూర్) రా.7.35; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) సా.4.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.05, రా.7.30; సినీపొలిస్ (కూకట్‌పల్లి) సా.4.50; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, రా.7.25; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.25, రా.7.25; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.20; జ్యోతి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30, మ.2.45, సా.6.30; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.40; మెగా (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.11.30, సా.5.00, రా.8.15; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.45, రా.7.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.00, రా.7.45, 10.30; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.00, రా.7.15; శ్రీసాయిరాం (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; సుదర్శన్ (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, సా.6.00; సుష్మ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీలక్ష్మి (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) సా.6.15, రా.9.15; విశ్వనాథ్ (కూకట్‌పల్లి) 11.45, 2.45, 6.45, 9.45; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) మ.2.15, రా.9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.30;



**లై:** ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.40, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.40, రా.7.20; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.20, సా.5.00; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.50, సా.4.30, రా.10.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.2.00, సా.4.40, రా.7.30; భ్రమరాంబ (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.25, సా.4.15, రా.10.15; సినీపొలిస్ (కూకట్‌పల్లి) మ.1.55, రా.7.30; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.10, సా.5.00, రా.10.55; సినీపొలిస్ (అత్తాపూర్) మ.1.55, రా.7.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.05, మ.2.10, రా.7.45; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.25, రా.10.25; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.30, రా.10.30; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) సా.4.40, రా.10.40; జ్యోతి (ఐడీఏ బొల్లారం) 11.00, 2.00, 6.00, 9.00; జగదాంబ (ఘట్‌కేసర్) 11.00, 2.00, 6.00, 9.00; కృష్ణ సినిమా (నాగారం) 11.00, 2.00, 6.00, 9.00; కృష్ణ (అలియాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; లక్ష్మీకళ (మూసాపేట్) 11.15, 2.45, 6.15, 9.45; కుకుంద్ 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.45, సా.5.15; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రాజధాని కాంప్లెక్స్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.12.00, సా.4.10; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.35, మ.1.15, రా.7.25, 10.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ మ.1.45, రా.8.15; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, సా.6.00; శ్రీలత (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీదేవి (చిలకలగూడ) 11.30, 2.30, 6.30, 9.30; శ్రీలక్ష్మి కళామందిర్ (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; సెలెక్ట్ (మచ్చబొల్లారం) 12.00, 3.00, 7.00, 10.00; శ్రీనివాస (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) మ.2.30, రా.9.30; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) ఉ.11.15, సా.6.15; టివోలీ ఎక్స్‌ట్రీమ్ మ.2.00, సా.4.50, రా.7.40; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.15, రా.9.45; విమల్ (బాలానగర్) 11.00, 2.00, 6.00, 9.00;




**నేనే రాజు నేనే మంత్రి:** ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, మ.1.30, రా.7.30, 10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.20, రా.7.40, 10.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, మ.1.30, సా.4.40, రా.7.20, 10.20; ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; అర్జున్ (కూకట్‌పల్లి) 11.30, 2.30, 6.30, 9.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.00, సా.4.30, రా.7.30, 10.00; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.10, సా.4.00, రా.7.10, 10.20; సినీపొలిస్ (కూకట్‌పల్లి) ఉ.11.10, మ.1.50, సా.4.30, రా.7.15, 10.20; సినీపొలిస్ (అత్తాపూర్) ఉ.10.00, మ.1.05, సా.4.10, రా.7.15, 10.20; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.10, మ.1.15, సా.4.20, రా.7.25, 10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.20, మ.1.30, సా.4.40, రా.7.50, 11.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.30, మ.1.30, రా.7.30, 10.20; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.30, రా.7.30, 11.00; నర్తకి (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.15, మ.1.00, సా.4.10, రా.7.25, 10.40; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.50, మ.12.55, సా.4.00, రా.7.05, 10.10; నాగేంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; హైటెక్ (మాదాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; లక్ష్మీకళ (మూసాపేట్) 11.15, 2.30, 6.15, 9.30; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, మ.2.30, రా.8.00, 11.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.45, మ.2.30, సా.5.00, రా.7.30, 10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.20, 11.50, మ.1.30, సా.4.40, రా.7.50, 10.20, 11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.20, మ.1.30, రా.7.50, 11.00; రాజ్యలక్ష్మి కాంప్లెక్స్ (ఉప్పల్) 11.00, 2.00, 6.00, 9.00; రంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; రాఘవేంద్ర డీలక్స్ (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రుక్మిణి (పటాన్‌చెరు) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.30, మ.1.25, రా.7.25, 10.30; రాజధాని కాంప్లెక్స్ (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రతాప్ (లంగర్‌హౌస్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రశాంత్ (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; సంపూర్ణ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీసాయిరంగ (మియాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్ నగర్) ఉ.11.15, సా.6.00, రా.9.00; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; శారద (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00, రా.9.00; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.15, సా.6.15; శ్రీప్రేమ (తుక్కుగూడ) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; సూపర్ (బాలాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; సంతోష్ (ఇబ్రహీంపట్నం) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) ఉ.11.15, మ.2.15; శాంతి (నారాయణ గూడ) 11.00, 2.00, 6.00, 9.00; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.1.20, రా.7.00, 10.15; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) మ.2.00, సా.6.15, రా.9.00;




**జయ జానకి నాయక:** ఆసియన్ జీపీఆర్ ఉ.10.40, సా.4.30, రా.10.20; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.50, సా.4.30, రా.7.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.40, మ.1.40, రా.7.40, 10.30; బిగ్ సినిమాస్ సా.4.20, రా.10.20; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.00, మ.2.00, రా.10.20; భుజంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; సినీపొలిస్ (కూకట్‌పల్లి) మ.2.15, రా.10.40; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ మ.1.35, సా.4.25, రా.7.10; సినీపొలిస్ (మల్కాజ్ గిరి) మ.1.35, రా.7.40; సినీపొలిస్ (అత్తాపూర్) సా.4.20, రా.7.15, 10.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్ మాల్) మ.1.40, రా.10.40; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.50, సా.4.10; గెలాక్సీ సినిమా (టోలిచౌకి) 11.00, 2.00, 6.00, 9.00; ఇంద్ర (కర్మాన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; కళ్యాణి మూవీమ్యాక్స్ (బోయిన్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00; కోణార్క్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మి (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.35, సా.4.25, రా.10.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.30, రా.10.30; మంజు (సికింద్రా బాద్) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్ నగర్) ఉ.10.30, రా.7.40; మల్లికార్జున (కూకట్ పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; పి.వి.ఆర్. సెంట్రల్ మ.12.45, రా.10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.05, సా.4.20, రా.7.30, 10.40; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ ఉ.11.00, మ.2.00, రా.7.45, 10.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.50, సా.4.25, రా.10.20; రాఘవేంద్ర 11.15, 2.15, 6.15, 9.15; శ్రీరాములు (మూసాపేట్) 11.30, 2.30, 6.30, 9.30; సత్యం (అమీర్‌పేట్) 11.45, 2.45, 6.45, 9.45; శివశక్తి (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) సా.6.00, రా.9.00; శ్రీకృష్ణ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శివరంజని డీలక్స్ (ఇస్నాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.15, సా.6.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) మ.2.15, రా.9.15; వెంకటేశ్వర సినీస్క్వేర్ (పటాన్‌చెరువు) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00, రా.9.00; ఎస్.వి.సి. ఈశ్వర్ 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. సంగీత ఉ.11.15, మ.2.15, సా.6.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ ఉ.11.15, సా.6.15; విష్ణు 11.15, 2.15, 6.15, 9.15; వెంకటసాయి (కీసర) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటేశ్వర (మేడ్చల్) 11.00, 2.00, 6.00, 9.00; వైజయంతి (నాచారం) 11.00, 2.00, 6.00, 9.00; తాళ్లూరి థియేటర్స్ ఉ.11.00, సా.6.00;

**ప్రేమించే పనిలో ఉన్నా:** అంజలి (సికింద్రాబాద్) 11.15, 2.15, 6.15, 9.15;

**నిన్ను కోరి:** శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) సా.6.15, రా.9.15;

**ప్రతీ క్షణం:** శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, మ.2.15;

### ఇంగ్లిష్

**యాటామిక్ బ్లాండ్:** సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.50; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.10;

**డంకిర్క్:** సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.5.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.12.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15;

**వైస్‌రాయ్స్ హౌస్:** ఆసియన్ ఎమ్ క్యూబ్ సా.1.50; సినీపొలిస్ (అత్తాపూర్) మ.1.20; సినీపొలిస్ (కూకట్‌పల్లి) రా.8.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.2.00;

## ఇంగ్లిష్

**అనబెల్లీ: క్రియేషన్:** ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.11.00, రా.7.45; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.11.00, రా.10.35; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.30, మ.2.10, సా.4.55, రా.7.40, 10.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.30, మ.2.25, రా.7.40, 10.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.30, మ.2.20, సా.4.40, రా.8.00, 10.00; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.30, రా.8.00; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.11.20, మ.1.55, సా.5.30, రా.7.25, 9.50; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.45, రా.8.15, 10.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.35, మ.2.05, సా.5.25, రా.7.40, 11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.10, మ.3.05, రా.8.00, 10.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ ఉ.10.45, మ.1.00, 3.15, సా.5.30, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.10, మ.1.40, సా.5.00, రా.10.50; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.00, మ.1.35, 2.45, సా.4.50, రా.7.45, 10.45; తారకరామ (కాచిగూడ) 11.15, 2.15, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్) ఉ.11.30, సా.6.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, సా.4.30;

## హిందీ

**బరెల్లీకీ బర్ఫీ:**
ఆసియన్ ఎమ్ క్యూబ్ ఉ.11.00, సా.4.50; బిగ్ సినిమాస్ ఉ.10.40, సా.4.40; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.40, మ.3.50, రా.10.20; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.20, సా.4.55, రా.10.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.1.55, రా.7.15; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, సా.4.55, రా.10.50; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00; ఐనాక్స్ (బంజారా హిల్స్) ఉ.10.40, రా.7.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.55, రా.7.15; మిరాజ్ శాలిని శివాని మ.1.35, రా.10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.00, మ.2.40, రా.7.55; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ ఉ.11.55, మ.2.40, సా.5.25, రా.10.50; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ ఉ.11.45, రా.11.00; పద్మావతి సినీప్లెక్స్ ఉ.11.30, మ.2.30; టివోలీ సినిమా ఉ.11.00, సా.4.40;


**అనబెల్లీ: క్రియేషన్:**
శ్రీరామ (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; సంతోష్ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15;

**సలామ్ జిందగీ:**
కుమార్ (కాచిగూడ) ఉ.11.30; యాకుత్ మహల్ 12.00, 3.00, 6.30, 9.30;

**పార్టీషన్:1947:**
ఆసియన్ సినీస్క్వేర్ సా.5.00, రా.10.40; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.50; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.5.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.6.00; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.25; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.35, రా.8.20; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.30;

**ఘర్ దమాస్:**
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) రా.10.20; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; ప్రియ (మల్లేపల్లి) 12.00, 3.00, 6.30, 9.30; రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) 11.30, 2.30, 6.00, 9.00; యాదగిరి 11.30, 2.30, 6.15, 9.15;

**టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:**



ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.45, మ.1.40, సా.4.35, రా.7.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) సా.4.45, రా.10.40; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.30, రా.7.30, 10.40; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.30, మ.2.00, సా.4.30, రా.10.50; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.00, సా.4.50, రా.10.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.40; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.00, సా.4.30, రా.10.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.05, రా.7.20, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00, సా.4.30, రా.7.50, 10.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.55, మ.3.40, సా.6.50, రా.10.00; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, సా.4.15, రా.10.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.50, సా.4.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ మ.2.15, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.40, రా.7.30, 10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.40, మ.1.30, సా.4.05, రా.7.20, 10.40; షమ సినిమా (చింతల్) సా.6.00, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) సా.6.15; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.15, రా.9.15;

**జురాసిక్ అవతార్:**
కుమార్ (కాచిగూడ) మ.2.30, సా.6.15, రా9.15;

**జబ్ హ్యారీ మెట్ సెజల్:**



బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.4.20; సినీపొలీస్ (అత్తాపూర్) మ.2.10; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.2.05; సినీపొలీస్ (కూకట్‌పల్లి) మ.2.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) రా.10.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.05, మ.3.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.30, రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.45; పి.వి.ఆర్. సెంట్రల్ రా.10.40; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.2.00, రా.7.50;

**ముబారకన్:**
సినీపొలీస్ (అత్తాపూర్) సా.6.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.4.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) సా.6.00, రా.9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.10; షమ సినిమా (చింతల్) ఉ.11.45, మ.2.45; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.30;

# రాకేశ్ నాయక్ సెంచరీ

### తెలంగాణ సీసీ 226 ఆలౌట్ • ఎ–2 డివిజన్ రెండు రోజుల లీగ్


రాకేశ్


సహేంద్ర


రిత్విక్

**సాక్షి, హైదరాబాద్:** ఎ–2 డివిజన్ రెండు రోజుల క్రికెట్ లీగ్‌లో తెలంగాణ సీసీ బ్యాట్స్‌మన్ రాకేశ్ నాయక్ (147 బంతుల్లో 124; 14 ఫోర్లు) సెంచరీతో ఆకట్టుకున్నాడు. దీంతో క్లాసిక్ సీసీ జట్టుతో శుక్రవారం మొదలైన ఈ మ్యాచ్‌లో తెలంగాణ సీసీ జట్టు 49.2 ఓవర్లలో 226 పరుగులు చేసింది. ప్రత్యర్థి బౌలర్లలో బ్రిజేశ్ లాంబా 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 227 పరుగుల లక్ష్యఛేదనకు బరిలోకి దిగిన క్లాసిక్ సీసీ జట్టు తడబడింది. తొలిరోజు ఆటముగిసే సమయానికి 38 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది. అరేన్ 34 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

**శతకంతో ఆకట్టుకున్న ప్రవీణ్ కుమార్**

కంబైన్డ్ డిస్ట్రిక్ట్స్ జట్టుతో జరుగుతోన్న మరో మ్యాచ్‌లో హెచ్‌యూసీసీ బ్యాట్స్‌మన్ ప్రవీణ్ కుమార్ (124 బంతుల్లో 124; 18 ఫోర్లు, 2 సిక్సర్లు) చెలరేగాడు. దీంతో తొలిరోజును హెచ్‌యూసీసీ జట్టు 90 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 314 పరుగుల వద్ద ముగించింది. ప్రవీణ్‌తో పాటు అరవింద్ (72), సహేంద్ర మల్లు (63) అర్ధ సెంచరీలు చేశారు. కంబైన్డ్ బౌలర్లలో అశోక్ 4 వికెట్లు దక్కించుకున్నాడు.

**ఇతర మ్యాచ్‌ల వివరాలు**

- హెచ్‌బీసీసీ: 302/9 డిక్లేర్డ్ (81.2 ఓవర్లలో), శ్రీ శ్యామ్: 173 (భార్గవ్ 43, శివంగ్ యాదవ్ 71; సన్నీ 3/18, యశ్వంత్ 4/23).
- గాడ్స్ ఎలెవన్: 175 (55.2 ఓవర్లలో), శ్రీచక్ర: 179/4 (టి. భరద్వాజ్ 34, విజయ్‌కాంత్ 33, జైదేవ్ 49 నాటౌట్; కల్యాణ్ సాత్విక్ 3/37).
- పాషా బీడీ: 184 (వంశీ 55, ఎఫ్‌కే ముజ్తబా 42; కె. చంద్రకాంత్ 4/40), పోస్టల్: 187/4 (అజయ్ 77, కె. చంద్రకాంత్ 43).
- రాకేశ్ ఎలెవన్: 186 (56 ఓవర్లలో), గ్రీన్ టర్ఫ్: 134 (సయ్యద్ అస్కారి హుస్సేన్ 31; ఎన్. అనిరుధ్ 4/47, జి. రుత్విక్ 4/20).
- సలీమ్‌నగర్: 248 (66.3 ఓవర్లలో), ఆక్స్‌ఫర్డ్ బ్లూస్: 170 (శ్యామ్ సుందర్ రెడ్డి 46; దుర్గేశ్ యాదవ్ 3/66, వేదాంత్ 4/52).
- డెక్కన్ ఆర్సెనల్: 241 (66.3 ఓవర్లలో), ఎలిగెంట్ సీసీ: 80/2 (31 ఓవర్లలో).
- చీర్‌ఫుల్ చమ్స్: 205 (61.5 ఓవర్లలో), మహమూద్ సీసీ: 186 (మొహమ్మద్ ఫైజానుద్దీన్ 66, సౌరవ్ కుమార్ 57; రవి కుమార్ 5/82).
- మాంచెస్టర్: 375 (82.2 ఓవర్లలో), నిజాం కాలేజ్: 19/0 (8 ఓవర్లలో).

# రోజరీ, సెయింట్ పాల్స్ జట్లకు టైటిల్స్

### స్టేట్ ర్యాంకింగ్ టీటీ టోర్నీ




**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ర్యాంకింగ్, ఇంటర్ స్కూల్ టేబుల్ టెన్నిస్ (టీటీ) టోర్నమెంట్‌లో సెయింట్ పాల్స్ హైస్కూల్, రోజరీ కాన్వెంట్ స్కూల్ జట్లు సత్తా చాటాయి. హైదర్‌గూడలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న ఈ టోర్నీలో ఈ జట్లు బాలబాలికల విభాగాల్లో విజేతలుగా నిలిచి టైటిళ్లను కైవసం చేసుకున్నాయి. శుక్రవారం జరిగిన ఇంటర్ స్కూల్ టీమ్ చాంపియన్‌షిప్ బాలికల ఫైనల్లో రోజరీ కాన్వెంట్ 'ఎ' జట్టు 3–1తో గీతాంజలి దేవాశ్రయ్ జట్టుపై గెలుపొందింది. బాలుర విభాగంలో సెయింట్ పాల్స్ హైస్కూల్ 'బి' జట్టు 3–1తో ప్రకాశం విద్యానికేతన్ జట్టును ఓడించి విజేతగా నిలిచింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో సెయింట్ పాల్స్ హైస్కూల్ 'బి' 3–1తో సెయింట్ పాల్స్ హైస్కూల్ 'ఎ' జట్టుపై, ప్రకాశం విద్యానికేతన్ 3–2తో భారతీయ విద్యాభవన్ (జూబ్లీ హిల్స్)పై గెలుపొందాయి. బాలికల సెమీస్ మ్యాచ్‌ల్లో రోజరీ 'ఎ' జట్టు 3–0తో ఎస్‌పీహెచ్‌ఎస్‌పై, గీతాంజలి 3–0తో డాన్ బాస్కో 'ఎ' జట్టుపై నెగ్గాయి. ఈ టోర్నీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాట్స్ ఎండీ ఎ. దినకర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. దినకర్‌బాబుతో పాటు తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, కార్యదర్శి ప్రకాశ్ రాజు, కోశాధికారి ఇబ్రహీం ఖాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ టీటీ శిబిరానికి స్నేహిత్



**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు ఎస్ఎఫ్ఆర్ స్నేహిత్ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. అతను పాటియాలాలోని జాతీయ క్రీడా శిక్షణా శిబిరానికి ఎంపికయ్యాడు. టేబుల్ టెన్నిస్ జూనియర్స్ కేటగిరీలో భారత నెం.2 ఆటగాడైన స్నేహిత్ స్లోవేనియా జూనియర్ ఓపెన్ టీటీ టోర్నీలో పాల్గొనే భారత జట్టుకు ఎంపికయ్యాడు. ఈ టోర్నీకి సన్నాహకంగా సెప్టెంబర్ 17 వరకు పాటియాలాలో నిర్వహించే కోచింగ్ క్యాంప్‌నకు అతను హాజరు కానున్నాడు. సెప్టెంబర్ 20 నుంచి 24 వరకు స్లోవేనియా జూనియర్ ఓపెన్ టీటీ టోర్నీ జరుగుతుంది.

# సెమీస్‌లో సాయిదేదీప్య జోడీ

### 'ఐటా' టెన్నిస్ టోర్నమెంట్



**సాక్షి, హైదరాబాద్:** అఖిల భారత టెన్నిస్ సంఘం (ఐటా) అండర్–18 జాతీయ టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి వై. సాయిదేదీప్య జోడీ నిలకడగా రాణిస్తోంది. చెన్నైలో జరుగుతోన్న ఈ టోర్నీలో భక్తి పర్వాని (గుజరాత్)తో జత కట్టిన సాయిదేదీప్య డబుల్స్ విభాగంలో సెమీఫైనల్‌కు చేరుకుంది. శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో సాయిదేదీప్య–భక్తి పర్వాని జంట 2–6, 7–6, 12–10తో షేక్ హుమేరా (తెలంగాణ)–ఈశ్వరీ సేత్ (గుజరాత్) జోడీపై గెలుపొందింది.

# డీపీఎస్ ఘనవిజయం


కౌశిక్


ఆర్య

**సాక్షి, హైదరాబాద్:** హెచ్‌సీఏ ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్‌లో డీపీఎస్ (నాచారం) స్కూల్ జట్టు ఘనవిజయాన్ని సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సెయింట్ మోజెస్ హైస్కూల్ జట్టుపై 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సెయింట్ మోజెస్ 38.5 ఓవర్లలో 85 పరుగులకు ఆలౌటైంది. డీపీఎస్ బౌలర్లలో నితీశ్ 3 వికెట్లు పడగొట్టగా, ఆర్యన్, మనీశ్, సచిత్ తలో 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌లో సాయి కౌశిక్ (53), ఆర్య (31) రాణించడంతో డీపీఎస్ జట్టు 22.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 86 పరుగులు చేసి గెలిచింది.

# సెమీస్‌లో ఓడిన శ్రీవల్లి రష్మిక

### ఐటీఎఫ్ టెన్నిస్ టోర్నీ



**సాక్షి, హైదరాబాద్:** అంతర్జాతీయ టెన్నిస్ సంఘం (ఐటీఎఫ్) జూనియర్స్ అండర్–18 గ్రేడ్–3 సౌత్ సెంట్రల్ సర్క్యూట్ టెన్నిస్ టోర్నమెంట్‌లో తెలుగు అమ్మాయి శ్రీవల్లి రష్మిక పోరాటం సెమీస్‌లో ముగిసింది. ఈ టోర్నీ ప్రిక్వార్టర్స్‌లో టాప్ సీడ్‌కు షాకిచ్చి ఆకట్టుకున్న రష్మిక సెమీస్‌లో 3–6, 3–6తో ఐదో సీడ్ విక్టోరియా అలెన్ చేతిలో పరాజయం పాలైంది. జింబాబ్వేలో జరుగుతోన్న ఈ టోర్నీ క్వార్టర్స్‌లో రష్మిక 7–5, 6–1తో అనా గ్రాస్‌పై, ప్రిక్వార్టర్స్‌లో 6–4, 6–4తో టాప్ సీడ్ హాల ఖాలేద్ (ఈజిప్ట్)ను కంగుతినిపించింది. అంతకుముందు జరిగిన తొలి రౌండ్‌లో 6–1, 6–1తో కవోమి (జింబాబ్వే)ను చిత్తుగా ఓడించింది.

## భవిష్యం



**మేషం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

**వృషభం:** కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.

**మిథునం:** చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

**కర్కాటకం:** పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

**సింహం:** కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

**కన్య:** ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

**తుల:** ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

**వృశ్చికం:** ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

**ధనుస్సు:** నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

**మకరం:** సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

**కుంభం:** పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

**మీనం:** ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

## తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**

| | |
|---|---|
| ఉచిత గదులు – | ఖాళీ లేవు |
| రూ.50 గదులు – | ఖాళీ లేవు |
| రూ.100 గదులు – | ఖాళీ లేవు |
| రూ.500 గదులు – | ఖాళీ లేవు |

**సేవలు**

| | |
|---|---|
| సహస్రదీపాలంకరణ సేవ | – ఖాళీ లేవు |
| వసంతోత్సవం | –ఖాళీ లేవు |
| ఆర్జిత బ్రహ్మోత్సవం | –ఖాళీ లేవు |

## వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

### హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

26.1°/23.9°

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 37.8 | 29.0 |
| కోల్‌కతా | 31.8 | 29.0 |
| బెంగళూరు | 28.9 | 20.4 |
| ముంబై | 31.5 | 26.0 |
| చెన్నై | 34.1 | 22.2 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట |
|---|---|---|---|
| చిత్తూరు | 34.2/24.5 | తాడేపల్లిగూడెం | 29.4/24.7 |
| తిరుపతి | 34.2/24.5 | విశాఖపట్నం | 28.6/25.8 |
| కడప | 33.3/24.5 | ఖమ్మం | 28.1/19.6 |
| నెల్లూరు | 33.2/26.6 | కాకినాడ | 28.0/26.0 |
| అనంతపురం | 32.3/25.1 | గుంటూరు | 28.0/24.8 |
| నల్లగొండ | 31.2/25.6 | మెదక్ | 27.8/21.8 |
| ఒంగోలు | 31.1/25.8 | విజయవాడ | 27.7/25.4 |
| కర్నూలు | 30.9/25.9 | వరంగల్ | 27.6/24.5 |
| మహబూబ్‌నగర్ | 29.7/24.5 | ఆదిలాబాద్ | 27.0/22.6 |
| శ్రీకాకుళం | 29.5/25.5 | కరీంనగర్ | 26.6/24.4 |
| విజయనగరం | 29.5/25.5 | నిజామాబాద్ | 26.3/24.4 |
| ఏలూరు | 29.4/24.7 | హైదరాబాద్ | 26.1/23.9 |
| రాజమండ్రి | 29.4/24.7 | రంగారెడ్డి | 26.1/23.9 |

## సమాచారం

### జయంతి డెంటల్ హాస్పిటల్ ప్రారంభం



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న రాగం సుజాత, రాగం నాగేందర్ యాదవ్

**గచ్చిబౌలి:** అత్యాధునిక టెక్నాలజీతో అందించే చికిత్స ద్వారా పంటి సమస్యలు పరిష్కరించవచ్చని రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాతయాదవ్ అన్నారు. శుక్రవారం మసీద్‌బండలో జయంతి డెంటల్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మన రాజ్యం రాజకీయ సామాజిక ఉద్యమ వ్యవస్థాపకుడు కటారి శ్రీనివాస్ యాదవ్, టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు జి.శ్రీనివాస్ యాదవ్, గొర్రెల పెంపకం ఫెడరేషన్ చైర్మన్ రాజయ్య యాదవ్, డెంటల్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కొఠారి రాజ మహేందర్, డాక్టర్ హరి, వీరేశం గౌడ్, రాజు, చిన్నా, నారాయణ, రాజశేఖర్, రఘు పాల్గొన్నారు.

### 1న 'సీపీఎస్' రద్దు కోసం మహాధర్నా




ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**హిమాయత్‌నగర్:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో సెప్టెంబర్ 1న మహా ధర్నా, భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు 'సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం తెలంగాణ రాష్ట్రం' తెలిపింది. సభకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిరెడ్డి మట్లాడుతూ... సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ (ఓపీఎస్) విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో మహాధర్నా, బహిరంగసభలు నిర్వహించనున్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పోస్టర్ల ఆవిష్కరణలో ఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్‌గౌడ్, టీయూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షుడు నరేంద్రస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ టీవీ ప్రసాద్, అధ్యక్షుడు రాముక కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు 'రష్యన్ జానపద కథలు' ఆవిష్కరణ

**సాక్షి, సిటీబ్యూరో:** అనిల్ బత్తుల అనువాద రచన 'రష్యన్ జానపద కథలు' పుస్తకావిష్కరణ శనివారం జరగనుంది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 10.30కి ఈ పుస్తకాన్ని చిన్నారి, బబ్లు ఆవిష్కరిస్తారు. అతిథిలుగా ఆర్టిస్టు మోహన్, కుమార్ కూనపరాజు, చైతన్య పింగళి తదితరులు హాజరవుతారు.




### పోలీసు జాబ్ కనెక్ట్‌కు విశేష స్పందన



నియామక పత్రాలు అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ జగన్, ఎస్‌ఐ నాగరాజు

**సనత్‌నగర్:** హైదరాబాద్ సిటీ పోలీస్ జాబ్ కనెక్ట్‌లో భాగంగా బేగంపేట పోలీసులు శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. బేగంపేటలోని పైగా ప్యాలెస్‌లో జరిగిన ఈ జాబ్ కనెక్ట్‌కు నగర వ్యాప్తంగా 250 మంది నిరుద్యోగులు హాజరు కాగా.. 70 మందిని ఎంపిక చేశారు. వారిలో 50 మందికి అప్పటికప్పుడు జాబ్ నియామక పత్రాలు అందజేశారు. మరో 20 మందిని ఫోన్ ద్వారా సంప్రదించి వారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్టు ఆయా కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఇందులో టెక్ మహీంద్ర ఫౌండేషన్, జీ4ఎస్ సెక్యూరిటీ, శుభగృహ, యోమ బిజినెస్ సొల్యూషన్, మ్యాట్రీమోని, బిగ్ సీ మొబైల్స్, ప్రీమియర్ హెల్త్, చోలామండలం, థింకింగ్ కెరీర్, కేఎస్‌ఎస్ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి బేగంపేట ఇన్‌స్పెక్టర్ జగన్, ఎస్‌ఐ నాగరాజు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. మేళా ముగింపు కార్యక్రమానికి బేగంపేట ఏసీపీ రంగారావు హాజరై ఉద్యోగాలు పొందిన వారికి శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు శివకుమార్, రవీందర్, మధు, సాయినాథ్‌రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో నేడు

- **ది జెన్‌క్యూ ఫ్రీడం రైడ్–2017**
  ఉదయం 6 గంటలు
  గచ్చిబౌలి ఇండోర్‌స్టేడియం



- **నృత్యాంజలి– 2017**
  ఉ. 9 గం.,
  ఢిల్లీ పబ్లిక్ స్కూల్, సికింద్రాబాద్
- **అకడమిక్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్**
  ఉ. 9 గం.,
  హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్, బేగంపేట
  ముఖ్య అతిథి: అకున్ సబర్వాల్
- **ఉమెన్ హెల్ప్‌లైన్–181 ఆవిష్కరణ**
  ఉ. 10 గం., డి–బ్లాక్ గ్రౌండ్‌ఫ్లోర్, సెక్రెటరియేట్



- **మట్టి గణేశుల తయారీపై వర్క్‌షాప్**
  ఉ.11 గం., లమకాన్, బంజారాహిల్స్
- **హైదరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో**
  'కిడ్స్ అండ్ కాప్స్' కార్యక్రమం
  మ.2 గం., హరిహర కళాభవన్, సికింద్రాబాద్.
- **వెల్‌వేట్ రెవెల్యూషన్ చిత్రప్రదర్శన**
  మ.2.30 గం., లమకాన్, బంజారాహిల్స్.
- **నో యువర్ యోగా వర్క్‌షాప్**
  మ. 3 గం., అవర్ సాక్రెడ్ స్పేస్, సికింద్రాబాద్



- **డ్రగ్స్, ఆల్కహాల్ వల్ల అనర్థాలపై**
  ఉచిత అవగాహన సదస్సు
  మ. 3 గం., ఆంధ్ర మహిళాసభ



- **ఇల్హామ్ నాటకం**
  రా 7.30 గం.,, లమకాన్, బంజారాహిల్స్
- **భారతీయ పరిరక్షణ ఆధ్వర్యంలో**
  'హూ ఈజ్ ఇన్‌సెక్యూర్ ఇన్ ఇండియా'
  సా. 5.30 గం., బద్రుక కాలేజ్, కాచిగూడ

### నేహెమ్యా శ్రీనివాస్‌రావుకు శాంతిభారత్ పురస్కారం



**రసూల్‌పురా:** విద్య, వైద్య సామాజిక రంగాల్లో 25 ఏళ్లుగా పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు రసూల్‌పురాకు చెందిన నేహెమ్యా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిషప్ నేహెమ్యా శ్రీనివాస్ రావుకు శాంతిభారత్ అవార్డు లభించింది. 71 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం శిఖరం ఆర్ట్ థియేటర్స్ నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ పీఎస్ నారాయణ ఈ అవార్డును ప్రదానం చేశారు. అవార్డు తన సామాజిక సేవ బాధ్యతలను మరింత పెంచిందని నేహెమ్యా పేర్కొన్నారు.

### నేడు 'రేడియో సిటీ' సూపర్ సింగర్ సీజన్-9 గ్రాండ్ ఫైనల్

**శ్రీనగర్‌కాలనీ:** రేడియో సిటీ 91.1 ఎఫ్‌ఎం సూపర్ సింగర్ సీజన్–9 గ్రాండ్ ఫైనల్స్‌కు నేడు హైదరాబాద్ నగరం వేదిక కానుంది. దేశంలో 39 ప్రముఖ నగరాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభదాగి ఉన్న సింగర్స్ తమ గాత్రంతో ఫైనల్స్‌కు చేరారు. మాదాపూర్‌లోని ఇన్‌ఆర్బిట్‌మాల్‌లో శనివారం సాయంత్రం ఫైనల్స్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలకు న్యాయనిర్ణేతలుగా ప్రముఖ సంగీత దర్శకులు భీమ్స్, సాయికార్తీక్, శశాంక్ కార్తీక్ వ్యవహరిస్తారన్నారు. సంగీత ప్రియులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మీ కార్యక్రమాల వివరాలను sakshicitydiary@gmail.comకు మెయిల్ చేయండి.



ఉచితం
హోండా 2 వీలర్
రూ.69,999*
ఫర్నీచర్ కొనుగోలుపై
AUG 11-15
5 DAYS SALE
Upto 80% off
20
ఉచితం
రూ.19,999*
ఫర్నీచర్ కొనుగోలుపై
లియోనియా రిసార్ట్‌లో
2 రాత్రులు 3 రోజులు బస
చెల్లించండి ₹ 1
డౌన్ పేమెంట్
ఫర్నీచర్ ఇంటికి
తీసుకువెళ్ళండి మిగిలినది
24 EMIలలో చెల్లించండి
బోడుప్పల్
షోరూం ఇప్పుడు
ప్రారంభమయింది
డ్రీమ్‌హోమ్ ప్యాకేజ్ : (21 పీస్‌ల సెట్) బాటమ్ డ్రా స్టోరేజ్‌తో కాట్ + సోఫా 3+2+4 కుర్చీలతో డైనింగ్ టేబుల్ + షూ ర్యాక్ + సెంటర్ టేబుల్ + డ్రెస్సింగ్ మిర్రర్ +3 పీస్‌ల కిచెన్ సెట్ + 6 పీస్‌ల బెడ్ షీట్ సెట్ + ఉచితం హోండా 2 వీలర్
HOT BUY
EMI ₹ 3,340
MRP ₹ 1,52,998
₹ 69,999
బెవర్లి సోఫా : 3 సీటర్ + 2 సీటర్ + దివాన్ + 1 పఫ్ఫీ + సైడ్ టేబుల్ (9 సీటర్) + ఉచితం సెంటర్ టేబుల్
MRP ₹ 69,998
₹ 29,999 EMI ₹ 1,431
వెరోనా సోఫా : రిక్లైనర్ సోఫా సెట్ 3+1+1 (5 సీటర్)
MRP ₹ 79,900
₹ 39,999 EMI ₹ 1,908
మాస్కో టేక్‌వుడ్ సోఫాసెట్ : ప్రీమియం ఫ్యాబ్రిక్‌తో
EMI ₹ 859
3+2 (5 seater)
MRP ₹ 38,500
₹ 17,999
3+1+1 (5 seater)
MRP ₹ 42,500
₹ 19,999
లండన్: ఎల్ టైప్ సోఫా (7 సీటర్)
MRP ₹ 65,000
₹ 21,999
EMI ₹ 1,050
యాంటియాక్ : సాలిడ్ ఉడెన్ డైనింగ్ టేబుల్
4 సీటర్ (2 కుర్చీలు + 1 బెంచ్)
MRP ₹ 43,500
₹ 16,999
6 సీటర్ (4 కుర్చీలు + 1 బెంచ్)
MRP ₹ 47,500
₹ 19,999
8 సీటర్ (3 కుర్చీలు + 1 బెంచ్ + ఆర్మ్స్‌తో 2 కుర్చీలు)
MRP ₹ 76,500
₹ 29,999
EMI ₹ 810
డైసీ కాట్
గొప్ప ధర
క్వీన్ సైజ్
MRP ₹ 37,998
₹ 16,999
కింగ్ సైజ్
MRP ₹ 41,998
₹ 18,999
EMI ₹ 811
డైనింగ్ టేబుల్
4 సీటర్
MRP ₹ 30,900
₹ 11,999
6 సీటర్
MRP ₹ 40,900
₹ 15,999
EMI ₹ 572
జెస్సికా : డైనింగ్ టేబుల్
4 కుర్చీలతో
MRP ₹ 18,500
₹ 6,999
6 కుర్చీలతో
MRP ₹ 26,500
₹ 10,999
EMI ₹ 334
గాంజెల్స్ : సింగిల్ బెడ్
ఉచితం రూ. 6,000 విలువ గల పరుపు
MRP ₹ 17,995
₹ 9,999
EMI ₹ 477
ప్రీమియం క్వాలిటీ వార్డ్‌రోబ్ : మెంబ్రేన్ ఫినిష్
ఎక్స్‌ట్రా లార్జ్ సైజ్
2 డోర్
MRP ₹ 32,500
₹ 15,999
4 డోర్
MRP ₹ 46,500
₹ 26,999
EMI ₹ 763
షూ ర్యాక్
ఫెర్న్ : 2 డోర్
MRP ₹ 3,998
₹ 1,999
వీనస్ : 3 డోర్
MRP ₹ 5,998
₹ 2,999
సెంటర్ టేబుల్
క్రిస్టల్
MRP ₹ 5,500
₹ 1,999
మొనాకో
MRP ₹ 9,500
₹ 3,999
Buy 1 Get 1 FREE
మార్చుకోండి
మీ పాత ఫర్నీచర్ 20% వరకు తగ్గింపు
An ISO-9001:2008 Certified Company
BANTIA
Furnitures
Affordable Lifestyles Since 1955
ఉ. 11.00 ముందుగా షాపింగ్ చేయండి మరియు పొందండి అదనంగా 20% డిస్కౌంట్ కూపన్ కోడ్‌ను ఉపయోగించండి : Special20 www.bantia.in
సికింద్రాబాద్ : 040-27841562/63/65 కొంపల్లి : 93905 88000 / 27841563 అత్తాపూర్ : 32956006 / 35957007 కూకట్‌పల్లి : 23059000/32943003
ఎ.ఎస్.రావ్ నగర్ : 27141562 / 9393130908 దిల్‌సుఖ్‌నగర్ : 24556877 / 32954004 జూబ్లీహిల్స్ : 27841563/93931 30921 బోడుప్పల్ : 29704550 / 27841562/63

సాక్షి కూకట్‌పల్లి
హైదరాబాద్
శనివారం | ఆగస్టు | 19 | 2017

# కనులపండువగా శ్రీవారి కల్యాణం


ప్రత్యేక అలంకారణలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి

**మూసాపేట:** వేద మంత్రాల మధ్య.. డప్పు వాయిద్యాల నడుమ.. పచ్చని తోరణాల సాక్షిగా.. శ్రీవారి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. ఫతేనగర్ డివిజన్ వెంకటేశ్వర్‌నగర్‌లోని సగర సంఘం కార్యాలయం ఆవరణంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి కల్యాణోత్సవం శుక్రవారం నిర్వహించారు. మూసాపేట సగర (ఉప్పర) సంఘం ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ 16వ వార్షికోత్సవాలు జరిగాయి. ఉదయం 7 గంటలకు బాలభోగం, 8 గంటలకు హోమాలు, అలంకార అర్చనలు, మధ్యాహ్నం శ్రీవారి కల్యాణోత్సం అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6గంటలకు శ్రీవారి ఉత్సవమూర్తులను కాలనీ పురవీధులలో ఊరేగించారు. కల్యాణోత్సవానికి రాష్ట్ర ఉప్పర సగర సంఘం అధ్యక్షుడు బంగారి నర్సింహ్మసాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎస్పీ వెంకటేశ్‌సాగర్, వార్డు మెంబర్ ఎ.రాజు సాగర్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్టేడియం నిర్మాణ పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న సబిహా బేగం

**మోతీనగర్:** గాయత్రినగర్‌లో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం శుక్రవారం పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆమె వెంట సంక్షేమ సంఘం కార్యదర్శి ఎం.సుదర్శన్ రావు గుప్త, నాయకులు ఉన్నారు.

## పుట్టినరోజు వేడుకలు



**భాగ్యనగర్‌కాలనీ:** తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో



## రోగులకు పండ్లు పంపిణీ


పండ్లు పంపిణి చేస్తున్న విద్యార్థులు

**మూసాపేట:** మూసాపేటలోని పంచశీల స్కూల్ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. పండ్లు సేకరించి కూకట్‌పల్లి శివానంద రిహాబిలిటేషన్‌లోని రోగులకు శుక్రవారం అందజేశారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే సామాజిక స్పృహను కల్గించాలని కార్యక్రమం నిర్వహించామని స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శంకుస్థాపనకు ఏర్పాట్లు షురూ


రోడ్డు చదును పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్, అధికారులు

**బాలానగర్:** ఈ నెల 21న ఫతేనగర్ ఫ్లై ఓవర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్న నేపథ్యంలో అధికారులు ఆఘమేఘాల మీద ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. గురువారం రాత్రి నర్సాపూర్ క్రాస్ రోడ్డు నుంచి ప్రశాంత్‌నగర్ వరకు రోడ్లను శుభ్రపరిచి ప్యాచ్ వర్కును పూర్తి చేశారు. శుక్రవారం రోడ్డుకు మరో పక్కవైపున ఉన్న గుంతలను పూడ్చి మట్టితో సరిచేశారు. పనులను కార్పొరేటర్ సతీష్ గౌడ్ పర్యవేక్షించారు. జీహెచ్‌ఎంసీ డీఈ రాజు, సాయినాథ్ గౌడ్, బి.సురేందర్ నాయుడు ఉన్నారు.

### సిద్ధమవుతున్న శ్రేణులు

మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఫ్లైఓవర్ నిర్మాణం శంకుస్థాపన అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నారు. టీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటుచేసుకుని సభను విజయవంతం చేయటానికి కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. కార్పొరేటర్ పండా ల సతీష్ గౌడ్ కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు.

## ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

**బాలానగర్:** శ్రావణమాసం చివరి శుక్రవారం కావటంతో ఫతేనగర్‌లోని పైప్‌లైన్ రోడ్డులోని శ్రీకనకదుర్గాదేవి, శీతలాదేవి, కాళికాదేవి అమ్మవార్ల ఆలయానికి మహిళా భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయంలో అమ్మవార్లకు గాజులతో ప్రత్యేక అలంకరణతో కుంకుమ పూజలు, అన్నదానం, సాయంత్రం అమ్మవారి విగ్రహ ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ అర్చకుడు దోర్బాల కాశీనాథ శర్మ తెలిపారు.

## అమ్మవారి సేవలో కావ్యరెడ్డి



అమ్మవారి పూజలో పాల్గొన్న
కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి, భక్తులు

**కూకట్‌పల్లి:** చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 3 లోని శ్రీ లక్ష్మి గణపతి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి బాలాజీనగర్ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గోవా ట్రిప్పు.. ఫుల్ ఎంజాయ్..

**కూకట్‌పల్లి:** కూకట్‌పల్లికి చెందిన కుర్మయ్యగారి సత్యనారాయణ రావు, ఎంఎస్ కమలాకరరావు కుటుంబాలు వారం రోజుల పాటు గోవా ట్రిప్పులో సందడి చేశారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాలకు చెందిన సభ్యులు గోవాలోని కలంగేట్, అర్జున బీచ్, వాస్కో డిగామా బీచ్‌లతో పాటు సెయింట్ ఫ్రాన్సిస్కో చర్చిని సందర్శించారు. ఈ సందర్భంగా పలు పర్యాటక ప్రాంతాల్లో తమ కుటుంబ సభ్యులతో కలిసి ట్రిప్పును సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా కమలాకర్‌రావు జన్మదిన వేడుకలను రెండు కుటుంబాలకు చెందిన వారు ఎంతో సంతోషంగా నిర్వహించారు.

– కుర్మయ్యగారి సత్యనారాయణ రావు,
కూకట్‌పల్లి నివాసి
(కూకట్‌పల్లి డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)





## కేపీహెచ్‌బీ రైతుబజార్‌లో కూరగాయల ధరలు...

**కేపీహెచ్‌బీ కాలనీ:** (కేజీ రూపాయల్లో) టమాటా 43, వంకాయ 23, బెండకాయ 23, పచ్చిమిర్చి 24, బజ్జీ మిర్చి 28, కాకరకాయ 20, బీరకాయ 23, క్యాబేజి 15, ఫ్రెంచిబీన్స్ 28, క్యారెట్ 43, క్యాలీఫ్లవర్ 13, దొండకాయ 18, ఎఫ్.బీన్స్ 41, సీ.బీన్స్ 21, బీట్‌రూట్ 23, క్యాప్సికమ్ 33, బంగాళదుంప 14, కీరా 15, దోస 16, సొరకాయ 15, పొట్లకాయ 15, కందగడ్డ 23, జి.ఆనియన్ 43, డి.ఆనియన్ 26, అరటి 8–10, చామ 25, ర్యాడిష్ 3–4, పొటాటో –30, గుమ్మడికాయ 13 , బొప్పాయి 20.

## నేడు క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన

**కేపీహెచ్‌బీ కాలనీ:** కేపీహెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని వసంత్‌నగర్ కాలనీ న్యూలైబ్రరీ భవనంలో శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు మహిళలకు ప్రత్యేకంగా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కొడాలి శ్రీనివాస్ తెలిపారు. బసవతారకం ఆసుపత్రిలో రేడియేషన్ ఆంకాలజీ, ఇంటర్నల్ మెడిసిన్ నిపుణురాలైన డాక్టర్ అపర్ణా సూర్యదేవర కార్యక్రమంలో పాల్గొని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మహిళల్లో క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యలు వంటి పలు అంశాలపై అవగాహన కల్పించనున్నారు.

(కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

## శని, ఆదివారం పశువుల సంత...

**మోతీనగర్:** వారానికి రెండురోజులైన శని, ఆదివారాలు మూసాపేట డివిజన్ బబ్బుగూడలో పశువుల సంత కొనసాగుతుంది. ఈ సంత నర్సింగ్ యార్డు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. నగరంతో పాటు పలు జిల్లాల రైతులు ఇక్కడ పశువుల కొనుగోలు అమ్మకాలు చేస్తుంటారు.

### రేపు సెంట్రల్ అల్లాపూర్ సంక్షేమ సంఘం ఎన్నికలు

సెంట్రల్ అల్లాపూర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం స్థానిక ఆల్ ఆంధ్రాస్ హైస్కూల్‌లో జరగనున్నాయి. అధ్యక్ష బరిలో ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఉదయం 8 నుంచి 2 గంటల వరకు ఎన్నికలు, అనంతరం కౌంటింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు. ఎన్నికల అధికారిగా సంఘం సురేందర్‌గౌడ్ వ్యవహరించనున్నారు.

## పబ్లిక్ డిమాండ్

### మందుబాబుల జోరు





**ఆల్విన్‌కాలనీ:** కూకట్‌పల్లి ఆల్విన్‌కాలనీ జలకన్య సెంటర్‌లోని పార్కు తాగుబోతులకు అడ్డాగా మారింది. అసాంఘిక శక్తులు రాత్రివేళల్లో పార్కులో చేరి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. చీకటి పడితే మహిళలు అటు వైపునకు రావాలంటేనే ఇబ్బంది పడుతున్నారు. పార్కులోకి మందుబాబులు రాకుండా చర్యలు తీసుకోవాలి.

– రంగారావు, ఆల్విన్ కాలనీ నివాసి
(ఆల్విన్‌కాలనీ డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)

### నీటి వృథాను అరికట్టండి





**భాగ్యనగర్‌కాలనీ:** హైదర్‌నగర్ డివిజన్‌లోని భాగ్యనగర్ కాలనీలోని పద్మావతి ప్లాజా వద్ద తాగునీరు లీకేజీ అయ్యి రోడ్లపై పారటంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నీటి వృథాను అరికట్టాల్సిన అవసరం ఉంది.

–బాలస్వామి, జయానగర్ కాలనీ
(హైదర్‌నగర్ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

### వైన్‌షాపు వద్ద ట్రాఫిక్ ఇక్కట్లు





**మూసాపేట:** ఖైత్లాపూర్ సమీపంలోని గాయత్రి వైన్స్ వద్ద రాత్రి సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. వైన్‌షాపు వద్దకు వచ్చేవారు రోడ్డుపైనే వాహనాలను నిలపడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. డివైడర్లపై, రోడ్‌కు ఇరువైపులా కూ ర్చొని మద్యం తాగటంతో అటువైపు వెళ్లాలం టే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

– కిరణ్, మూసాపేట నివాసి
(మూసాపేట వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

### అధ్వానంగా రోడ్డు





**కేపీహెచ్‌బీకాలనీ:** కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లోని ఆర్‌టీఏ కార్యాలయం రోడ్డు గుంతలమయంగా మారింది. ద్విచక్రవాహనాలు సైతం ఈ రోడ్డులో ప్రయాణించాలంటే ఇబ్బందికరంగా ఉంది. అధికారులు ఆర్‌టీఏ కార్యాలయం రోడ్డుపై ప్రత్యేక దృష్టిసారించి గుంతలను పూడ్చాలని కోరుతున్నాం.

– దామోదర్ రెడ్డి, జయానగర్‌కాలనీ
(కేపీహెచ్‌బీకాలనీ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

## డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48167 నంబర్‌లో సంప్రదించండి.

# శ్రావణ శుక్రవారం.. ప్రత్యేక పూజలు




కుంకుమ పూజలు నిర్వస్తున్న భక్తులు, ప్రత్యేక అలంకారణలో శ్రీ భ్రమరాంబ మాత




వివిధ రకాల పూల అలంకరణతో అమ్మవారు, శ్రీ వేంకటేశ్వస్వామి దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలు

**కూకట్‌పల్లి/ఓల్డ్ బోయిన్‌పల్లి/ఆల్విన్‌కాలనీ:** శ్రావణ మాసం చివరి శుక్రవారం హస్మత్ పేటలోని శ్రీ విజయదుర్గ మాతా ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

**ఆల్విన్‌కాలనీలో..** శ్రావణ చివరి శుక్రవారం పురస్కరించుకొని కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్‌కాలనీ శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో కొలువుదీరిన శ్రీభ్రమరాంబ మాతకు వివిధ రకాల ఫలాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు, శ్రీ లలితా సహస్రనామ పూజలు స్వామివారికి లక్ష బిళ్వార్చన పూజలు ఘనంగా నిర్వహించారు.

కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీలోని శ్రీ మదల్మేర్ మంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పరిసర ప్రాంతాలు భక్తులతో సందిడిగా మారాయి. శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ దేవికి తామర పుష్పాలతో లక్ష పుష్పార్చన, లక్ష్మీ దేవికి సామూహిక కుంకుమార్చనలు, సహస్రనామ పూజలు, కోలాటాలతో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు విచ్చేసి ఘనంగా నిర్వహించుకున్నారు.

## సర్వాయి పాపన్న జీవితం నేటి తరానికి ప్రేరణ



పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాచమల్ల శేఖర్‌గౌడ్

**మూసాపేట:** స్వయం పాలన, ఆత్మగౌరవ నినాదానికి ఆద్యుడైన సర్దార్ సర్వాయి పాపన్న జీవితం నేటి తరానికి ప్రేరణ కావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మూసాపేటలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలో ఆయన పాల్గొన్నారు. సాధారణ కల్లు గీత కార్మిక కుటుంబంలో జన్మించిన పాపన్న స్థానికంగా పెత్తందారులు, భూస్వాముల దోపిడీకి, వారి ఆరాచకాలకు వ్యతిరేకంగా పోరాడటంతో ఆయన ప్రస్థానం మొదలైందన్నారు. రాజ్య పాలనలో భాగస్వాములమైతే తప్ప అణగారిన వర్గాలు సగర్వంగా జీవించలేవని, మూడు శతాబ్ధాల క్రితమే సైద్ధాంతిక భూమికను ఉద్భోదించిన మహానీయుడని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, ట్యాంక్‌బండ్‌పై విగ్రహం ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నేతలు రాచమల్ల శేఖర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, నాగిరెడ్డి, రమేశ్‌గౌడ్, పాండుగౌడ్, సతీష్‌రెడ్డి, సుభాష్‌గౌడ్, స్వరూప, మంగమ్మ, సత్యనారాయణగౌడ్, ప్రభాకర్, వినోద్‌గౌడ్ గణేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పర్యటన



**మియాపూర్:** హాఫీజ్‌పేట్‌లోని మదీనాగూడలో మాదాపూర్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ నాయకులతో కలిసి శుక్రవారం పర్యటించి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మదీనాగూడలోని హనుమాన్ యూత్ వద్ద కొద్ది రోజుల నుంచి డ్రైనేజీ సమస్య నెలకొంటుందని కాలనీవాసులు కార్పొరేటర్‌కు వివరించారు. స్పందించిన ఆయన.. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. స్థానికులు శ్రీనివాస్, మల్లేష్, రమేష్, శంకర్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



కొత్తపల్లి సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న తూము శ్రావణ్‌కుమార్

**మూసాపేట:** విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి శుక్రవారం కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ నష్టపరిహారంగా రూ.6 లక్షల చెక్కును అందజేశారు. ఒరిస్సాకు చెందిన కొత్తపల్లి సూర్యనారాయణ మూసాపేటలో నివసిస్తూ కేపీహెచ్‌బీ కాలనీలోని ఒక భవనంలో పనిచేస్తూ గురువారం విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌లు కలిసి భవన యజమానితో చర్చించి బాధిత కుటుంబానికి ఆరు లక్షల రూపాయల్లో 50 వేల రూపాయలు నగుదు, 5.5లక్షల రూపాయలను చెక్కు రూపంలో కుటుంబ సభ్యులకు ఇచ్చేలా మాట్లాడారు. నేతలు పి.బాబురావు, హరినాథ్, దారాసింగ్, నారాయణ రావు, తిరుపతిరావు, మోహన్‌రావు, తుకారాం, ఎజాజ్ పాల్గొన్నారు.



కూకట్‌పల్లి సర్కిల్ జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్‌లోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో శుక్రవారం కార్పొరేటర్ లక్ష్మీబాయి, టీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధవరం రామారావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. – కూకట్‌పల్లి



## బిల్డర్ సునీల్‌రెడ్డి నివాసంపై ఐటీ దాడులు

**కేపీహెచ్‌బీకాలనీ:** భవన నిర్మాణ రంగంతో పాటు వ్యాపార రంగంలో కొనసాగుతున్న సునీల్‌రెడ్డికి చెందిన నివాసంలో ఆదాయ పన్నుశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. నెల్లూరు జిల్లాకు చెందిన సునీల్‌రెడ్డి బెంగుళూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో భవన నిర్మాణ రంగంలో కొనసాగుతున్నారు. రెండు రాష్ట్రాల్లోను ప్రభుత్వ కాంట్రాక్టులు నిర్వహించే పలువురు గుత్తేదారులతో భాగస్వామ్యంలో సునీల్‌రెడ్డి వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. కేపీహెచ్‌బికాలనీలోని శ్రీనివాసం అపార్టుమెంట్‌లో నాల్గో అంతస్థులోని సునీల్‌రెడ్డి ఫ్లాట్‌లో గురువారం నుంచి శుక్రవారం వరకు పదిమంది అధికారులు సోదాలు నిర్వహించారు. దాడుల అనంతరం తిరిగి వెళ్లే సమయంలో పలు దస్తావేజులు, పత్రాలను తమతోపాటు తీసుకువెళ్లినట్లు తెలిసింది. దాడులపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆదాయపుపన్ను శాఖ అధికారులు స్పందించలేదు.

## అన్ని కాలనీల్లో ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తాం..

**కూకట్‌పల్లి:** ఎల్‌ఈడీ వీధి దీపాల ఏర్పాటుతో కరెంటు వాడకం తక్కువ అవుతుందని, డివిజన్ పరిధిలో అన్ని కాలనీల్లో ఈ ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తున్నట్లు బాలాజీనగర్ కార్పొరేటర్ పన్నాల కావ్య రెడ్డి తెలిపారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 2, 3లోని ఈడబ్ల్యూఎస్‌లో ఎల్‌ఈడీ దీపాలను ఏర్పాటును ఆమె పరిశీలించారు. వార్డు సభ్యులు పట్లోళ్ల సాయినాథ్‌రెడ్డి, ప్రభాకర్ గౌడ్, తులసిరెడ్డి, శోభ నాయకులు రాజిరెడ్డి, శీలం రమేష్, మహేష్, పుల్లారావు, స్వరూప ఉన్నారు.

## నేడు తట్టు-రూబెల్లా వ్యాక్సినేషన్

**బాలానగర్:** నేడు శంషీగూడ, ఎల్లమ్మబండ, కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు తట్టు-రూబెల్లా వ్యాక్సినేషన్ వేయనున్నట్లు బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చందర్ తెలిపారు.

## సమస్యలపై కార్పొరేటర్ ఆరా..



**భాగ్యనగర్‌కాలనీ:** హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నందమూరి నగర్ కాలనీలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ జానకి రామరాజు పాదయాత్ర నిర్వహించారు. కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ వీధి దీపాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఖదీర్, బాలయ్య, మహేష్, సలీం, శ్రీను, ముజ్జు, దానయ్య, శ్రీకాంత్, రాజు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి మల్కాజిగిరి

హైదరాబాద్

శనివారం । ఆగస్టు । 19 । 2017




## న్యూస్ బాక్స్

### తైబజార్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మల్లికార్జున నగర్ ప్రాంతంలో శనివారం తైబజార్ (వారాంతపు సంత) జరుగుతుంది.

**వైద్యసేవలు**

అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రులలో శనివారం చిన్న పిల్లలకు టీకాలు, దంత పరీక్షలు, జనరల్ చికిత్సలు, కంటి పరీక్షలు నిర్వహిస్తారు.

### వైభవంగా శ్రీనివాస కల్యాణం



శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

**గౌతంనగర్:** గౌతంనగర్ దుర్గా భవాని ఆలయంలో శుక్రవారం శ్రీనివాస కల్యాణం కమనీయంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం చేశారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీనివాసుడికి కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### విద్యుత్ వృథా..



మౌలాలిలో పట్టపగలు వెలుగుతున్న వీధి దీపం

**మౌలాలి:** మౌలాలిలో పట్టపగలు విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. ఓవైపు విద్యుత్ వృథా అవుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

### ఘనంగా సుదర్శన మహాయజ్ఞం

**అల్వాల్:** అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీ లక్ష్మి సుదర్శన మహాయజ్ఞం ఘనంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజా గోపాల్ సైంచార్, ఈఓ విఠలయ్య, ధర్మకర్తలు లావణ్య, కవిత, బి. మధుసూదన్‌రెడ్డి, సంపత్ ఆచార్యులు శర్మ, సురేందర్‌రెడ్డి, రామకృష్ణలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో



**సాక్షి మీ సేవలో...**

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

అల్వాల్: 95539 55674, మల్కాజిగిరి: 97053 47199

నేరేడ్‌మెట్: 95539 55674, , మౌలాలి: 81213 14143

గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713


# 'గ(ఘ)ణ' సంకల్పం..
# పర్యావరణ హితం!

**పుష్కరకాలంగా మట్టి గణపతుల ఏర్పాటు**

- గంగానది మట్టితో విగ్రహం తయారీ
- దీనదయాల్‌నగర్‌లో 32 అడుగుల భారీ గణనాథుడు సిద్ధం
- మెరుగులు దిద్దుతున్న కోల్‌కత కళాకారుల బృందం

**నేరేడ్‌మెట్:** ప్లాస్టిక్‌మయంగా మారిన నేటి కాలంలో మట్టి గణపతితో పర్యావరణానికి ఊపిరిలూదుతున్నారు వినాయకనగర్ డివిజన్ పరిధిలోని దీనదయాళ్‌నగర్‌లోని 'గణ ఫ్రెండ్స్' అసోసియేషన్. ఘనమైన సంకల్ప బలానికి అనిర్వచనీయమైన భక్తిభావాన్ని మేళవించి మట్టి గణపతితో సమాజ హితానికి పుష్కర కాలంగా బాటలు వేస్తున్నారు. గత 12ఏళ్లుగా నిర్విఘ్నంగా భారీ మట్టిగణపతిని ఏర్పాటు చేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. పవిత్ర గంగానది నుంచి తీసుకువచ్చిన మట్టితో దీనదయాళ్‌నగర్‌లో 32 అడుగుల భారీ మట్టి గణపతి తయారీ తుదిదశకు చేరుకున్నది. కోల్‌కట కళాకారుల బృందం ఆధ్వర్యంలో సింహవాహన ఆశీనుడైన ఏకదంతుడి విగ్రహం సిద్ధమవుతోంది.

**కమలానంద భారతిస్వామి పూజతో తయారీ ప్రారంభం**

ఈ ఏడాది జూన్ 4వ తేదీ హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు కమలానంద భారతిస్వామి పూజతో మట్టి గణపతి విగ్రహ తయారీ ప్రారంభమైంది. 11రోజులు పూజలు నిర్వహించి ఏర్పాటు చేసిన ప్రాంతంలో భారీ మట్టి గణపతిని ట్యాంకర్ల ద్వారా తీసుకువచ్చిన నీటితో నిమజ్జనం చేస్తారు. అనంతరం ఆ మట్టిని కాలనీవాసులు ఇళ్లకు తీసుకువెళతారు.



తుది మెరుగులు దిద్దుకుంటున్న సింహ వాహన మట్టి గణపతి

### మూడు రకాల మట్టి...

భారీ వినాయకుడి విగ్రహం తయారీకి మూడు రకాల మట్టిని వినియోగిస్తున్నారు. పవిత్ర గంగానది నుంచి, కోల్‌కటలోని చెరువు మట్టితోపాటు ముల్తానీమట్టిని విగ్రహం తయారీలో వినియోగిస్తున్నారు. కోల్‌కటకు చెందిన దేవదాసు కళాకారుల బృందం విగ్రహం తయారు చేస్తున్నది.

### పర్యావరణానికి మేలు



పర్యావరణానికి మేలు చేయాలనే ఉద్దేశంతో మట్టి గణపతిని ఏర్పాటు చేస్తున్నాం. కాలనీ ప్రజలు, అసోసియేషన్ సభ్యుల సహకారంతో విజయవంతంగా కొనసాగిస్తున్నాం.

–కిరణ్, గణఫ్రెండ్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు

### నేపథ్యం ఇదీ..

దీనదయాల్‌నగర్‌లో 2003 సంవత్సరంలో గణఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటైంది. కాలనీవాసుల తోడ్పాటుతో అప్పటి నుంచి గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. పర్యావరణానికి హాని కలుగకుండా మట్టి గణపతిని ఏర్పాటు చేయాలని సంకల్పించారు. వీరికి కాలనీలోని పెద్దలు, స్నేహితులు అండగా నిలవడంతో ఇక అప్పటి నుంచి దాదాపు పన్నెండేళ్లుగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు.

**2013లో భారీ మట్టి వినాయకుడు...**

2013 సంవత్సరం వరకు మామూలు సైజులో మట్టి గణపతిని ఏర్పాటు చేయగా.. నాలుగేళ్లుగా 30, 31, 32 అడుగుల ఎత్తుతో భారీ మట్టి వినాయకుడిని ఏర్పాటు చేస్తున్నారు.

### రసాయనాలు లేని రంగులు



రసాయనాలు హానికరం కాబట్టి సాధారణ రంగులనే వాడుతున్నాం. దాదాపు మూడు ట్రాక్టర్ల మట్టితో విగ్రహాన్ని తయారు చేశారు.

–శ్రావణ్, గణఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



హనుమాన్‌పేట్ కమ్యూనిటీ హాల్‌లో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

**గౌతంనగర్:** లోక కల్యాణార్థం హనుమాన్‌పేట్ కమ్యూనిటీ హాలులో శ్రీ మణిద్వీపం చారిటబుల్ ట్రస్ట్, చైతన్య మహిళామండలిల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతంను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ మణిద్వీపం చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సుధ, లక్ష్మి, విజయలక్ష్మి, పార్వతి, చైతన్య మహిళ మండలి ప్రతినిధులు సీతమ్మ, రాజేశ్వరి, ప్రభ, నాగరాణి పాల్గొన్నారు.

**సంతోషిమాత ఆలయంలో..**

**మల్కాజిగిరి:** ఓల్డ్ మల్కాజిగిరిలోని సంతోషిమాత ఆలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, అర్చన చేశారు. సంతోషిమాత వ్రతం ఆచరించిన మహిళలు ఉద్యాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ మంజులగౌడ్‌లు అమ్మవారిని దర్శించుకున్నారు.

**మౌలాలిలో..**

**మౌలాలి:** శ్రావణ శుక్రవారం సందర్భంగా మౌలాలిలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

# హక్కుల కోసం పోరాడిన యోధుడు పాపన్నగౌడ్

## ఓల్డ్ అల్వాల్‌లో ఘనంగా సర్దార్ జయంతి వేడుకలు



ఓల్డ్ అల్వాల్‌లో పాపన్న జయంతి వేడుకల్లో గౌడ సంఘం నాయకులు



మల్కాజిగిరి చౌరస్తాలో.. సర్కిల్ గౌడ సంఘం నాయకులు

**అల్వాల్:** అల్వాల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఓల్డ్ అల్వాల్‌లో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కో ఆప్షన్ సభ్యురాలు గౌట్టిముక్కల జ్యోతి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భువనగిరి, కిలాషపురం, వరంగల్ కోటల్లో రాజ్యాలు స్థాపించి మొగలాయి చక్రవర్తులకు వ్యతిరేకంగా పోరాడి నిజాం పాలకులకు వ్యతిరేక ఉద్యమాన్ని పాపన్నగౌడ్ ప్రారంభించారన్నారు. ఆ కాలంలోనే తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల వారి హక్కుల కోసం సాయుధ పోరాటం చేసిన యోధుడన్నారు. పాపన్నగౌడ్ ఆదర్శంగా బలహీన వర్గాల హక్కుల కోసం యువత పోరాడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు గణేష్‌గౌడ్, ప్రకాష్ గౌడ్, అంజయ్యగౌడ్, శ్రీన గౌట్టిముక్కల శ్రీనివాస్‌గౌడ్, కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పాపన్న సేవలు చిరస్మరణీయం

**మల్కాజిగిరి:** తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం మల్కాజిగిరి ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద సంఘం నాయకులు స్వామి గౌడ్, సీఐటీయూ నాయకుడు శ్రీనివాస్, కేవీపీఎస్‌నాయకుడు కృపాసాగర్ తదితరులు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో లింగం, కృష్ణ, యాదగిరి, రమేష్, సుధాకర్, లక్ష్మణ్, జంగయ్యలు పాల్గొన్నారు. మల్కాజిగిరి సర్కిల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో జయంతి వేడుకలు నిర్వహించి సర్వాయి పాపన్నకు సంఘం నాయకులు నివాళులు అర్పించారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

**మల్కాజిగిరి:** ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వాలు పలు పథకాలు ప్రవేశపెట్టినా ఇంకా నిరుపేదలు వైద్యం పొందడానికి ఇబ్బందిపడుతున్నారని ఎమ్మెల్సీ రాంచందర్ రావు తెలిపారు. శుక్రవారం ఉప్పరిగూడ రాజానగర్‌లో బీజేపీ ఎక్స్ సర్వీస్‌మెన్ సెల్ రాష్ట్ర విభాగం కోకన్వీనర్ గోపు రమణారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు బాబూసింగ్‌లు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు వైద్యం అందేలా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. శిబిరంలో గ్యాస్ట్రో, కార్డియాలజీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మ్యాన్‌కైండ్ ఆస్పత్రి యజమాని డాక్టర్ చేతన్ మహాజన్, బీజేపీ నాయకులు ఆనంద్, రామకృష్ణ, తులసీరామ్, ఎన్‌జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్లు పంపిణీ



కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా

**మౌలాలి:** మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా అన్నారు. శుక్రవారం మౌలా లి డివిజన్‌లోని భరత్‌నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మహిళలకు 12 కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అమీనుద్దీన్, మోహన్‌గౌడ్, రిజ్వాన్, శంకర్, మసూద్, సునందరావు, సాదిక్, అన్నమ్మ, లలిత, పోచమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో కార్పొరేటర్ పర్యటన



ఇంద్రనగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ సబిత

**అల్వాల్:** వెంకటాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్‌లో కార్పొరేటర్ సబిత కిషోర్ సర్కిల్ అధికారులతో కలిసి శుక్రవారం పర్యటించారు. కాలనీలో నెలకొ న్న సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సమస్యల పరిష్కరించడంలో ముందుండాలని ఈ సందర్భంగా అధికారులకు కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో నాయకు లు అనిల్ కిషోర్‌గౌడ్, మోసిన్, సుదేశ్, ఏఈ బాను, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రావ్, జలమండలి మేనేజర్ చంద్ర ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



ఉషారాణి

**మల్కాజిగిరి:** వివాహిత అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్ఐ మన్మధకుమార్ కథనం ప్రకారం..మౌలాలి రాఘవేంద్ర కాలనీకి చెందిన ఉషారాణి(32) ప్రైవేట్ ఉద్యోగి. ఈ నెల 7వ తేదీ ఇంటి నుంచి విధులకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. పలుచోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో భర్త శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. గతంలో కూడా ఐదు రోజుల తర్వాత తిరిగి వచ్చిందని కుటుంబ సభ్యులు చెప్పారని ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## చిన్నపాటి వర్షానికే..



భరత్‌నగర్‌లో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

**మౌలాలి:** చిన్నపాటి వర్షానికే మౌలాలి డివిజన్‌లోని భరత్‌నగర్ చౌరస్తాలో రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోతోంది. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందిపడ్డారు. గత కొంతకాలంగా చౌరస్తాలో రోడ్డు అధ్వానంగా మారినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వల్లే గుంతలలో వర్షపునీరు నిలిచిపోతోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు మరమ్మతులు చేపడతామని హామీలు ఇచ్చారే తప్ప నేటి వరకు చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

# తప్పిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు అప్పగింత



రాజ్‌కుమార్ జోషి (మధ్యలో వ్యక్తి)ని అన్నకు అప్పగించిన ఎస్ఐ సంజీవరెడ్డి

**మల్కాజిగిరి:** జమ్మూ కశ్మీర్‌కు చెందిన ఓ వ్యక్తి తప్పిపోయి పోలీసుల సహాయంతో తిరిగి కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు. మల్కాజిగిరి పీఎస్ సబ్ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి కథనం ప్రకారం...జమ్మూకశ్మీర్ జిల్లా అలోరా గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ జోషి(30) మానసిక స్థితి సరిగా లేదు. ఈ నెల 14వ తేదీ మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో స్థానిక పోలీసులు స్టేషన్‌కు తీసుకొని వచ్చారు. గతంలో సైన్యంలో పని చేసిన సంజీవరెడ్డి అతని భాషను అర్థం చేసుకొని జోషి చెప్పిన ఊరిని గూగుల్ ద్వారా గుర్తించి సంబంధిత ప్రాంత పోలీసులతో సంప్రదించాడు. అక్కడి పోలీసులు అలోరా గ్రామానికి వెళ్లి విచారించడంతో రాజ్‌కుమార్‌జోషి అన్న అశోక్‌కుమార్ జోషి తమ్ముడు తప్పిపోయిన విషయాన్ని తెలిపాడు. వాట్సప్ ద్వారా ఎస్ఐ రాజ్‌కుమార్ ఫొటో పంపించడంతో అశోక్‌కుమార్ జోషి తమ్ముడిని గుర్తించాడు. దీంతో శుక్రవారం మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో అశోక్‌కుమార్‌జోషికి రాజ్‌కుమార్‌ను అప్పగించారు. స్థానిక పోలీసులకు ఆయన అభినందనలు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం



**అల్వాల్:** స్వీటు షాపునకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అల్వాల్ శ్రీ కృష్ణ నిలయంలో నివాసముండే గోవర్ధన్ ధరమ్ దాసాని(49) గురువారం మిఠాయి దుకాణానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి ఉదయం 10 గంటలకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా అతని ఆచూకీ లభించలేదు. ఈ మేరకు భార్య కోమల్ ధరమ్ శుక్రవారం అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# విద్యాదానం గొప్పది



ట్యూషన్‌లో పిల్లలకు పాఠాలు చెబుతున్న యమున

**గౌతంనగర్:** అన్ని దానాలలోకి విద్యాదానం గొప్పదని గ్లోబల్ ఏంజిల్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు యమునాపాఠక్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో గౌతంనగర్ డివిజన్ ఇందిరానెహ్రూనగర్‌లో బస్తీ పిల్లలకు ఉచిత ట్యూషన్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచే విలువలతో కూడిన విద్యను అందించాలని అన్నారు. రానున్న రోజులలో తమ సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు యమున పేర్కొన్నారు.

సాక్షి మేడ్చల్
హైదరాబాద్
శనివారం । ఆగస్టు । 19 । 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206;

## న్యూస్ బాక్స్

### మీసేవా కేంద్రం సీజ్

ఘట్‌కేసర్: పోచారంలోని మీ సేవాకేంద్రాన్ని రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ఏప్రిల్ నెలలో పోచారంలోని మీసేవా కేంద్రం నుంచి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చారని ఫిర్యాదు రావడంతో రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి నివేదికను ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు మీసేవా కేంద్రాన్ని సీజ్ చేశారు. యాజమాని మహమ్మద్ అనిపాషాపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

### వైభవంగా స్వామివారి కల్యాణోత్సవం

కీసర: శ్రావణమాస ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కీసరగుట్ట స్వామివారి కల్యాణోత్సవాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఉదయం దేవాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అనంతరం క్షీరాభిషేకం చేశారు. అదేవిధంగా ఆలయంలో సత్యనారాయణ వ్రతాన్ని కుడా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ పూజలో ఆలయ చైర్మన్ తటాకం వెంకటేశ్, ఈఓ సంధ్యారాణి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

మేడ్చల్: జిల్లాలో ఉత్తమ అధికారిగా ఎంపికైన మేడ్చల్ తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డిని పట్టణ టీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

### పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించాలి



పూడూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

మేడ్చల్‌రూరల్: మండలంలోని పూడూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవంతి, గ్రామ కార్యదర్శి మంగతాయారు, వార్డు సభ్యులు వెంకటేశ్, ప్రధానోపాధ్యాయుడు చిదంబరం, ఏఎన్ఎం, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

# నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలు తప్పవు

**సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఎంవీ రెడ్డి**




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి

కీసర: మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలెక్టర్ ఎంవీ రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో హరితహారం క్రింద 40 వేల మొక్కలను తప్పకుండా నాటి వాటిని సంరక్షించాలన్నారు. నిర్లక్ష్యం చేసిన సర్పంచ్‌లకు, కార్యదర్శులకు సోకాజ్ నోటీసులు, చెక్ పవర్ రద్దు, అవసరమైతే మరింత కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ క్రింద హరితహారం పథకానికి వచ్చే నిధులకు సంబంధించి గ్రామ స్థాయిలో పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా స్థాయి అధికారులకు సూచించారు. హరితహారంలో ముందంజలో ఉన్న నాగారం గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి, గ్రామకార్యదర్శి వెంకటరెడ్డిలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. గ్రామాల వారిగా 7 కమిటీలు తయ్యారు చేసిన నివేదికలను ఆన్‌లైన్‌లో పెట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు ఆదాయాన్ని పెంచుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆదాయాలను పెంచుకునే విధంగా ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన జి.ఓలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న డీపీఓ సురేష్‌మోహన్, ఈఓపీఆర్‌డీలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక గ్రామాల్లో వైకుంఠథామం, స్మృతివనాలను అభివృద్ధి చేయాలని సర్పంచ్‌లకు, అధికారులకు సూచించారు. స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా ఇంటింటికీ మరుగుదొడ్డిని నిర్మించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సమావేశంలో డీపీఓ సురేష్‌మోహన్, జిల్లా అధికారులు కౌరిల్యా, ఉపేందర్‌రెడ్డి, ఉషారాణి, జెడ్పీటీసీ రమాదేవి, ఎంపీపీ సుజాత, వైస్‌ఎంపీపీ స్వప్న, ఎంపీడీఓ వినయ్‌కుమార్, తహసీల్దార్ వెంకట ఉపేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటాలి



పూల మొక్కలను దుకాణుదారులకు అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీనారాయణ



ఘణాపూర్‌లో నిర్వహించిన హరితహారంలో సర్పంచ్ చిలుగూరి పావని

ఘట్‌కేసర్: మండలంలోని అన్నోజిగూడలో శుక్రవారం హరితహారంలో భాగంగా దుకాణాల యాజమానులకు పూల మొక్కలు పోచారం సర్పంచ్ లక్ష్మీనారాయణ అందజేశారు. అదేవిధంగా ఘణాపూర్ గ్రామంలోని ఎన్‌టీపీసీ కంపెనీ వద్ద సర్పంచ్ చిలుగూరి పావనీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బిక్కూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రె పిల్లలను పరిశీలించిన అధికారులు



గౌడవెల్లిలో గొర్రెలను పరిశీలిస్తున్న లక్ష్మారెడ్డి

మేడ్చల్: గొల్లకురుమలకు ప్రభుత్వం అందజేసిన గొర్రెల పిల్లలను రాష్ట్ర మేక, గొర్రెల ఫెడరేషన్ ఎండీ లక్ష్మారెడ్డి శుక్రవారం గౌడవెల్లిలో పరిశీలించారు. గొర్రెల పెంపకం వివరాలను మండల పశువైద్యాధికారి విశాల్‌ను అడిగి తెలుసుకున్నారు.

మేడ్చల్‌రూరల్: గొర్రెల పంపిణీ పథకంలో లబ్ధిపొందిన గొల్ల కురుమలు గొర్రెల మేతకు సంబంధించిన 80కిలోల విత్తనాలను శుక్రవారం డబీల్‌పూర్ గ్రామంలోని యాదవ సంఘం రైతుల చెరువు కట్టపై గ్రామ బీడు పోలాల్లో చల్లారు.

## పరిశోధన అభివృద్ధి వనరులపై సదస్సు



సదస్సులో ప్రసంగిస్తున్న డీఆర్‌డీఓ అడ్వైజర్, ఏపిసీటీఈ ప్రొఫెసర్ రాధాకృష్ణ

మేడ్చల్‌రూరల్: మండలంలోని మైసమ్మగూడ పరిధిలోని మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం పరిశోధన పద్ధతి, పరిశోధన అభివృద్ధి వనరులు అంశంపై సదస్సు నిర్వహించారు. డీఆర్‌డీఓ అడ్వైజర్, ఏపిసీటీఈ ప్రొఫెసర్ రాధాకృష్ణ సదస్సులో పాల్గొని పరిశోధన పద్ధతులు, అభివృద్ధి వనరుల గురించి కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జాన్‌పాల్, ఎంఆర్ఐఈటీ ప్రిన్సిపల్ బాలచంద్రుడు, డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రజలే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారు



సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కార్యకర్తలు

కీసర: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లిమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాంపల్లి గ్రామంలో బీజేపీ రాష్ట్ర యువ మోర్చా స్టడీ సర్కిల్ సభ్యుడు శ్యామ్ శర్మ అధ్యక్షతన శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 17ను విమోచన దినం అధికారికంగా జరుపకుండా తెలంగాణ ప్రజల త్యాగాలని అవమానిస్తోందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యకర్తలు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాస్, రాజిరెడ్డి, వెంకటేష్, ప్రితమ్, యువ మోర్చా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## నలుగురు విద్యార్థులకు ఓవర్సీస్ విద్యానిధి

కీసరటౌన్: అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద జిల్లా నుంచి ఎస్సీ కుటుంబాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి ఎండీ యూసుఫ్ అలీ తెలిపారు. ఈ పథకం కింద జిల్లా నుంచి ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూకు హాజరైన నలుగురిని ఎంపిక చేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో పార్టీలు విఫలం

ఘట్‌కేసర్ టౌన్: అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రాంతీయ, జాతీయ పార్టీలు విఫలమయ్యాయని అభివృద్ధి భారత పార్టీ అధ్యక్షుడు వేముల కృష్ణ అన్నారు. రిజర్వేషన్లతో గెలిచిన నాయకులు తమ కులాల ప్రజలను మరిచి స్వంత పనలను చేసుకుంటున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వీరికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. సమావేశంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నర్సింగ్‌రావ్, ఘట్‌కేసర్ కార్యదర్శి సీహెచ్ వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

## ఆట స్థలం కేటాయించాలని వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న సర్పంచ్ రవీందర్

శామీర్‌పేట్: గ్రామస్తుల అవసరాలకు ఒకేచోట ప్రభుత్వ స్థలం కేటాయించి సమస్యను తీర్చాలని ఉప్పరిపల్లి సర్పంచ్ కట్టెల రవీందర్ శామీర్‌పేట్ రెవెన్యూ అధికారులను కోరారు. శామీర్‌పేట్ మండలం ఉప్పరిపల్లి గ్రామ పరిధిలో పలు సర్వే నంబర్‌లలో స్థలాలు ఉన్నాయని వాటన్నిటికి బదులు ఒకే చోట ప్రభుత్వ స్థలం కేటాయించాలని శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంల గ్రామసర్పంచ్ కట్టెల రవీందర్‌ముదిరాజ్, ఉప సర్పంచ్ పాండు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అభినందనలు



విద్యార్థులతో సర్పంచ్, ఉపాధ్యాయులు

శామీర్‌పేట్: శామీర్‌పేట్ మండలంలో ఇటీవల నిర్వహించిన జోనల్ స్థాయి కబడ్డీ ఎంపిక పోటీల్లో ద్వితీయ స్థానంతో నిలిచిన లక్ష్మాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లక్ష్మాపూర్ సర్పంచ్ కటికెల శ్యామల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ జగన్నాథం, ఎంపీటీసీ సత్రిలక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ క్రీడాపోటీల్లో కొల్తూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖోఖోలో తమ సత్తా చాటి 3 ప్రథమ, 3 ద్వితీయ స్థానాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ సిద్ధార్థ్, తిరుమలేశ్, బోజేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



శ్రీనివాస్‌కు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సాయి కుటుంబ సభ్యులకు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే

ఘట్‌కేసర్/శామీర్‌పేట్: ఘట్‌కేసర్‌లోని ఘణాపూర్‌కు చెందిన శ్రీనివాస్‌కు చికిత్స నిమిత్తం మంజూరైన రూ.48వేల చెక్‌ను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. అదేవిధంగా శామీర్‌పేట్ మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి అంగడి సాయి(14) వైద్య ఖర్చుల కింద రూ.60వేల చెక్‌ను ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ కటికెల శ్యామల, వెంకటేష్, కృష్ణ, నర్సింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నకు ఘన నివాళి



ఎల్లంపేట్‌లో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు



ఘట్‌కేసర్‌టౌన్‌లో...

మేడ్చల్‌రూరల్/ఘట్‌కేసర్ టౌన్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. కౌండిన్య యువజన సంఘం, జైగౌడ్ ఉద్యమ సంఘం పలు సంఘాలు ఆయన చిత్రపటానికి పూల మాలల వేసి నివాళులర్పించారు.

# కొనుగోలు చేసిన స్థలాలను కాపాడాలని వినతి



కలెక్టర్ కార్యాలయం వద్ద వినతి పత్రంతో బాధితులు

కీసరటౌన్: కీసర మండలం కుందనపల్లి గ్రామం, ప్రగతి నగర్ కాలనీ సర్వేనంబర్లు 152/1, 153/ఏ, 153/బీలోని తమ స్థలాలను కాపాడాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. గత 15 ఏళ్ల క్రితమే ఆ సర్వే నంబర్లలో ఇళ్ల స్థలాలను కొనుగోలు చేశామని ఆయనకు తెలియజేశారు. వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కాగితాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ స్థలాలను ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు కేటాయించిందని చెప్పి, కట్టుకున్న మా బేస్‌మెంట్‌లను అధికారులు కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని వారు కలెక్టర్‌ను వేడుకున్నారు. దీనికి స్పందించిన ఆయన విషయాన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# విద్యార్థులుగా మారిన జిల్లా అధికారులు



శిక్షణ తరగతులలో పాల్గొన్న జిల్లా అధికారులు

కీసరటౌన్: కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకుని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర సర్కార్ శిక్షణనిస్తోంది. దీంతో జిల్లా అధికారులంతా విద్యార్థులుగా మారిపోయారు. శుక్రవారం కీసరటౌన్‌లోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల మాడ్యూల్ తయారీపై ఐటీ నిపుణులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్డీ అదనపు డైరెక్టర్ జనరల్ బి.వెంకటేశ్వర్‌రావు, జిల్లా ట్రైనింగ్ కో–ఆర్డినేటర్ రాజేందర్‌రెడ్డి, సీపీఓ సౌమ్యారెడ్డి, జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు. శనివారం కళాశాల ప్రిన్సిపల్స్‌కు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.

## రైతు సహకార సంఘం నూతన కమిటీ ఏర్పాటు

శామీర్‌పేట్: శామీర్‌పేట్ మండలం లక్ష్మాపూర్ గ్రామ రైతు పరస్పర సహకార సంఘం నూతన కమిటీని శుక్రవారం గ్రామంలో రైతులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింగం అంజనేయులు, ప్రధాన కార్యదర్శి సింగం పవన్‌కుమార్, కోశాధికారి ఎల్లగొని చిత్తయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, డైరెక్టర్ బండి జగన్నాథంతో పాటు పలువురిని ఎన్నుకున్నారు.

## నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, యంనంపేట్ గ్రామాల్లో శనివారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్యాధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

## ఎంబీసీ చైర్మన్‌ను కలిసిన కుమ్మరి సంఘం

మేడ్చల్: రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌ను మండల కుమ్మరి సంఘం నాయకులు శుక్రవారం సన్మానించారు. రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మండల కుమ్మరి సంఘం నాయకులు భారీగా తరలివెళ్లి ఆయన కలిసారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు సత్తయ్య, పెంటయ్య, లింగయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి

జవహర్‌నగర్: గుర్తు తెలియని ఓ వ్యక్తి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. జవహర్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కాప్రా ఎల్లారెడ్డిగూడలో ఈనెల 8న గుర్తు తెలియని వ్యక్తి స్పృహ కోల్పోయి పడిపోవడంతో 108లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతున్న అతను శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా హక్కులపై అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న లలిత

ఘట్‌కేసర్ టౌన్: పట్టణంలోని గురుకుల్ జూనియర్ కళాశాలలో మహిళ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, మహిళ హక్కులపై శుక్రవారం విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంస్థ కోఆర్డినేటర్లు సువర్ణ, సుదర్శన్, ఎడ్యుకేషన్ మేనేజర్ ఈశ్వర్, మురళి పాల్గొన్నారు.

# సాక్షి కుత్బుల్లాపూర్

హైదరాబాద్

శనివారం | ఆగస్టు | 19 | 2017





సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

చింతల్ సాక్షి కార్యాలయం: 23081086, కుత్బుల్లాపూర్: 97053 47192, జగద్గిరిగుట్ట: 95530 22224, సుభాష్‌నగర్: 7989383158, దుండిగల్: 93908 40390, సూరారం: 98493 50144, గాజులరామారం: 99516 16081, చింతల్: 98666 59286, జీడిమెట్ల: 99085 05819, రంగారెడ్డినగర్: 9346431550, నిజాంపేట్: 97053 48167


## న్యూస్ బాక్స్

### నేడు క్యాపిటల్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే

**చింతల్:** షాపూర్‌నగర్‌లోని క్యాపిటల్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం గాంధీనగర్‌లోని స్కైటాన్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 9 గంటల నుంచి జరిగే వేడుకల్లో లైఫ్ స్కిల్స్ ఇండియా (చెన్నై) చైర్మన్, సీఈవో కె.ఎస్.శర్మ, ప్రముఖ పేరడీ సింగర్ అరుణ సుబ్బారావులు హాజరు కానున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### వాలీబాల్ పోటీల్లో 'సెయింట్ ఆన్స్' ప్రతిభ



స్కూల్ విద్యార్థులతో పీడీ అరుణజ్యోతి

**కుత్బుల్లాపూర్:** జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ స్కూల్ మొదటి స్థానంలో నిలిచింది. జి.హర్షిత్ రెడ్డి చక్కని ప్రతిభ కనబర్చడంతో జట్టు విజయపథంలో ముందుకు సాగింది. రెండు రోజుల పాటు నిజాంపేటలో జరిగిన ఈ పోటీల్లో సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో జట్టులో స్థానం సంపాదించారు. శుక్రవారం స్కూల్ ఆవరణలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను యాజమాన్యం సత్కరించింది.

### బోరు మోటారుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వండి

**జగద్గిరిగుట్ట:** ప్రజల నీటి అవసరాలు తీర్చేందుకు వేసిన బోరు నిరుపయోగంగా మారింది. బాచుపల్లి గ్రామంలోని సాయినగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో గత సంవత్సరం వేసవిలో ప్రజల నీటి కష్టాలు తీర్చేందుకు బోరును గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వేశారు. బోరులో ఆశించిన స్థాయిలో నీరు సైతం వచ్చింది. అయితే దీనిని ఉపయోగంలోకి తీసుకురావడంలో మాత్రం పంచాయతీ సిబ్బంది, అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసిన బోరును ఎందుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణం అధికారులు స్పందించి బోరు మోటారుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి బోరును ఉపయోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.


మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో


# జ్వరాలతో వణుకుతున్న జనం

- విజృంభిస్తున్న డెంగీ, మలేరియా
- జంట సర్కిళ్లల్లో కానరాని వైద్య శిబిరాలు
- మురికివాడల్లో లోపించిన పారిశుద్ధ్యం

**కుత్బుల్లాపూర్:** 'డెంగీ', మలేరియా పడగ కుత్బుల్లాపూర్ ప్రాంత ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అత్యధిక మురికివాడ ప్రాంతాలుగా పేరొందిన జంట సర్కిళ్లల్లో విష జ్వరాలతో ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారు. ఒక వైపు స్వచ్ఛ భారత్.. మరో వైపు స్వచ్ఛ హైదరాబాద్.. ఇంకో వైపు స్వచ్ఛ సర్వేక్షన్ పేర్లతో అధికారులు హడావుడి చేస్తున్నా.. జంట సర్కిళ్లల్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారాలే కనిపిస్తున్నాయి. మురుగు కాల్వలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడం విమర్శలకు తావిస్తోంది. వర్షాకాలం ప్రారంభం నాటి నుంచి నేటి వరకు ఎటువంటి వైద్య శిబిరాలు నిర్వహించకుండానే కాలయాపన చేయడం విశేషం.



మురుగు నీటిపై దోమలు

### పత్తాలేని ఫాగింగ్.. ఎక్కడికక్కడే చెత్తాచెదారం..

కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో సుమారు 60 శాతం మురికివాడలు ఉండగా ఎక్కడ డ్రైనేజీ ఔట్ లెట్‌లు లేవు. దీంతో ఏ కాలనీకి చెందిన మురుగు అదే కాలనీలో ఇళ్ల మధ్యలో జామ్ అవడం, దీని వల్ల దోమలు వృద్ధి చెందడం ఇక్కడ పరిపాటిగా మారింది. దీనికి తోడు ఫాగింగ్ విషయంలో లక్షలు రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోంది. 125 యూనిట్ల సిబ్బంది ద్వారా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నా ప్రధాన రోడ్లు కంపుతో స్వాగతం పలుకుతుండడం విశేషం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### డెంగీతో ఆస్పత్రుల పాలైన వారి వివరాలు..

- ఓ కార్పొరేటర్ కుమార్తె పది రోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురై నగరంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి పరీక్షలు చేయించుకోగా డెంగీ లక్షణాలు ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించారు. వీరి నివాసం ఓ మురికివాడ కావడం ఉండడం విశేషం.
- అయోధ్యనగర్‌కు చెందిన 10వ తరగతి చదువుతున్న ఓ బాలిక ఈ నెల 15న అస్వస్థతకు గురైంది. స్థానిక ఆస్పత్రిలో చేర్పించగా జ్వరమని తేలింది. ఇలా మూడు రోజులపాటు చికిత్సచేసినా జ్వరం తగ్గుముఖం పట్టకపోవడంతో రక్తపరీక్షలు చేయగా డెంగీ పాజిటీవ్‌గా వచ్చింది. నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి ఈమెను తరలించి చికిత్స చేయిస్తున్నారు.
- షాపూర్‌నగర్ ప్రాంతానికి చెందిన ఓ మార్వాడీ కుటుంబంలో తమ్ముడు, అక్క ఇద్దరికి విష జ్వరాలు సోకి వారం రోజులుగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరికి డెంగీ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చింది. ఇద్దరిని కొంపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు.

# తల్లిపాలు.. టీకాలతో సమానం

**చింతల్:** తల్లి పాలు వ్యాధి నిరోధక టీకాలుగా పనిచేస్తాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు గాంధీనగర్‌లోని ఎస్‌ఆర్ ప్యాలస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. వివిధ అంగన్‌వాడీ కేంద్రాల నుంచి వచ్చిన కార్యకర్తలు వివిధ పోషకాహార వంటకాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్, డీసీడబ్లుఓ స్వరూప, సీడీపీఓ ఉదయశ్రీ,జయరామ్, వార్డు మెంబర్ భాస్కర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు దేవగారి రాజేందర్‌రెడ్డి, మహ్మద్‌రఫీ, సూపర్‌వైజర్లు అమృత, సునంద, సువర్ణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 1.87 లక్షలను చెక్కుల రూపంలో ఐదుగురికి అందజేశారు. అనంతరం జీటిమెట్ల డివిజన్ గాయత్రినగర్‌లో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి ఎమ్మెల్యే, కార్పొరేటర్ కేఎం పద్మ ప్రతాప్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ పద్మ ప్రతాప్‌గౌడ్

### మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

**కుత్బుల్లాపూర్:** కాలనీల్లో దశలవారీగా మౌలిక వసతులు కల్పించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ గాయత్రీనగర్‌లో కార్పొరేటర్ పద్మ ప్రతాప్‌గౌడ్‌తో కలిసి రూ.45 లక్షలతో సీసీ, రూ.35.4 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కాలనీల్లో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ సుధాంశ్, ఈఈ రాజ్‌కుమార్, ఏఈ భానుప్రతాప్ నాయుడు, సంక్షేమ సంఘం అధ్యక్షుడు అచ్యుత్‌రావు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు ఉన్నారు. అదే విధంగా శ్రీనివాస్ నగర్, అయోధ్యనగర్, గార్డెన్ బస్తీ, కుత్బుల్లాపూర్ గ్రామాల్లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.

### ఘనంగా గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



విశ్వనాథ్‌చారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

**చింతల్:** వైఎస్సార్ సీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు కుత్బుల్లాపూర్‌లో ఘనంగా జరిగాయి. తెలంగాణ స్టూడెంట్ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు విశ్వనాథ్ చారి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి కుత్బుల్లాపూర్ పార్టీ కార్యాలయంలో కేట్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో జగదీష్, నాగార్జున్, సాయి, హేమంత్, సుధీర్, హన్మంతు, మహేశ్, చంటి, రియాజ్‌లు పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న ఇసుక!

- డబుల్ ఇళ్ల కోసం తెచ్చిన ఇసుక అక్రమార్కుల పాలు
- పట్టించుకోని అధికారులు

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం వారికి కాసులు కురిపిస్తోంది. ఇప్పటికే ప్రధాన రహదారులకు ఆనుకుని ఇసుక కుప్పలు పోసి సొమ్ము చేసుకుంటున్న వారు.. ఇప్పుడు ఇళ్ల నిర్మాణం కోసం తెచ్చే ఇసుకను లారీ డ్రైవర్లతో కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారు. అక్కడ పదుల సంఖ్యలో లారీల ఇసుక అవసరమైతే వందల సంఖ్యలో తెప్పించి ఇసుక దందా యథేచ్ఛగా నిర్వహిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.**



సూరారం-జీడిమెట్ల ప్రధాన రహదారి పక్కన గ్రీన్‌బెల్టులో ఇసుక కుప్పలు

**సుభాష్‌నగర్:** సురారం నుంచి షాపూర్‌నగర్ ప్రధాన రహదారిని ఆనుకుని కొంతమంది ఇసుక వ్యాపారులు పదుల సంఖ్యలో గ్రీన్ బెల్టుకు వదిలిన స్థలంలో చెట్లను నరికి కుప్పలు కుప్పలుగా ఇసుకను పోసి దర్జాగా వ్యాపారం చేస్తున్నారు. దీంతో నిత్యం రోడ్డు పక్కన ట్రాక్టర్లు, లారీలను నిలిపి లోడింగ్, అన్‌లోడింగ్ చేయడంతో ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అనుమతులు లేని ఈ దందాకు కొందరు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

**డబుల్ బెడ్‌రూమ్‌ల ముసుగులో..**

ఇటీవల పేదవారి కోసం ప్రభుత్వం నిరిమ్మస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి వివిధ జిల్లాల నుంచి ఇసుకను తీసుకువస్తున్నారు. అయితే వీరికి ఇసుకను తరిస్తున్నప్పుడు ప్రభుత్వ పరంగా నిబంధనలు, ఆంక్షలు ఉండవు. ఇదే అదనుగా కొంత మంది చిరు వ్యాపారులు సదరు లారీ డ్రైవర్లను మచ్చిక చేసుకుని తక్కువ ధరకే ఇసుకను కొనుగోలు చేస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళల్లో అన్‌లోడ్ చేస్తూ అందులో సగం నాసిరకం ఇసుకను కలిపి విక్రయాలు చేపడుతూ జేబులు నింపుకుంటున్నారు.

## అక్రమ దందా అరికట్టాలి



మేము కొన్ని సంవత్సరాలుగా వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా నియమ నిబంధనలతో లారీలను రోడ్డుకు దూరంగా ఉంచి ఇసుక వ్యాపారం చేస్తున్నాం. కొంత మంది స్థానిక ఇసుక వ్యాపారులు నిబంధనలు తుంగలో తొక్కి రోడ్డు పక్కనే విక్రయాలు చేపడుతున్నారు. అధికారులు వెంటనే వారిపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలి. – శ్రీకాంత్, లారీ యజమాని

## దొంగచాటు వ్యాపారాన్ని నియంత్రించాలి



మేము ఇసుక నగరానికి తీసుకు రావాలంటే ప్రభుత్వ నిబంధనల మేరకు ముందుగా టన్నుకు రూ. 650 డీడీ చెల్లించి, టోల్‌గేట్, డీజిల్ ఇతర ఖర్చులు భరిస్తు రూ.1,200లకు టన్ను విక్రయిస్తున్నాం. కొంత మంది రోడ్డు పక్కన విక్రయాలు చేపట్టే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వాడే ఇసుకను దొంగచాటున కొనుగోలు చేస్తున్నారు. వారికి మాకు సంబంధం లేదు. వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి. – ఎల్లుగారి సత్యనారాయణ, సంపద లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

## కనకదుర్గ ఆలయంలో పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

**కుత్బుల్లాపూర్:** నిజాంపేటలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, టీఆర్‌ఎస్ నేత కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

## దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన



విద్యార్థులకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

**కుత్బుల్లాపూర్:** వానా కాలంలో దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఎలా అరికట్టాలో విద్యార్థులకు ప్రయోగాత్మకంగా జీహెచ్‌ఎంసీ సిబ్బంది వివరించారు. లార్వా దశలో దోమలను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటే దోమల వృద్ధి చెందదన్నారు. నార్త్ జోన్ ఎంటమాలజిస్ట్ విజయ్‌కుమార్ సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ యూఎమ్మెస్ ఏఈ వేంకటేష, సిబ్బంది వంశీ, రజాక్, పాఠశాల హెచ్‌ఎం యాదయ్య, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దూలపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



సర్పంచ్ చింతల లక్ష్మిని సన్మానిస్తున్న 60 గజాల వాసులు

**సుభాష్‌నగర్:** దూలపల్లి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ చింతల లక్ష్మి అన్నారు. ఇటీవల మేడ్చల్ జిల్లా నుంచి ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికైన లక్ష్మిని శుక్రవారం మహమ్మద్ ఆరీఫ్ ఆధ్వర్యంలో స్థానిక 60 గజాల వాసులు సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోతామన్నారు. కార్యక్రమంలో వర్మ, సాంబయ్య, దాసు, సంపత్ ఉన్నారు.

## వైభవంగా శ్రీవారి కల్యాణం



స్వామి వారి కల్యాణంలో కార్పొరేటర్ జగన్ దంపతులు

**జగద్గిరిగుట్ట:** జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం కార్పొరేటర్ జగన్ తమ కుటుంబ సమేతంగా నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో ఆలయ ప్రాంగణంలో జరిగిన స్వామి వారి కల్యాణాన్ని తిలకించడానికి ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున వచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు రామాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల శేషగిరి, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, స్థానిక నాయకులు.పాల్గొన్నారు.

## చిరు జల్లులు.. ఇబ్బందులు

అల్పపీడనం నేపథ్యంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి అడపాదడపా చిరుజల్లులు కురుస్తుండటంతో రోజువారీ కార్యకలాపాలకు కొంత మేర ఆటంకం ఏర్పడింది. కుత్బుల్లాపూర్ పరిధిలో సాయంత్రం వరకు జల్లులు పడుతూనే ఉన్నాయి. – కుత్బుల్లాపూర్



ఐడీపీఎల్‌లో చిరుజల్లుల నుంచి రక్షణగా....



జగద్గిరిగుట్టలో గొడుగులు వేసుకొన్న పూల వ్యాపారులు

## మంచినీటి వాల్వ్‌లో మురుగు!



దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద..

**సుభాష్‌నగర్:** దూలపల్లిలోని ప్రధాన రహదారి పక్కన ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న మంచినీటి వాల్వ్‌లో మురుగు వచ్చి చేరుతోంది. రెండు వాల్వ్‌లకు మూతలు ఏర్పాటు చేయకపోవడంతో చెత్తాచెదారాలు అందులో చేరి అవే నీళ్లు ఇళ్లకు సరఫరా అవుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించిన వాటిపై మూతలు ఏర్పాటు చేసి మురుగు కలువకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

సాక్షి
హైదరాబాద్
# ఉప్పల్
శనివారం | ఆగస్టు | 19 | 2017




**సాక్షి మీ సేవలో...**

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

ఉప్పల్: 97053 48172, ఏఎస్‌రావునగర్: 99511 36595
కాప్రా: 97053 47198, బోడుప్పల్: 97053 47203
రామంతాపూర్: 90102 00203, నాచారం: 97054 44097
కుషాయిగూడ: 98482 67088, మల్లాపూర్: 90100 15503
హబ్సిగూడ: 9849460939, మేడిపల్లి: 90100 15963

# ఎంఆర్ టీకాలు తప్పక వేయించాలి



విద్యార్థులకు టీకాలు వేయిస్తున్న కార్పొరేటర్ అంజయ్య



విద్యార్థులకు టీకాలను వేయిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

**రామంతాపూర్ :** మీజిల్స్, రుబెల్లా వ్యాధిపై అవగాహన కల్పించడానికి వెంకట్‌రెడ్డినగర్‌లోని విజ్ఞాన్ జ్యోతి పాఠశాల విద్యార్థులు శుక్రవారం కాలనీలు, బస్తీల్లో చేపట్టిన ర్యాలీని ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా ఎంఆర్ వ్యాక్సిన్‌ను తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వీ రేణుక, కరస్పాండెంట్ వీ సోమశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కేవీ–2 పాఠశాలలో..**

**ఉప్పల్ :** ఉప్పల్ కేంద్రీయ విద్యాలయ–2లో శుక్రవారం తట్టు, రుబెల్లా వ్యాధి నిరోధక టీకాలను వైద్యుల పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ హాజరై టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాధమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**కుషాయిగూడ:** పిల్లలకు విధిగా టీకాలు వేయించాలని మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య సూచించారు. శుక్రవారం హెచ్‌బీకాలనీ తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో మల్లాపూర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ విద్యార్థులకు టీకాలు వేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్, సిబ్బంది వసంత, పద్మ, హెచ్‌ఎం నర్సింగరావు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**రెండో రోజు వ్యాక్సినేషన్..**

**ఏఎస్‌రావునగర్ :** విద్యార్థులకు మిజిల్స్, రుబెల్లా వాక్సినేషన్ వేసే కార్యక్రమం శుక్రవారం రెండవ రోజు కొనసాగింది. కాప్రా, ఏఎస్‌రావునగర్ పరిధిలోని పలు ప్రవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాక్సినేషన్ వేసినట్లు కీసర ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ గీత తెలిపారు. శుక్రవారం మొత్తం 2693 మంది విద్యార్థులకు వాక్సిన్ వేసినట్లు తెలిపారు.



టీకా వేస్తున్న హెల్త్ వర్కర్ రాధ

## ఉప్పల్ కార్పొరేటర్ భర్తపై కేసు నమోదు

**ఉప్పల్ :** ఉప్పల్ భరత్‌నగర్‌లోని చారిత్రాత్మక బురుజుపై ఉప్పల్ కార్పొరేటర్ భర్త మేకల హన్మంత్‌రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఎగురవేయడాన్ని తప్పు పట్టిన కొందరు స్థానికులు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఫిర్యాదుకు స్పందించిన డిప్యూటీ కమిషనర్ డా.యాదగిరిరావు ఇదే విషయంపై ఉప్పల్ పోలీసుకులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉప్పల్ పోలీసులు సెక్షన్– 447, 188ల కింద హన్మంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

**హన్మంత్‌రెడ్డి వివరణ..**

పోలీసులు తన మీద కేసు నమోదు చేయడంపై స్పందించిన కార్పొరేటర్ భర్త హన్మంత్‌రెడ్డి... జాతీయ జెండా ఎగురవేస్తే కేసులు పెడతారా.. తప్పు జరిగితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమేనన్నారు. గతంలో కూడా ఇదే బురుజుపై ఎన్నో పార్టీ జెండాలు ఎగురవేసినా స్పందించని అధికారులు ఇప్పుడు ఎందుకు స్పందిస్తున్నారని ప్రశ్నించారు.

## బోడుప్పల్‌లో పందుల పట్టివేత

**బోడుప్పల్:** బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని కాలనీల్లో పందులు ఇష్టారాజ్యంగా తిరుగుతుండడంతో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఆర్. ఉపేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు వాటిని పట్టి శివార్లకు తరలించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ బండ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మనసాని కాలనీ, శివపురి కాలనీ, ఆర్‌ఎన్‌ఎస్ కాలనీ, సిద్ధి వినాయక, కళానగర్, బొల్లిగూడ, భవానినగర్ కాలనీల్లో 90 పందులను పట్టినట్లు వెల్లడించారు. పందుల యజమానులకు చెంగిచర్ల డిపోకు దగ్గరలో 6 ఎకరాల స్థలాన్ని పందుల పెంపకం కోసం కేటాయించిదన్నారు. వీటిని అక్కడకు తరలిస్తున్నట్లు వెల్లడించారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**ఏఎస్‌రావునగర్ :** అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకున్న కాప్రా ఎల్లారెడ్డి గూడకు చెందిన కె. శేషాచలంకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిగొండ శ్రీనివాస్, నాగరాజుగుప్తా పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్



## న్యూస్ బాక్స్

### మట్టి గణపతులనే పూజిద్దాం



మట్టి గణపతులను అందజేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

**మల్లాపూర్ :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో దాదాపు 100 మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలలో, బస్తీలలో, ఇండ్లలో మట్టి గణపతులను ప్రతిష్టింపచేసి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు. ఈ నెల 24న మల్లాపూర్ వార్డు కార్యాలయంలో మట్టి గణపతులను ఉచితంగా అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాపోలు సతీష్, మాజీ యూత్ అధ్యక్షులు బోడ నరేష్, రూపేందర్‌రెడ్డి, సైదులు, రాము, ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### శాంతినగర్‌లో పర్యటించిన డీసీ

**ఉప్పల్ :** ఉప్పల్ శాంతినగర్‌లో డిప్యూటీ కమిషనర్ డా.యాదగిరిరావు స్థానికులు, అధికారులతో కలిసి శుక్రవారం పర్యటించారు. కాలనీలో నెలకొన్న మురుగు సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా తనకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

### అదుపు తప్పితే అంతే..



ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఆటో ట్రాలీ

**రామంతాపూర్:** నెహ్రూనగర్ మార్కెట్ వీధిలో శుక్రవారం ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న ఈ ఆటో ట్రాలీ అదుపు తప్పి పడిపోతే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ఈ విధంగా ఈ మార్కెట్‌లో తరచుగా ఓవర్‌లోడ్‌తో ఆటో ట్రాలీలు, లారీలు వెళ్తుంటాయి. ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

## 101 పండ్లతో అమ్మవారి అలంకరణ





**మల్లాపూర్:** మల్లాపూర్ హెచ్‌సీఎల్ కాలనీలోని శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని శ్రీదుర్గామాత అమ్మవారిని 101 పండ్లతో అలంకరించారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలను నిర్వహించారు.

– వీరస్వామి, హెచ్‌సీఎల్ కాలనీ

(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)



**కుషాయిగూడ:** శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం కుషాయిగూడలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని వివిధ రకాల పండ్లతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశాం. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు.

–వేణు, ఆలయ పూజారి (కుషాయిగూడ గ్రూప్‌లో పోస్టు చేశారు)




## మట్టి వినాయకులనే పూజిద్దాం..



**ఉప్పల్:** పర్యావరణాన్ని పరిరక్షించే మట్టి విగ్రహాలనే పూజించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించరాదు. భావితరానికి మంచి వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ఈ యజ్ఞంలో అందరూ భాగస్వామ్యులు కావాలి. ఉప్పల్ బబుల్జ్ ప్లేస్కూల్‌లో చిన్నారులు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

(ఉప్పల్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

## ఒక వీధి.. ఒకే వినాయకుడు



**ఉప్పల్:** ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పూజించాలని ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. ఒక వీధి.. ఒకే వినాయకుడు అనే నినాదంతో ఉత్సవ సమితి ముందుకు సాగుతోంది. రానున్న రోజుల్లో పెద్ద ఉద్యమంగా చేపట్టి పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలు తయారు చేయకుండా చర్యలు తీసుకుంటాం. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తాం.



– ఆకుల మహేందర్,
ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు

(ఉప్పల్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

## హోమియోపతి సేవలు

**రామంతాపూర్:** రామంతాపూర్‌లో ఉన్న అతిపెద్ద ప్రభుత్వ హోమియో ఆస్పత్రిలో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు ఔట్ పేషెంట్(బయటి రోగుల) విభాగంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారు. ఆదివారం, పండగ రోజుల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఔట్ పేషెంట్ సేవలు లభ్యమవుతాయి. 80 పడకలు ఉన్న ఈ ఆస్పత్రిలో రోగుల వ్యాధి తీవ్రతను బట్టి ఇన్ పేషెంట్‌గా చేర్చుకొని ఉచితంగా చికిత్సలు, మందులు, ఆహారం అందిస్తారు.

**ప్రత్యేక చికిత్సలు..**

సోమవారం హెచ్ఐవీ ఎయిడ్స్, మంగళవారం మధుమేహం (షుగర్), బుధవారం రక్తపోటు (బీపీ), గురువారం ఎయిడ్స్, శుక్రవారం శ్వాసకోశ వ్యాధులు, శనివారం స్థూలకాయం వంటి వ్యాధులకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక చికిత్సలు లభ్యమవుతాయి. వివరాలకు 040–27030480 లలో సంప్రదించాలన్నారు.



## ఉచిత శిక్షణ, ఉపాధి

**రామంతాపూర్:** రామంతాపూర్ క్రాంతి డిగ్రీ కళాశాలలో బోష్ బహుళజాతి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పించనున్నారు. 18 నుంచి 27 ఏళ్ల వయసు కలిగి, ఇంటర్, డిగ్రీ పాస్, ఫెయిలైన వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ అశోక్ నెగిడి తెలిపారు. వివరాలకు ఫోన్: 9550742711, 7660856093లలో సంప్రదించవచ్చు.




## మట్టిపోసి చదును చేయండి




**మల్లాపూర్:** మల్లాపూర్ గోకుల్‌నగర్‌లో కొన్ని కాలనీలలో సీసీ రోడ్లు వేసినప్పటికీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోసి చదును చేయకపోవడంతో నిత్యం ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కిందపడిపోతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్నారులు వాహనం వస్తే రోడ్డుకు చదును లేకపోవడంతో కింద పడిపోతున్నారు. అధికారులు రోడ్డుకు ఇరువైపులా మట్టి పోసి చదును చేయాలి.

– అజిత్‌రెడ్డి, శ్రీచైతన్య హైటెక్నో స్కూల్ డైరెక్టర్

(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

## వెలుగులివ్వని వీధి దీపాలు



**మల్లాపూర్:** మల్లాపూర్ అశోక్‌నగర్, మర్రిగూడలో పలు బస్తీల్లో రాత్రి వేళ వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో మహిళలు బయటకు వెళ్లడానికి జంకుతున్నారు. విద్యుత్ అధికారులు దృష్టి సారించి విద్యుత్ స్తంభాలకు లైట్లు అమర్చి వెలిగేలా చూడాలి.



– ఎం.శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌నగర్

(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

## మళ్లీ మొక్కలు నాటండి



**బోడుప్పల్:** చెంగిచర్ల వెంకట్‌సాయి నగర్ కాలనీలో మూడో విడత హరిత హారంలో నాటిన మొక్కలు చచ్చిపోయాయి. నాటిన మొక్కలకు రక్షణ ఏర్పాటు చేయకపోవడంతో నాటిన మొక్కల జాడ లేకుండా పోయింది. మళ్లీ మొక్కలు నాటి వాటిని మున్సిపల్ అధికారులు పరిరక్షించాలని కోరుతున్నారు.



– తాడూరి వెంకన్న,
వెంకటసాయినగర్ కాలనీ

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

## ఇదయ్యా.. ఈదయ్యనగర్ దుస్థితి



**బోడుప్పల్:** బోడుప్పల్ ఈదయ్యనగర్ కాలనీలోని బొమ్మక్ శాంతమ్మ ఫంక్షన్ హాల్ వెనుక వైపు కొద్ది రోజులుగా డ్రైనేజీ మ్యాన్‌హోల్ వద్ద పొంగి పారుతోంది. దీంతో కాలనీ రోడ్డంతా అపరిశుభ్రంగా మారింది. కాలనీలో రాకపోకలు సాగించడం కష్టంగా ఉంది. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు.

– చామకూర సురేష్,
ఈదయ్య కాలనీ ప్రధాన కార్యదర్శి

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

## డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు **97053 48172** నంబర్‌లో సంప్రదించండి.

# హక్కుల కోసం పోరాడిన యోధుడు పాపన్నగౌడ్


పాపన్న జయంతి వేడుకల్లో కార్పొరేటర్ స్వప్నరెడ్డి, సుభాష్‌రెడ్డి


పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్


నివాళులర్పిస్తున్న నాయకులు

**రామంతాపూర్ :** వెంకట్‌రెడ్డినగర్ బస్టాండ్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే ప్రభాకర్‌తో పాటు కార్పొరేటర్ బేతి స్వప్నరెడ్డి పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆ కాలంలోనే తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల వారి హక్కుల కోసం సాయుధ పోరాటం చేసిన యోధుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు. పాపన్నగౌడ్‌ను ఆదర్శంగా చేసుకొని బలహీన వర్గాల హక్కుల కోసం యువత పోరాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు మల్లేష్‌గౌడ్, వెంకన్నగౌడ్, శంకరయ్యగౌడ్, సోమశేఖర్‌గౌడ్, వెంకటరాములుగౌడ్, అనిల్, నరేష్, బొందయ్య, సోమయ్య, సత్యం, వెంకట్‌రెడ్డి, భూమయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**చిలుకానగర్ చౌరస్తాలో..**

**ఉప్పల్ :** స్థానిక గౌడ సంఘం నాయకులు గజ్జెల సత్యరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో చిలుకానగర్ చౌరస్తాలో శుక్రవారం సర్దార్ పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన టీఆర్ఎస్ నేతలు గోపు సదానంద్, నెర్ధం భాస్కర్‌గౌడ్, శ్రావణ్‌గౌడ్‌లు సర్దార్ పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గౌడ్ సంఘం నేతలు పండ్ల కిషన్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, అంజిగౌడ్, నవీన్‌గౌడ్, నాగరాజుగౌడ్, సాయిగౌడ్, నాగేష్‌గౌడ్, దర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**హబ్సిగూడ డివిజన్ పరిధిలో..**

**హబ్సిగూడ:** స్వర్గీయ సర్దార్ పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా శుక్రవారం హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డినగర్‌లో కార్పొరేటర్ బేతి స్వప్నరెడ్డి, ఉప్పల్ టీఆర్ఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు వెంకన్నగౌడ్, శంకరయ్యగౌడ్, సోమశంకర్‌గౌడ్‌తో పాటు టీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

## హత్య కేసు నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

**నాచారం :** హత్య కేసులో నిందితుడికి కోర్టు యావజ్జీవ కారగార శిక్ష విధించినట్లుగా నాచారం ఇన్‌స్పెక్టర్ విఠల్ రెడ్డి తెలిపారు. 2015 జూన్ 25 వ తేదీన మల్లాపూర్ నాగలక్ష్మినగర్ కాలనీలో ఉన్న గాజుల షాపు నిర్వాహకుడు కృష్ణ ను రాజశేఖర్ అనే వ్యక్తి కత్తితో దాడి చేసి హత్య చేశాడు. ఈ ఘటన పై అప్పటి నాచారం ఇన్‌స్పెక్టర్ ప్రవీందర్‌రావు కేసు నమోదు చేశాడు. మృతిడి భార్య భాగ్యను, నిందితుడు రాజశేఖర్‌లను అరెస్ట్ చేశారు. ఎల్‌బీనగర్‌లోని 4వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి మృతుడి భార్య భాగ్యను నిర్దోషిగా తేల్చి రాజశేఖర్‌ను దోషిగా తీర్పు చెబుతూ నిందితుడికి రూ.5 వేలు జరిమానా, యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు తెలిపారు.

## డ్రైనేజీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి


డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

**నాచారం:** రాఘవేంద్ర నగర్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను శుక్రవారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కాలనీ వాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రూ. 7 లక్షల జీహెచ్ఎంసీ నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, యాదగిరి, శేఖర్ గౌడ్, కోటిరెడ్డి, జాకీర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పారిశ్రామికవాడలో మాక్‌డ్రిల్


మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్‌స్టేషన్ సిబ్బంది

**కుషాయిగూడ:** చర్లపల్లి పారిశ్రామికవాడలో శుక్రవారం చర్లపల్లి ఫైర్‌స్టేషన్ సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవాడలోని శబరీ ఫ్యాకింగ్ పరిశ్రమలో అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి... ప్రమాదతీవ్రతను ఎలా తగ్గించాలి... ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలనే అంశాలపై ఫైర్ ఆఫీసర్ శేఖర్‌రెడ్డి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఫైర్‌సేఫ్టీని ఏర్పాటు చేసుకొని అగ్నిప్రమాదాలను నివారించాలని సూచించారు.

## విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

**మేడిపల్లి:** సెప్టెంబర్ 17న తెంగాణ విమోచన దినాన్ని తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాయాల్లో అధికారికంగా నిర్వహించాలని కోరుతూ ఫీర్జాదిగూడ భాజపా కమిటీ ఆధ్వర్యంలో మేడిపల్లి మండ తహసీల్దార్ ఎం.సంతోష్‌లాల్ కు శుక్రవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఫీర్జాదిగూడ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని నాటి పాలకులపై వత్తిడి తెచ్చిన కేసీఆర్ నేడు అధికారంలో ఉండి కూడా ఎందుకు నిర్వహించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సుజాత, లోడే చంద్రయ్య, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీరరాఘవరెడ్డి పార్కు అభివృద్ధికి కృషి

**హబ్సిగూడ:** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని స్వర్గీయ వీరరాఘవరెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన పార్కును అన్ని రంగాలలో అభివృద్ధిపర్చేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ బేతి స్వప్నరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె పార్కులో ఏర్పాటు చేయనున్న లైనింగ్ టైల్స్‌కు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు రుద్రశేఖర్, ఏఈ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

## మహిళల రక్షణ పట్టని కేంద్ర, రాష్ట్ర పాలకులు



ఐద్వా జీపు జాతను ప్రారంభిస్తున్న ఆశలత

**మేడిపల్లి:** మహిళల రక్షణ కోసం చట్టాలను తెచ్చి వాటిని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం ఆయ్యాయని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు కేఎన్ ఆశలత అన్నారు. ఈ మేరకు ఐద్వా రాష్ట్ర ద్వితీయ మహాసభ సందర్భంగా మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపు జాతను శుక్రవారం మేడిపల్లి మండం పరిధిలోని పర్వతాపురంలో ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల ఐక్యత కోసం ఐద్వా నిత్యం పోరాటాలు చేస్తుందని తెలిపారు. అక్టోబర్ 8, 9, 19 తేదీల్లో మేడ్చల్ జిల్లాలో జరిగే ఐద్వా రాష్ట్ర ద్వితీయ మహాసభను జయప్రదం చేయాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు చల్లా లీలావతి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సృజన, వినోద, కోశాధికారి విజయ తదితరులు పాల్గొన్నారు.

**పర్వతాపూర్ నుండే భూ పోరాటానికి శ్రీకారం..**

పర్వతాపూర్‌లోని సర్వే నంబర్ 1, 10, 11 లోని 36.38 గుంటల సీలింగ్ భూమిలో అర్హులైన పేదలందరికీ గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు అమలు చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆశలత సంఘీభావం తెలిపారు. పర్వతాపూర్ నుంచే భూపోరాటానికి శ్రీకారం చుడతామని ఆమె అన్నారు.

## నాచారం ఈఎస్ఐలో ఘనంగా బోనాలు


బోనాల వేడుకలు నిర్వహిస్తున్న సిబ్బంది

**నాచారం:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకలని తెలంగాణ రాష్ట్ర ఈఎస్ఐ డైరెక్టర్ దేవికారాణి అన్నారు. నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో శుక్రవారం బోనాల వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఈఎస్ఐ డైరెక్టర్ దేవికారాణి, నాచారం ఈఎస్ఐ మెడికల్ సూపరిండెంట్ డా. పద్మజ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈఎస్ఐ ఉద్యోగులు, సిబ్బంది బోనాలు అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాచారం ఈఎస్ఐ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ డా. చీమ శ్రీనివాస్‌నారాయణ రెడ్డి, బి. శ్రీనివాస్, వేణు, సత్యనారాయణ, ఓం ప్రభు, వెంకటేష్, సురేష, భాస్కర్, ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి సహకరించండి


మంత్రి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

**హబ్సిగూడ:** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డినగర్‌లో ఉన్న ప్రభుత్వాస్పత్రికి అన్ని వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాస్పత్రిని అన్ని విధాలుగా అభివృద్ధిపర్చేందుకు సహకరించాలని మంత్రిని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జనుపల్లి వెంకటేశ్వరెడ్డి తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా సామూహిక వరలక్ష్మీ వ్రతం


సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తున్న భక్తులు

**ఏఎస్‌రావునగర్ :** మార్కేండయనగర్ పద్మశాలి భవన్‌లో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వత్రం కన్నుల పండువగా జరిగింది. భారత మెటల్ ఇండస్ట్రీ పొప్రెయిటర్ దొంతుల నర్సింగ్‌రావు దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారా జనార్ధన్, రావిరాల ముత్యాలు, నాయకులు రామా రామ్‌దేవ్, మహేశ్వరం శ్రీశైలం, గట్టు బాలరాజ్, వంగ చంద్రకాంత్, పి. కోఠిలింగం, ఎంపీ దాస్ ధార్న మల్లయ్య, నక్క గంగాధర్ పాల్గొన్నారు. అనంతరం భోజన కార్యక్రమం జరిగింది.